WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శనివారం జూలై 12, 2025

| | |
|---|---|
| సంపుటి - 21 | పేజీలు -12 + 8 |
| సంచిక 297 | వెల - 7 |

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## రష్యా నుంచి చమురు దిగుమతులు

- ఓ రకంగా ప్రపంచ ఆర్థికానికి మేలు జరిగింది
- కేంద్ర పెట్రోలియ శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి

**న్యూఢిల్లీ, (నినాదం):** రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ ప్రపంచానికి మేలు చేసిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. ఓరకంగా భారత్ ప్రపంచ ఆర్థిక



వివరాలు 2లో..

TV3 CHANNEL

## బలూచీలో 9మంది ప్రయాణికుల కాల్చివేత

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్



**హైదరాబాద్, (నినాదం):** విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ వివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. వివరాలు 2లో

## కాకినాడ రంగరాయ కాలేజీలో దారుణం

- విద్యార్థినులకు ల్యాబ్ ఉద్యోగుల లైంగిక వేధింపులు
- ఫిర్యాదులపై కఠిన చర్యలకు చంద్రబాబు ఆదేశం





వివరాలు 2లో..





## జనాభా భారం కాదు

# జనమే ఆస్తి

### అత్యధిక జనాభా మనకో అసెట్

- జనాభా నియంత్రణ కాదు..నిర్వహణ చేయాలి
- త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తా
- మానవ వనరులను వినియోగించుకోవాలి
- జనాభా దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

*జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు.. మొదటి సారి ఆంధ్రప్రదేశ్ లో జనాభా దినోత్సవం ఫోకస్ తో జరుగుతోంది.. దేశ మంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని గురజాడ అప్పారావు చెప్పారు. దేశమంటే మనుషులు.. కష్టాలు.. సమస్యలు.. పరిష్కారం అన్నీ ఉంటాయి.. గురజాడ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి..*

**అమరావతి (నినాదం):** ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అని నేనే చట్టం తీసుకొచ్చా.. కానీ, ఒక్కోసారి పాలసీలు మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. ఇప్పుడు జనాభా భారం కాదు.. జనమే ఆస్తి అని చంద్రబాబు అన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు 2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటుది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు– 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలని సీఎం అన్నారు. జనాభా తక్కువుంటే అవసరాల నిమిత్తం ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్తారు.. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు ఉంటాయి.. జనాభా పెరిగితే పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి, అవకాశాలు ఉంటాయి అన్నారు సీఎం చంద్రబాబు.. ఇక, నేనెప్పుడూ మహిళా పక్షపాతిని.. ఆస్తిలో మహిళలకి సమానహక్కు కలిపించి ఎన్టీఆర్ మహిళల పక్షాన నిలబడ్డారు.. జనాభా నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తామని వెల్లడిరచారు.. అయితే, మితి మీరిన నియంత్రణ చర్యలు వల్ల చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి 15 వేలు ఇస్తున్నాం అన్నారు.. జనాభా పెరుగుదల కోసం అందరు కృషి చేయాలి.. చైనా జనాభా నియంత్రణ వలన చాలా నష్ట పోయింది.. వివరాలు 2లో

## లిక్కర్ స్కామ్ చూస్తే దేశం నివ్వెరపోయేలా ఉంది

- బాక్సుల్లో డబ్బులు తరలించిన ఘనులు వారు
- సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి పయ్యావుల



**అనంతపురం, (నినాదం):** లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ దర్యాప్తులో చాలా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. లిక్కర్ స్కామ్‌కు ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సులు డబ్బులు వివరాలు 2లో

## రాష్ట్రంలో రైతులను పట్టించుకోని ప్రభుత్వం

- దయనీయంగా ఉన్నా అండగా నిలవని కూటమి
- గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా వ్యవహారం
- జగన్ పరామర్శలకు వెళితే తట్టుకోలేని పెద్దలు
- మాజీమంత్రి, వైకాపానేత పేర్నినాని విమర్శలు



**అమరావతి (నినాదం):** రాష్ట్రంలో రైతులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గిట్టుబాటు ఇవ్వడం లేదని వైసీపీనేత మాజీమంత్రి పేర్నినాని మండిపడ్డారు. ఏపీలో రైతుల పరిస్థితులు దయనీయంగా ఉండటం సమాజానికి విచారకరం అన్నారు. రైతుల వద్దకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ వెళ్తే ఏడుస్తారు అని కూటమి ప్రభుత్వంను విమర్శించారు. ఏపీలో రైతుల పరిస్థితులు దయనీయంగా ఉండటం సమాజానికి విచారకరం అని పేర్కొన్నారు. వివరాలు 2లో

# తప్పుడు పోస్టులకు శిక్షలు తప్పవు

- సోషల్ మీడియా పోస్టులపై కన్ను
- గంజాయితో పట్టుబడితే సంక్షేమం రద్దు

హోంమంత్రి అనిత హెచ్చరిక



**అనకాపల్లి, (నినాదం):** సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారేదని హోంమంత్రి అనిత ఆరోపించారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చుదామని దిశానిర్దేశర చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని సూచిం చారు. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోం మంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. శుక్రవారం నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ వివరాలు 2లో



## యానాంలో చిక్కిన పులస

### కేజీ రూ.15వేలు పలికిన ధర

పుస్తెలు అమ్మైనా సరే.. పులస తినాలి' అనే నానుడి గోదావరి జిల్లాలో బాగా వినిపిస్తుంటుది. 'పులస' చేప దొరకడం చాలా అరుదు కాబట్టే.. జీవితంలో ఒక్కసారైనా పులసను తినాలని భావిస్తుంటారు.

వివరాలు 2లో

## జిఎస్టీ వసూళ్లలో రోల్ మాడల్‌గా ఉండాలి

### పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి

### అధికారులకు సిఎం చద్రబాబు సూచన



2

## కోయంబత్తూరు పేలుళ్ల కేసు

### ఎట్టకేలకు ప్రధాన నిందితుడి పట్టివేత



**బెంగళూర:** 1996 కోయంబత్తూరు బాంబు పేలుళ్ల కేసులో దాదాపు మూడు దశాబ్దాలుగా తప్పించుకుని తిరుగుతు న్న ప్రధాన నిందితు డు, సీరియల్ కిల్లర్ సాదిక్ రాజా అలియాస్ టైలర్ 2లో

## మరింత ఉన్నతంగా తిరుమల శ్రీవారి సేవ

- గ్రూప్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ
- టిటిడి ఇవో శ్యామలరావు వెల్లడి



2

## ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం



- భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా
- లక్ష్యాలను ఛేదించడంలో భారత్ అసమాన ప్రతిభ
- ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో అజిత్ ధోవల్

చెన్నై: ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని వివరాలు 2లో

# టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

**తిరుమల, (నినాదం):** టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పని చేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతో వివరాలు 2లో





# జనాభా భారం కాదు జనమే ఆస్తి

జనాభా పెరుగుదల కోసం అందరం మాట్లాడాలని సూచించారు. దక్షిణ భారత దేశంలో నియోజక వర్గాల సీట్లు– తగ్గుతాయని ఆందోళన చెందు తున్నాయి.. దానికి కారణం జనాభా నియంత్రణ చర్యలు... ఉమ్మడి కుటు–ంబాలను ప్రోత్సహించే పథకాలు అమలు చేయాలన్నారు సీఎం చంద్రబాబు.. నా తల్లి క–□`టెటె–ల పొయ్యి మీద అన్నం వండి ఇబ్బంది పడిరది.. అందుకే నా ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాను.. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు.. శక్తి సామర్థ్యాల్లో మహిళలలు తక్కువ కాదు.. జనాభా లో 50 శాతం మహిళలు ఉన్నారు.. మహిళలకు గతంలో కూలీ తక్కువగా ఇచ్చే వారు.. ఆర్టిసీ బస్సులో కండక్టర్లు గా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాను అని గుర్తుచేశారు.. ఒకప్పుడు జనాభా నియంత్రణ అన్నాం.. కానీ ఇప్పుడు జనాభా నిర్వహణ అంటు–న్నాం.. తిరిగి ఉమ్మడి కుటుంబాలు రావాలి.. దాని కోసం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. పెద్ద కుటు–ంబాలను ప్రోత్సహించే విధంగా పథకాలు తీసుకువస్తాం.. పాపులేషనే మనకు ఒక పెద్ద ఆస్తి.. జనాభా నే మనకు అతి పెద్ద పెట్టు–బడి.. ఇప్పుడు చాలా దేశాల్లో వయసు మళ్లిన వారే అధికంగా ఉన్నారు.. ఇప్పటి నుంచి భావి తరాల భవిష్యత్ కోసం జనాభా నిర్వహణ కోసం అందరు సహకరించాలి.. మొన్నటి వరకు ఫ్యామిలీ ఎ□`లానింగ్ కోసం పని చేశాం.. ఇక పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు ..

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు




హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం‘ అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ–ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ వసూళ్లలో రోల్ మాడల్‌గా ఉండాలి

అమరావతి: జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థమైన పన్ను వసూళ్ల పక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర–రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర–రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవా లన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు– కానున్న జీఎస్టీ –ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.

# మరింత ఉన్నతంగా తిరుమల శ్రీవారి సేవ

తిరుమల,: సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని టిటిడి ఇవో శ్యామలరావు అన్నారు. శ్రీవారి సేవ స్వచ్ఛంద వ్యవస్థలో తీసుకురానున్న సంస్కరణలపై తితిదే ఈవో శ్యామలరావు సమీక్ష నిర్వహించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అధికారులతో సమావేశమయ్యారు. త్వరలో ప్రారంభించనున్న ప్రొఫెషనల్, ఎన్‌ఆర్‌ఐ, గ్రూప్ సూపర్‌వైజర్ సేవల కార్యాచరణ పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ఐఐఎం అహ్మదాబాద్ బృందంతో గ్రూప్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఈవో ఆదేశించారు. గ్రూప్ సూపర్‌వైజర్ల కోసం రూపొందించిన అప్లికేషన్‌ను ఐటీ– విభాగం అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎన్‌ఆర్‌ఐ సేవ, ప్రొఫెషనల్ సేవలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, ఎన్‌ఆర్‌ఐ సేవలను విస్తరించేందుకు ఏపీ ఎన్‌ఆర్‌టీ– సంస్థతో సంప్రదింపులు జరపాలని అధికారులను ఈవో ఆదేశించారు. మరోవైపు తిరుమలలో భద్రతా ప్రణాళికలపైనా ఈవో సమీక్ష నిర్వహించారు. భక్తుల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎల్‌అండ్‌టీ– సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. భద్రతా వ్యవస్థను మరింత ఆధునికీకరించడంపై ఎల్‌అండ్‌టీ– ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మరో 40 ఏళ్లకు సరిపడా ప్రణాళికలు రూపొందించాలని వారికి ఈవో సూచించారు.



# కోయంబత్తూరు పేలుళ్ల కేసు

రాజాను ఎట్టకేలకు అరెస్టు చేశారు. కర్ణాటకలోని విజయపురలో తప్పుడు గుర్తింపుతో నివసిస్తున్న అతన్ని కోయంబత్తూరు పోలీసులు పట్టు–కున్నారు. చామరాజనగర్ జిల్లాలోని గుండ్లుపేటకు చెందిన సాదిక్ రాజా 1996 పేలుడు తర్వాత పరారీలో ఉన్నాడు. పోలీసు వర్గాల ప్రకారం.. నిందితుడు ఒకే చోట ఉండకుండా పలు రాష్ట్రాలకు మారుతూ తప్పించుకు తిరిగాడు. మొదట తమిళనాడు నుండి బెంగళూరుకు, తరువాత హుబ్బళ్లికి, చివరికి విజయపురలో స్థిరపడ్డాడు. గత 12 సంవత్సరాలుగా, అతను కూరగాయల వ్యాపారిగా పనిచేస్తూ, మారు పేరుతో నివసిస్తూ, తక్కువ ప్రొఫైల్ జీవితాన్ని గడిపాడు. అతను హుబ్బళ్లిలో ఒక స్థానిక మహిళను కూడా వివాహం చేసుకున్నాడు. ఇది అతను సమాజంలో కలిసిపోవడానికి మరింత సహాయ పడిరది. సాదిక్ రాజా 1996 కోయంబత్తూరు పేలుడులో పాల్గొనడమే కాకుండా.. మధురై, నాగూర్ పేలుళ్లతో సహా ఇతర ప్రధాన సంఘటనలలో కూడా పాత్ర పోషించాడని దర్యాప్తులో వెల్లడైంది. అతనిని గుర్తించకుండా ఉండటానికి.. తన పేరు,

గెటప్, నివాసాన్ని మారుస్తూ తిరిగినట్లు– పోలీసులు నిర్ధారించారు. చివరికి.. కోయంబత్తూరు పోలీసులు పక్కా విశ్వసనీయ నిఘా సమాచారం ఆధారంగా రంగంలోకి దిగి అరెస్టు చేశారు. చివరి దశ వరకు విజయపురలోని స్థానిక పోలీసులకు కూడా వివరాలను దాచిపెట్టి, ఈ ఆపరేషన్ అత్యంత రహస్యంగా నిర్వహించారు. తమిళనాడు ఉగ్రవాద నిరోధక దళం, కోయంబత్తూరు నగర పోలీసుల సంయుక్త బృందం ఈ ఆపరేషన్‌కు నాయకత్వం వహించింది. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఒక సీనియర్ పోలీసు అధికారి మాట్లాడుతూ.. ‘అరెస్టు నుంచి తప్పించుకునేందుకు సాదిక్ తన పేరు, నివాసాన్ని మార్చుకుంటూనే ఉన్నాడు. సంవత్సరాల తరబడి ట్రాక్ చేసిన తర్వాత, మేము చివరికి అతను ఉండే ప్రాంతాన్ని గుర్తించాం. విచారణ, ఇతర నిందితుల నుండి వచ్చిన ఇన్‌పుట్‌ల ద్వారా అతన్ని పట్టు–కున్నాం‘ అని చెప్పారు. సాదిక్ రాజాను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ కోసం తమిళనాడుకు తరలించారు. 29 ఏళ్లుగా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని పట్టు–కోవడంలో కీలక పాత్ర పోషించిన 2023లో స్థాపించబడిన ఉగ్రవాద నిరోధక దళాన్ని ముఖ్యమంత్రి ఎం కె స్టాలిన్ అభినందించారు.


# తప్పుడు పోస్టులకు శిక్షలు తప్పవు



ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమ ప్రభుత్వం లో ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ స్కూల్‌లో మాత్రమే పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరిగేవని వెల్లడిరచారు. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్‌లో సన్నబియ్యం ఉపయోగిస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. విద్యని తమ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని చెప్పుకొచ్చారు. ఆ చదువే తనకు రాజకీయాల్లో పెట్టు–బడి అయిందని వెల్లడిరచారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలన్ని అమలు చేస్తున్నామని హోం మంత్రి అనిత ఉద్ఘాటించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. పాడేరులో హోంమంత్రికి ఎన్డీఏ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. పాడేరులో శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించికొని, ప్రత్యేక పూజులు చేశారు. ఆలయ మర్యాదలతో అధికారులు హోం మంత్రికి స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనితకు అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అధికారులు అందజేశారు.

# రాష్ట్రంలో రైతులను పట్టించుకోని ప్రభుత్వం

పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా కూటమి ప్రభుత్వ వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి జగన్ గారిని తిట్టడానికి తప్ప ఎక్కడైనా తిరిగారా? అని పేర్ని నాని ప్రశ్నించారు. శుక్రవారం అమరావతిలో మాజీమంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, కోకో.. తాజాగా మామిడి పంటలు పండుతున్న రైతుల కడగండ్లు ప్రభుత్వానికి కనిపించటం లేదు. పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా కూటమి ప్రభుత్వ వ్యవహారం. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అర్థం ఏంటి?. ముందు నుంచి ఒకరు.. వెనుక నుంచి మరొకరు కొస్తారని అర్థమా?. రైతుల గోడు పట్టించుకునే నాధుడు లేదు. వ్యవసాయ శాఖ మంత్రి జగన్‌ను తిట్టడానికి తప్ప ఎక్కడైనా తిరిగారా?. హామీలు ఇచ్చిన మూడు పార్టీల్లో ఇద్దరు అవునంటారు.. మరొకరు తెలియదు అంటారు. వ్యవసాయ శాఖ మంత్రి రైతుల బాధలు పట్టించుకుంటు–న్నారా?. మిర్చి, పొగాకు రైతుల బాధలు చూడటానికి వెళ్తే సినిమా సెట్టింగుల యాత్రలు అంటారు. జగన్ వెళ్తుంటే విమర్శిస్తారు.. మీరు వెళ్ళి చూస్తుంటారు. మిర్చి యార్డు ఉన్న కేంద్ర మంత్రి రైతుల కోసం వెళ్లారా?. ఒక్క ఎమ్మెల్యే అయినా రైతుల కోసం వెళ్లారా?. మీరు పట్టించుకోరు, రైతులకు గిట్టు–బాటు– ఇవ్వరు.. జగన్ వెళ్తే ఏడుస్తారు’ అని పేర్ని నాని మండిపడ్డారు.



పొగాకు రైతుల కోసం జగన్ వెళ్తే ఒక 20 మంది పచ్చ మూకలను పంపిస్తారు. వాళ్లకు డబ్బులు ఇచ్చి పంపిస్తారు. మీ టీ–వీ డిబేట్లలో డబ్బులు ఇచ్చి జగన్‌ను తిట్టిస్తారు. జగన్‌ను తిట్టకుండా ఒక్క డిబేట్ ఉంటు–ందా?. మీరు వచ్చినప్పటి నుంచి చేసిందేమీ లేదు కాబట్టి.. జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టు–కున్నారు. ఉదయం, సాయంత్రం మీ వ్యాపారం మొత్తం జగన్ మీదే కదా. ఇవాళ మామిడి రైతుల గురించి ఇష్టం వచ్చినట్లు– మాట్లాడుతున్నారు. జగన్ పర్యటనకు హెలెక్రాప్టర్కు పర్మిషన్ ఇవ్వరు. తప్పుడు మాటలు.. విష ప్రచారం.. అసత్యాలు మాట్లాడుతున్నారు. జగన్ బంగారుపాళ్యం వెళ్తున్నారని కేబినెట్లో తీర్మానం చేస్తారు. వీళ్లకు అబద్ధాల ప్రచారం తప్ప మరొకటి లేదు. 9వ తేదీ జగన్ వెళ్ళగానే 260 కోట్లు– విడుదల చేశామన్నారు.. జీవో వచ్చిందా. ఎవరి–కై–నా సమాచారం ఉందా?. ఒక్క మామిడి రైతుకన్నా న్యాయం చేశారా. రైతు కష్టం గురించి తెలియని వాళ్ళు.. విచిత్రమైన వ్యవసాయ శాఖ మంత్రి 80 శాతం కొనేసాము అంటారు. మరో మంత్రి 90 శాతం కొన్నారని అంటారు.. ఎవరిది నిజం’ అని పేర్ని నాని ఫైర్ అయ్యారు. జగన్ వెళ్తున్నారని.. వాడు, వీడు అంటున్నాడు. మిమ్మల్ని వాడు, వీడు అనలేమా. జగన్ ఎప్పుడు కూడా వాడు, వీడు అని శత్రువుల గురించి కూడా మాట్లాడరు. అమ్మఒడి అందరికీ వేశామని చెప్పారు.. లక్ష మందికి అయినా 13 వేలు పడ్డాయా. ఈ దిక్కు మాలిన ప్రభుత్వం దగ్గరి నుంచి ఎలా వంచించాలో నేర్చుకోవాలి. 6.50 లక్షల టన్నుల పంట పండిరది. 80 శాతం కొన్నామని వ్యవసాయ శాఖ మంత్రి.. 90 శాతం కొన్నామని సివిల్ స్లపై మంత్రి చెబుతారు. కలెక్టర్ మాత్రం 67 శాతం అని చెప్పారు. ఒక్క రైతు దగ్గరకు వెళ్లని వ్యవసాయ మంత్రి 80 శాతం కొనేసామని చెప్పారు.. సివిల్ స్లపై మంత్రి 90 శాతం అంటారు. మీ అబద్ధాలకు పోయే కాలం రాదా. ఫైనాన్స్ కాన్కరెన్స్ లేకుండా జీవో ఫైల్ జెనరేట్ చేశారు. ఏమీ చేయకుండా మమ అనేశారు’ అని పేర్ని నాని విమర్శించారు.

## లిక్కర్ స్కామ్ చూస్తే
# దేశంనివ్వెరపోయేలా ఉంది

తరలించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు తెలిస్తే భారతదేశం నివ్వెరపోయే విధంగా ఉందన్నారు. శుక్రవారం జిల్లాలోని కనేకల్ మండల కేంద్రంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా మెయిల్స్ చేసిన ఉదయ భాస్కర్‌పై కేసులు పెట్టి తీరతామని స్పష్టం చేశారు.

ఉదయ భాస్కర్ దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టారని మండిపడ్డారు. బంగారుపాళ్యంలో ట్రాక్టర్ లాక్కొచ్చి మరీ వైసీపీ చేసిన ట్రిక్స్ అన్నీ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెటకారం తగ్గించుకుంటే మంచిదని హితవుపలికారు. బుగ్గన నోటికి వచ్చినట్లు పార్టీలో అస్తిత్వం కోసం మాట్లాడు తున్నారని.. ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలన్నారు. దోమల మీద యుద్ధం, గాల్లో యుద్ధం మీరు చేశారని... అందుకే ప్రజలు



కాల్చివాత పెట్టారని ఎద్దేవా చేశారు. దొంగ ఈ–మెయిల్స్ పంపిన వారిపై కేసు పెడతామని స్పష్టం చేశారు. జగన్ రోడ్డు మీదకు వస్తే ఆయన కారు కింద తలకాయలు కానీ.. మామిడి కాయలు కానీ పగలాల్సిందే అంటూ దుయ్యబట్టారు. చిత్తూరులో మామిడికాయలు కొనొద్దని ఫ్యాక్టరీలకు చెప్పారని.. ట్రాక్టర్ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని... చివరికి డ్రోన్ కెమెరాలో దొరికి పోయారని విమర్శించారు. పెట్టు–బడులు పెట్టవద్దని చెప్పారని మండిపడ్డారు. మెయిల్స్ పెట్టి రాష్ట్ర ప్రభుత్వం పరువు తీసే విధంగా చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడిరచారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పయ్యావులతో పాటు–రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గడిచిన సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు మంత్రి, ఎమ్మెల్యే తెలియజేశారు

# టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

పాటు పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# కాకినాడ రంగరాయ కాలేజీలో దారుణం

అమరావతి (నినాదం): కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటన కలకలం రేపింది.. బయో కెమిస్ట్రీ ల్యాబ్ అటెండెంట్ కళ్యాణ్ చక్రవర్తి, మైక్రో బయాలజీ టెక్నీషియన్ జిమ్మీ రాజు, బయో కెమిస్ట్రీ ఎల్ టీ గోపాలకృష్ణ, పాథాలజీ ఎల్‌టీ ప్రసాద్ తమ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. మెయిల్ ద్వారా ఒకేసారి 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. అయితే, ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను నివేదిక కోరారు.. దీంతో, సీఎంకు నివేదిక అందించారు వైద్యఆరోగ్య శాఖ అధికారులు. దీనిపై స్పందించిన సీఎం.. నిందితులపై కఠిన చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.. మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో ల్యాబ్ అటెండెంట్‌గా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి అనే ఉద్యోగిపై ఈనెల 9వ తేదీన విద్యార్థినిలు ఫిర్యాదు చేశారు.. ఘటనను సీరియస్ గా తీసుకుని.. దీనిపై అదే రోజు కమిటీ– నియమించి విచారణ చేపట్టారు అధికారులు.. నిన్న రాత్రి వరకు విద్యార్థినులతో మాట్లాడి నివేదిక సిద్ధం చేసింది విచారణ కమిటీ–.. చక్రవర్తితో పాటు– మరో ముగ్గురు కూడా వైద్య విద్యార్థినులను వేధించినట్లు– విచారణలో వెల్లడైంది.. నివేదిక ఆధారంగా లైంగిక వేధింపులకు పాల్పడిన సిబ్బందిపై చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.. నిందితులపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నారు అధికారులు..

# బలూచీలో 9మంది ప్రయాణికుల కాల్చివేత

లాహోర్: బస్సులో ప్రయాణిస్తున్న వారిలో తొమ్మిది మందిని కిందకు దించి దారుణంగా కాల్చి చంపారు. ఈ సంఘటన పాకిస్తాన్‌లోని అల్లకల్లోల బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో చోటుచేసుకుంది. ప్రావిన్స్‌లోని జోబ్ ప్రాంతంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ప్రయాణీకుల బస్సు నుండి పంజాబ్‌కు చెందిన తొమ్మిది మంది ప్రయాణికులను దింపి.. తిరుగుబాటు–దారులు కాల్చి చంపారని అసిస్టెంట్ కమిషనర్ జోబ్ నవీద్ ఆలం తెలిపారు. క్వెట్టా నుండి లాహోర్‌కు వెళ్తున్న బస్సును ఆపి ప్రయాణికుల ఐడి కార్డులను తనిఖీ చేసి.. వారిలో తొమ్మిది మందిని కిందకు దింపి కాల్చి చంపారు. మృతులు పంజాబ్ ప్రావిన్స్‌లోని వివిధ ప్రాంతాలకు చెందినవారిగా గుర్తింపు. తొమ్మిది మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారని ఆయన అన్నారు.

# రష్యా నుంచి చమురు దిగుమతులు

వ్యవస్థకు మేలు చేసిందని అన్నారు. లేదంటే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశన్నంటేవని తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగిస్తున్న రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు స్పష్టతనిస్తూనే ఉంది. తాజాగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి దీనిపై మరోసారి స్పందించారు. రష్యా చమురును ఎన్నడూ ఆంక్షల పరిధిలోకి తీసుకురాలేదు. కేవలం దాని ధరపై మాత్రమే పరిమితి విధించారు. ప్రపంచ చమురు సరఫరా గొలుసు ఎలా ఉంటుందన్న వాస్తవం చాలా మందికి తెలుసు. రష్యా నుంచి డిస్కౌంట్లో వచ్చిన చమురును భారత్ కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ మార్కెట్లకు మేలే జరిగింది. లేదంటే చమురు ధరల మోత మోగేదని పురి అన్నారు. సాధారణంగా రష్యా రోజుకు 9 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద ముడిచమురు ఉత్పత్తిదారుల్లో మాస్కో ఒకటి. ఇక, ప్రపంచవ్యాప్తంగా రోజుకు 97 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అవుతోంది. ఆంక్షల కారణంగా ఇందులో 9 మిలియన్ బ్యారెళ్ల సరఫరా ఒక్కసారిగా ఆగిపోతే.. ప్రపంచ వినియోగంలో 10శాతం తగ్గించు కోవాల్సి వస్తుంది. అది అసాధ్యం. అప్పుడు సరఫరా తగ్గడంతో బ్యారెల్ చమురు ధర 120–130 డాలర్లకు పెరిగేదని కేంద్రమంత్రి వివరించారు. ఎనర్జీ మార్కెట్‌ను అర్థం చేసుకోలేనివారే ఇలాంటి అంశాలపై మాట్లాడతారని ఆయన దుయ్యబట్టారు.

## ఆపరేషన్ సింధూర్‌పై
# విదేశీ మీడియా దుష్ప్రచారం

ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో దోభాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ లోపలకు వెళ్లి విజయవంతంగా 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందని, ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని చెప్పారు. ఉగ్రవాదులు ఎక్కడున్నారనే కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపామని చెప్పారు. భారతదేశ ఇంటెలిజెన్స్, కార్యాచరణ కచ్చితత్వాన్ని ఈ మిషన్ చాటిచెప్పిందని అన్నారు. కేవలం 32 నిమిషాల్లో ఈ ఆపరేషన్ పూర్తి చేసినట్టు– చెప్పారు. భారతదేశ వ్యూహాత్మక ఆపరేషన్ విశ్వసనీయతను ప్రశ్నించే వారు భారత్ వైపు నష్టం జరిగిందని చెప్పే ఒక్క ఫోటోనైనా చూపించాలని సవాలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడిరచారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను దోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని దోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్–30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయ న్నారు. పాకిస్థాన్ సైన్యం దిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాప్‌ా–11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్–400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

# యానాంలో చిక్కిన పులస

కాకినాడ: నదీ ప్రవాహానికి అతి వేగంగా ఎదురీదడం ఈ చేప ప్రత్యేకత. అంతేకాదు ఈ చేప ఎంతో రుచికరంగా కూడా ఉంటుంది. అందుకే వేలంలో ఎంత ధర పెట్టడానికైనా జనాలు వెనుకాడరు. ఇప్పటికే ఎన్నో పులస చేపలు రికార్డు ధరలో అమ్ముడుపోయాయి. గోదావరి నదికి వరదలు వచ్చే సమయంలో పులస చేపల సీజన్ ఆరంభం అవుతుంది. ఈ ఏడాది కూడా గోదావరికి వరద నీటి తాకిడి పెరిగింది. దాంతో పులస చేపల సీజన్ మొదలైంది. ఎర్ర నీరు ఉధృతంగా రావడంతో పులసలు ఎదురీదుతూ వస్తున్నాయి. ఇప్పటికే గోదావరి తీరానికి సమీపంలో ఉండే యానాం ప్రాంతంలో తొలి పులస చేప చిక్కింది. మూడు రోజుల క్రితం యానాం ఫిష్ మార్కెట్‌లో పులస రూ.4000 ధర పలికింది. శుక్రవారం మరో పులస చేప మత్స్యకారులకు దొరికింది. పులస ప్రియులు వేలంలో పోటీ పడ్డారు. దాంతో కేజీ ధర రూ.15000 పలికింది. యానాంలో పులసల సందడి మొదలవడంతో మత్స్యకారుల పంట పండుతోంది.

IN THE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT LB NAGAR.
O.S. No. 327 of 2025
Between:
1. Dronumraju Venkata Jagannadha Sitapati Sridhar, S/o D.V. Ranganathan,
2. Dronumraju Pradyumna, S/o Dronumraju Venkata Jagannadha Sitapati Sridhar,
3. Dronumraju Praharsha, S/o Dronumraju Venkata Jagannadha Sitapati Sridhar
and .....Plaintiffs
1. The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy District, Telangana State & Others .... Defendants
To, All Concerned.
Please take notice that (1) Dronumraju Venkata Jagannadha Sitapati Sridhar, S/o D.V. Ranganathan, (2) Dronumraju Pradyumna, S/o Dronumraju Venkata Jagannadha Sitapati Sridhar and (3) Dronumraju Praharsha, S/o Dronumraju Venkata Jagannadha Sitapati Sridhar, all are residents of No. MB 1 308, Astro Maisondouce, H. N. Halli Lake Road, Doddakannalli, Bangaluru 560 035, Karnataka State have filed the above numbered suit seeking to declare as surviving legal heirs of Late Smt. Dronumraju Bhargavi as against all the concerned in respect of half share of Late Smt. Dronumraju Bhargavi in house bearing No. 1-5-74/6/11 constructed on land bearing Plot No. 8 Northern Part in Survey Nos. 53, 54 and 55 admeasuring 200 square yards or 167.2 square meters having plinth area of 995 square feet with RCC Roof and also house bearing No. 1-5-74/6/12 constructed on land bearing Plot No. 8 Southern Part in Survey Nos. 53, 54 and 55 admeasuring 200 square yards or 167.2 square meters having plinth area of 911 square feet with RCC Roof both the houses are situated at Block No. 5, New Maruthinagar, Kothapet Village, Uppal Revenue Mandal (Earlier) Saroornagar Mandal (Present), Ranga Reddy District, under LB Nagar Municipality now under GHMC, Telangana State and the case is posted to 12-08-2025. If anybody has got any objection, they may appear either in person or through advocate on or before 10-30 AM of 12-08-2025 and raise their objections if any along with relevant supporting documents, else the matter will be proceeded further and decided as per law.
(BY ORDER OF THE COURT)
T.P. ACHARYA,
Counsel for Plaintiff,
Flat No. 101, SIRI Constructions, H. No. 1-8-677/13, Padma Colony, Nallakunta, Hyderabad - 500 044
9948075567, tpacharyaadv@gmail.com

# నానో యూరియాపై రైతులు మొగ్గు చూపండి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు**

**ఆళ్లపల్లి, జూలై 11 (నినాదం):** మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారి ఏవో అనిల్ కుమార్ అధ్యక్షతన నానో యూరియా ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మణుగూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సివిల్ ప్రాంతీయ మేనేజర్ సుమన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, వ్యవసాయ సంచాలకులు తాతారావు హాజరై ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ... నానో డిఏపి యూరియా వాడకం ద్వారా ఎరువుల సమర్థత పెరుగుతుందని, సాధారణ యూరియా వినియోగాన్ని తగ్గించడంతో పంటల దిగుబడులో మార్పులు లేకుండానే పర్యావరణహిత సాధ్యమవుతుందని తెలిపారు. వానకాలం సేద్యంలో పంటల సాగు పద్ధతులు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అనుసరించవలసిన సాంకేతికతలపై వివరంగా అవగాహన కల్పించారు. ఆయిల్ ఫామ్, మునగా, మోరింగా సాగు ద్వారా రైతులు ఆదాయాన్ని, పోషకాహారాన్ని రెండింటిని పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. అజోళ్లను పశువులకు పూరకాహారంగా నేల నాటి వాడిగా వాడే విధానం, రసాయన ఎరువుల వినియోగం తగ్గించి ఆధునిక పరిష్కారాల వైపు రైతులు మొగ్గు చూపాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విజయ వంశీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




MANAPPURAM HOME FINANCE LTD.
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం. 022-68194000/022-66211000

**స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

అది అలావుండగా, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN")** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను** కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేసూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేదీ & రావలసిన బకాయి మొత్తం | వాస్తవ స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1 | బోగం రమ & కుమారస్వామి బోగం/ MHL00720010195/ వరంగల్ | తెలంగాణ, పిన్-506356, వరంగల్, పిఓ. చల్లగరిగె, ములుగు ప్రభుత్వ హోమియోపతి హాస్పిటల్ దగ్గర, జయశంకర్ భూపాలపల్లి, చిట్యాల మండలం, చల్లగరిగె గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల ఇ.నెం. 3-90 (అసెస్మెంట్ నెం. 781). | 24-02-2024 & Rs. 4,72,851/- | 05-07-2025 |
| 2 | బొల్లపల్లి శ్రవణ్‌కుమార్, బొల్లపల్లి శ్రీలేఖ & కందుకూరి రాజేష్/ NLAP0072003605/ వరంగల్ | తెలంగాణ, పిన్-506122, వరంగల్, పిఓ. నెక్కొండ బస్టాప్ దగ్గర, వరంగల్, నెక్కొండ గ్రామం మరియు మండలంలో ఇ.నెం. 1-128/1. | 24-07-2023 & Rs. 10,56,313/- | 05-07-2025 |

తేది: 12.07.2025/ ప్రదేశము: వరంగల్ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఎల్ఐసి నుండి మరో రెండు కొత్తప్లాన్లు

**హైదరాబాద్, జులై11(నినాదం):** బీమా రంగంలో అగ్రగామి సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ఈ రోజు రెండు వినూత్నమైన కొత్త ప్లాన్లను ఆవిష్కరించింది. ఎల్ఐసి నవ జీవన్ శ్రీ (ప్లాన్ 912) మరియు ఎల్ఐసి నవ జీవన్ శ్రీ సింగిల్ ప్రీమియం (ప్లాన్ 911) అనే ఈ ప్లాన్లను ఎల్ఐసి సౌత్ సెంట్రల్ జోన్ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ హైదరాబాద్‌లోని జోనల్ కార్యాలయంలో పోస్టర్లను విడుదల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి ఎల్ఐసి నిరంతరం తమ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తోందని తెలిపారు. కొత్తగా ప్రారంభించిన ఈ రెండు ప్లాన్లు పొదుపు మరియు రక్షణల సమ్మేళనం అని, జీవిత చక్రంలోని వివిధ అవసరాలను తీర్చడానికి తగిన నిధిని సృష్టించేలా ప్రత్యేకంగా



రూపొందించబడ్డాయని ఆయన అన్నారు. కాగా, ఎల్ఐసి నవ జీవన్ శ్రీ (ప్లాన్ 912) ప్లాన్ ముఖ్యంగా యువ తరానికి చెందిన వ్యక్తుల అవసరాలను తీర్చడానికి ఉద్దేశించబడింది, తమ కలలు, బాధ్యతలను నెరవేర్చుకోవడంతో పాటు భద్రతను కోరుకునే వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.ఎల్ఐసి నవ జీవన్ శ్రీ సింగిల్ ప్రీమియం పాలసీ అని, జీవిత భీమాను అందించడంతో పాటు నిధిని (కార్పస్) నిర్మించడానికి ఇది సహాయపడుతుందని అన్నారు.

**వడ్డీ రేట్లు అస్థిరతకు రక్షణ..**
ప్రస్తుత వాతావరణంలో వడ్డీ రేట్లు చాలా అస్థిరంగా ఉన్నాయని, ఈ రెండు ప్లాన్లు పాలసీ కాలం పొడవునా హామీబద్ధమైన అదనపు ప్రయోజనాలను (గ్యారెంటీడ్ ఎడిషన్స్) అందిస్తాయని పునీత్ కుమార్ తెలియజేశారు. ఇది వినియోగదారులకు ఆర్థిక భద్రతను చేకూర్చుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. రవి కుమార్, శర్వాణ రమేష్, సి. రాజశేఖర్, ఎస్. నిర్మల దేవి, ఆర్. శరవణన్, ఎం.ఆర్.కె. శ్రీనివాస్, డి.జె. శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కొత్త ప్లాన్లు వినియోగదారుల ఆర్థిక ప్రణాళికలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, వారి భవిష్యత్తు అవసరాలను తీర్చడంలో సహాయపడతాయని ఎల్ఐసి ఆశాభావం వ్యక్తం చేసింది.

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032,
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 08.12.2023 | డిమాండ్ నోటీసు తేది: 17.06.2025 |
|---|---|---|
| 1) **లలిత గాలిగల్ల, భర్త: గాలిగల్ల భీమయ్య,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 5-165, కేతపల్లి (గ్రా॥), పాన్‌గల్ (మం॥), వనపర్తి (జిల్లా), పిన్ కోడ్: 509120. ఫోన్ నెం. 6304522031. 2) **గాలిగల్ల భీమయ్య తండ్రి గాలిగల్ల దానయ్య,** వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి: | రుణము మొత్తం రూ. 20,00,000/- | రావలసిన బకాయి మొత్తం రూ. 24,35,094/- |

ఉపాధ్యాయుడు, నివాసం: ఇం.నెం. 5-165, కేతపల్లి (గ్రా॥), పంగల్ (మం॥), వనపర్తి (జిల్లా), పిన్ కోడ్: 509120. ఫోన్ నెం. 6304522031. 3) **ఎన్ చక్రవర్తి తండ్రి ఎన్. నారాయణ్ చారి,** వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 5-96/1, మహబూబ్‌నగర్, మహబూబ్‌నగర్ (జిల్లా), పిన్ కోడ్: 509001, ఫోన్ నెం. 8555892170. 4) **ఎండి జాకర్ తండ్రి ఎండి గౌసేమియా,** వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: పోలీస్, నివాసం: ఇం.నెం. 44-89/1, సి రాంనగర్ కాలనీ, భరత్ గ్యాస్ రోడ్డు, సవాయిగూడెం, వనపర్తి (జిల్లా), పిన్ కోడ్: 509103, ఫోన్ నెం. 9848367657.
...**రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు.**

**WANAPTF2206290003 - స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్ "ఎ": షెడ్యూల్ -1: గాలిగల్ల లలిత** పేరున ఉన్న ఆస్తి. వనపర్తి మున్సిపాలిటీ, శ్రీనివాసపూర్ పరిధి వద్ద సర్వే నెంలు. 90/ఎ/2, 90/ఎఎ/3 లలో 133.33 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 8లో 945 చ॥అ॥ల ఆర్‌సిసి నిర్మాణ ప్లింత్ ఏరియా గల నివాస ఇం.నెం. 6-45/1/ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 25 అడుగుల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 7, **ఉత్తరం:** 25 అడుగుల రోడ్డు, **పడమర:** ఇతరుల ప్లాటు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 09.07.2025,
ప్రదేశం: వనపర్తి
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరం

**వ్యవసాయంలో ఎరువులు, రసాయనాల వాడకం తగ్గించాలి**

**మార్కెట్ ఏర్పాటుపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**సేంద్రీయ మార్కెట్ ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం, జులై11(నినాదం):** సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు., శుక్రవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో ముందుగా పర్యటించి మున్సిపల్ సాధారణ నిధులు 39.25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 54వ డివిజన్ విడిఓస్ కాలనీలో ఏర్పాటు చేసిన సేంద్రీయ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రసాయనాలు, పురుగుల మందు వాడకుండా సహజ వనరులను ఉపయోగించి సాగు చేసిన ఆహారపు ధాన్యాలు, పప్పు దినుసులు, కల్తీలేని పండ్లు, కూరగాయలు వినియోగదారులకు తక్కువ ధరలకు ఒకేచోట అందుబాటులో ఉంచడం కోసం మన రాష్ట్రంలోనే మొదటిసారిగా ఖమ్మం జిల్లాలో సేంద్రియ మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పర్యావరణ సంరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన సేంద్రియ రైతు మార్కెట్ నందు ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధించామని, ఇక్కడ జూట్ కవర్లు, బట్ట సంచులు అమ్మడానికి మహిళా సమాఖ్య కొరకు ఒక స్టాల్ కేటాయించామని అన్నారు. రసాయనాలు, పురుగుల మందు వాడకపోవడం వల్ల సాగు ఖర్చు చాలా తగ్గుతుందని, వాతావరణం, భూగర్భ జలాల కాలుష్యం నుంచి కాపాడుతామని, అందరికీ ఆరోగ్యకరమైన పోషకాలు కలిగిన



ఆహారం అందుతుందని అన్నారు. మన పూర్వీకులు సేంద్రియ సాగు ఉత్పత్తి పంటలు తినడం వల్ల చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉన్నారని మంత్రి అన్నారు. వ్యవసాయ దిగుబడి పెంచాలని రసాయనాలు, ఎరువుల వాడకం పెరగడం వల్ల ఉత్పత్తి చేసే పంటలలో నాణ్యత తగ్గి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా ఎరువులు, రసాయనాలను తెలంగాణ వాడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, ఎరువుల వాడకం మనం చాలా తగ్గించాలని ఆ దిశగా కృషి చేయాలని అన్నారు.

ప్రస్తుతం మార్కెట్‌లో సేంద్రియ ఆహార పదార్థాలకు డిమాండ్ గణనీయంగా పెరిగిందని అన్నారు. ఎరువులు, రసాయనాలు వాడకుండా వ్యవసాయం చేసి ఉత్పత్తి చేసిన పంటలను నేరుగా మార్కెట్లో వినియోగదారులకు అమ్ముకోవడం ద్వారా రైతులకు అధిక లాభం లభిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు ఎకరానికి 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. అంతర పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందని, వాతావరణ మార్పులు, వరదల బాధ, కోతుల బాధ ఈ పంటకు ఉండదని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండే పంటలను మనం సాగు చేయాలని అన్నారు. సేంద్రియ సాగు చేసే రైతులకు అవసరమైన సంపూర్ణ సహకారం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే ఆహార పదార్థాలు కూడా ఇక్కడ విక్రయం జరిగేలా చూడాలని అన్నారు. దేశం మొత్తం మన రాష్ట్రంలో పండించిన పంట ఎగుమతి జరిగేలా చూడాలని అన్నారు. రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని, మట్టికి తగిన విధంగా సాగు చేయాలని, అనవసర మందులు రసాయనాలు వాడవద్దని మంత్రి సూచించారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. మంత్రి చొరవ కారణంగా ఖమ్మం నగరంలో సేంద్రియ రైతు బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మూసివేసిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రియ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు నేరుగా సేంద్రియ మార్కెట్ నందు రసాయనాలు, పురుగుల మందులు వాడకుండా పండించిన పంటను అమ్ముకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామని అన్నారు.నగరంలో మొక్కలను నాటడం ద్వారా పచ్చని ఖమ్మం సాధ్యమవుతుందని, అదే విధంగా ప్రజలు సేంద్రియ మార్కెట్ నుంచి కొనుగోలు చేసి వాడటం వల్ల మంచి ఆరోగ్యం పొందుతారని, ఇక్కడ టీ, కాఫీ నుంచి కూరగాయల వరకు అన్ని అవసరమైనవి దొరుకుతాయని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి కార్పొరేషన్ లో గత సంవత్సరం కాలంగా మూతబడిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రీయ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. సేంద్రియ పద్ధతులలో సాగుచేసే రైతులను ప్రోత్సహించేందుకు ఈ మార్కెట్ ఉపయోగ పడుతుందని అన్నారు. కార్పొరేటర్లు కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల ద్వారా సేంద్రీయ మార్కెట్ ఏర్పాటుపై ప్రజలకు తెలిసేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు.

సేంద్రియ మార్కెట్‌లో నాణ్యమైన ఆహార పదార్థాలు దొరుకుతాయనే విశ్వాసం ప్రజలలో కల్పించాలనీ అన్నారు. సేంద్రియ పద్ధతుల్లో సాగుచేసే రైతులు నేరుగా ఇక్కడ వచ్చి పంటలను అమ్ముకోవచ్చని, ఈ మార్కెట్ వల్ల వినియోగదారులకు సరసమైన ధరలకు పదార్థాలు దొరకడంతో పాటు రైతులకు కూడా మంచి లాభం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు, కార్పొరేటర్లు, ముత్తగూడెం సేంద్రీయ రైతు రామిరెడ్డి, కోయచలక సేంద్రీయ రైతు రామారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

HDB FINANCIAL SERVICES
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్- 09.
బ్రాంచ్ ఆఫీస్ : హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

మా కంపెనీ పేరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిపించుట ద్వారా క్రింద తెలిపిన దరఖాస్తుదారు మరియు సహ-దరఖాస్తుదారులు రుణ సదుపాయములు పొందినారు, కంపెనీల రికార్డు ప్రకారం రుణమొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమై ఖాతాలు నిర్వహించుటలో అస్తవ్యస్తంగా ఉన్నందున కంపెనీ ఖాతా పుస్తకములలో **నిరర్థక ఆస్తులు**గా వర్గీకరించడమైనది. ప్రత్యేకంగా పొందిన రుణ మొత్తంపై తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. రుణ ఒప్పందం ఉల్లంఘించినట్లు కంపెనీ వారు మీకు పలుమార్లు నోటీసు జారీ చేసినారు. బకాయి చెల్లించుటలో విఫలమై రుణఖాతాలు ముగించుటలో ఎటువంటి ప్రయత్నం చేయనందున SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద బకాయి వసూలు కొరకు ఈ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. నోటీసు బట్వాడా కానందున దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారులకు ప్రత్యామ్నాయ సేవల ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం నోటీసులోని విషయాలను ప్రచురించడమైనది. దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు, రావల్సిన బకాయిలు, సెక్యూర్డ్ ఆస్తుల వివరములు క్రింది విధంగా ఉన్నవి.

**1. దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారుల పేరు : 1) ఎంకె ఫుడ్స్,** ఫ్లాట్ నెం.601, సర్వే నెం.23, డోర్ నం.4-403/4, ఇందిరా గాంధీ సొసైటీ, మధుబన్ కాలనీ, గగన్‌పహాడ్, జల్‌పల్లి, హైదరాబాద్-500025, తెలంగాణ. **మరియు** ఫ్లాట్ నెం.4డి, మున్సిపల్ నెం.4-1-1233/40, 4వ అంతస్తు, శుభోదయ అపార్ట్‌మెంట్స్, మున్సిపల్ నెం.4-1-1233 **మరియు** 4-1-1233/1 హైదరాబాద్-500001 **2) ఇర్ఫాన్ అలీ మర్ధాని,** ఇం.నెం.4-1-1233/40, ఫ్లాట్ నెం.4డి, 4వ అంతస్తు, శుభోదయ అపార్ట్‌మెంట్స్, బొగ్గుల్ కుంట, అబిడ్స్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500001. **3) కోమల్ ఇర్ఫాన్ అలీ మర్ధాని,** ఇం.నెం.4-1-1233/40, ఫ్లాట్ నెం.4డి, 4వ అంతస్తు, శుభోదయ అపార్ట్‌మెంట్స్, బొగ్గుల్ కుంట, అబిడ్స్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-500001.
సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది : **03.06.2025, ఎన్‌పిఎ తేది : 05.05.2025,** రావలసిన బకాయి మొత్తం : **28.06.2025 నాటికి లాన్ ఐడి 18449445లో రూ.47,95,754.27 (రూపాయలు నలభై ఏడు లక్షల తొంభై ఐదు వేల ఏడు వందల యాభై నాలుగు మరియు పైసలు ఇరవై ఏడు మాత్రమే).**
సెక్యూర్డ్ ఆస్తి వివరణ : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, అబిడ్స్, బొగ్గులకుంట వద్ద మున్సిపల్ నెం. 4-1-1233 మరియు 4-1-1233/1 ఆవరణములో మొత్తం 4019 చ.గ.లకు గాను 40.19 చ.గ.ల అవిభాజ్య వాటాతోపాటు గ్రౌండ్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ నెం.10 మరియు కామన్ ఏరియా కలుపుకొని 1300 చ.అ.ల ప్లింత్ ఏరియాతో నిర్మించిన శుభోదయ అపార్ట్‌మెంట్ లోని 4వ అంతస్తులో మున్సిపల్ నెం. 4-1-1233/40తో ఫ్లాట్ నెం. 4డి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 41, ఖాళీ ప్రదేశం మరియు స్టైయిర్ కేస్ మరియు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్.

కావున ఈ నోటిసు తేది నుండి 60 రోజులలోగా కంపెనీకి చెంది పైన తెలిపిన రుణములను చెల్లించవలసిందిగా కోరడమైనది. అంతేకాక రావల్సిన బకాయితో పాటు ఒప్పంద రేటు ప్రకారం పైన తెలిపిన మొత్తంపై అనుషంగిక ఖర్చులు, ఛార్జీలతో మీరు చెల్లించవలసియున్నది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. ఒక వేళ సదరు చట్టంలోని సెక్షన్ 13(13) అనుసరించి ఉల్లంఘించినచో చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. కంపెనీ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ నోటీసులో తెలిపిన షెడ్యూల్‌లోని సెక్యూర్డ్ ఆస్తులపై అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీలను నిలిపివేయడమైనది.

తేది : 12.07.2025, ప్రదేశం : హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవ్‌రంగ్‌పుర, అహ్మదాబాద్- 09.
బ్రాంచ్ ఆఫీస్ : హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616, 1, ప్రకాష్‌నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

మా కంపెనీ పేరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిపించుట ద్వారా క్రింద తెలిపిన దరఖాస్తుదారు మరియు సహ-దరఖాస్తుదారులు రుణ సదుపాయములు పొందినారు, కంపెనీల రికార్డు ప్రకారం రుణమొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమై ఖాతాలు నిర్వహించుటలో అస్త-వ్యస్తంగా ఉన్నందున కంపెనీ ఖాతా పుస్తకములలో **నిరర్థక ఆస్తులు**గా వర్గీకరించడమైనది. ప్రత్యేకంగా పొందిన రుణ మొత్తంపై తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. రుణ ఒప్పందం ఉల్లంఘించినట్లు కంపెనీ వారు మీకు పలుమార్లు నోటీసు జారీ చేసినారు. బకాయి చెల్లించుటలో విఫలమై రుణఖాతాలు ముగించుటలో ఎటువంటి ప్రయత్నం చేయనందున SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద బకాయి వసూలు కొరకు ఈ డిమాండ్ నోటిసు జారీ చేసినారు. నోటీసు బట్వాడా కానందున దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారులకు ప్రత్యామ్నాయ సేవల ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం నోటీసులోని విషయాలను ప్రచురించడమైనది. దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారులు/ హామీదారు, రావల్సిన బకాయిలు, సెక్యూర్డ్ ఆస్తుల వివరములు క్రింది విధంగా ఉన్నవి.

**1. దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారు : 1) అయ్యప్ప కిరాణం,** ఇం.నెం.47-2-100, పైడిపల్లి, వరంగల్, వరంగల్- 506002, తెలంగాణ. **మరియు** ఆర్‌సిసి నివాసం, ఇం.నెం.47-1-432 ఓపెన్ ప్లాట్ విస్తీర్ణం 132.11 చ.గ.లు, 110.45 చ.మీ.లు సర్వే నెం.1218 & 1219, వరంగల్- 506002, **2) గజ్జల రమ్య,** ఇం.నెం.47-1-432, పైడిపల్లి, వరంగల్, వరంగల్- 506002, తెలంగాణ. **3) గజ్జల కిరణ్,** ఇం.నెం.47-1-432, పైడిపల్లి, వరంగల్, వరంగల్- 506002, తెలంగాణ.
**సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది : 16.06.2025, ఎన్‌పిఎ తేది : 02.06.2025, రావలసిన బకాయి మొత్తం : 11.06.2025 నాటికి లాన్ ఐడి 26473009లో రూ.21,39,722.10 (రూపాయలు ఇరవై ఒక్క లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల ఇరవై రెండు మరియు పైసలు పది మాత్రమే).**
**సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** వరంగల్ అర్బన్ జిల్లా, హన్మకొండ, పైడిపల్లి వద్ద సర్వే నెం.లు : 1218 & 1219లో మొత్తం 132.11 చ.గ.లు (లేదా) 110.45 ఓపెన్ ప్లాట్‌పై ఇం.నెం.47-1-432తో నిర్మించిన ఆర్‌సిసి నివాస గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** కొనుగోలుదారు (జి.కిరణ్ ప్లాట్), **దక్షిణం:** 20' వెడల్పు రోడ్, **తూర్పు:** 40' వెడల్పు రోడ్, **పడమర:** ఆర్.బాబు ప్లాట్.

కావున ఈ నోటిసు తేది నుండి 60 రోజులలోగా కంపెనీకి చెంది పైన తెలిపిన రుణములను చెల్లించవలసిందిగా కోరడమైనది. అంతేకాక రావల్సిన బకాయితో పాటు ఒప్పంద రేటు ప్రకారం పైన తెలిపిన మొత్తంపై అనుషంగిక ఖర్చులు, ఛార్జీలతో మీరు చెల్లించవలసియున్నది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. ఒక వేళ సదరు చట్టంలోని సెక్షన్ 13(13) అనుసరించి ఉల్లంఘించినచో చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. కంపెనీ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ నోటీసులో తెలిపిన షెడ్యూల్‌లోని సెక్యూర్డ్ ఆస్తులపై అమ్మకము, లీజు లేదా ఇతర విధములైన బదిలీలను నిలిపివేయడమైనది.

తేది : 12.07.2025, ప్రదేశం : వరంగల్ — సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

## గవర్నర్ దంపతులకు
# ఘన స్వాగతం

**హైదరాబాద్, జూలై11(నినాదం):** ఆషాఢ బోనాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానానికి విచ్చేసి అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు, హైదరాబాద్ ఇన్‌చార్జ్ పొన్నం ప్రభాకర్, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి దాసరి హరిచందన గవర్నర్ దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు.



# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ

**వైరా, జులై 11 (నినాదం):** వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ముసలిమడుగు గ్రామంలో 40 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేసిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్. వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడికి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చి నివాసం లేని ఏ ఒక్కరు ఈ రాష్ట్రంలో ఉండకూడదని. వారందరికీ నివాస గృహాలను ఇవ్వాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు నిర్మిస్తామని ఏదైతే హామీ ఇచ్చారో దాన్ని అమలు చేయడం కోసం. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మన వైరా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో



ఇల్లు లేని ప్రతి నిరుపేదకు శుక్రవారం వైరా మండలం ముసలమడుగు గ్రామంలో 40 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేయడం జరిగింది. అంటే కాంగ్రెస్ పార్టీ ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, బొర్రా రాజశేఖర్, వైరా ,కొణిజర్ల, ఏన్కూరు, జూలురుపాడు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణ, స్వర్ణ నరేంద్ర, మంగీలాల్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతా రాములు, దొడ్డ పుల్లయ్య, నూతి బాబు,మల్లు రామకృష్ణ, గణేష్, పెద్దప్రోలు లక్ష్మయ్, పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, నర్వనేని అశోక్, బిడికె రత్నం,శ్రీరామనేని తిరుపతి రావు, నర్వనేని గోపాలరావు, యన్నం వెంకట కోటిరెడ్డి, మట్టూరి వెంకటేశ్వర రావు, మట్టూరి నాగేశ్వరరావు, నాగనబోయన క్రిష్ణ, గద్దె మల్లికార్జునరావు, గోసు రాధాకృష్ణ షేక్ సైదా పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు

**కాప్రా సర్కిల్ అధికారులు స్పెషల్ డ్రైవ్**

**నిషేధిత కవర్లు అమ్ముతున్న దుకాణదారులకు జరిమానాలు**

**మేడ్చల్ మల్కాజిగిరి, జులై11(నినాదం):** నిషేధిత ప్లాస్టిక్ కవర్లపై జిహెచ్ఎంసి కార్పొరేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నది. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిబంధనల ప్రకారం ప్రభుత్వం 120 మైక్రాల లోపు ప్లాస్టిక్ కవర్ల విక్రయం వినియోగం నిషేధించినట్లు ఆదేశాలు గతంలో జారీ చేశారు. ఇట్టి నిబంధనలకు విరుద్ధంగా చాలామంది విక్రయదారులు 120 మైక్రాలలోపు ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్నట్టుగా కార్యాలయం దృష్టికి వచ్చినందున శుక్రవారం నుండి స్పెషల్ డ్రైవ్ స్టార్ట్ చేయడం జరిగింది . ఈ స్పెషల్ డ్రైవ్ కుషాయిగూడ ప్రాంతంలో గల దుకాణాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది . ఇందులో 120 మైక్రాలలోపు ప్లాస్టిక్ కవర్లు అమ్ముతున్న 12 దుకాణాలను గుర్తించి కవర్లను స్వాధీన పరుచుకుని షాప్ లవారికి మొత్తం 60 వేల రూపాయల,పెనాల్టీలు విధించనైనది. దఫాల వారీగా ఈ యొక్క స్పెషల్ డ్రైవ్ కాప్రా, సర్కిల్ లోని ఏ.ఎస్. రావు నగర్,చర్లపల్లి, మీర్ పేట్, మల్లాపూర్, నాచారం అన్ని డివిజన్లో దఫాల వారీగా నిర్వహించనున్నట్లు సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ తెలియజేశారు 120 మైక్రాన్ల లోపు విక్రయించే దుకాణదారులకు 5000 నుండి లక్ష రూపాయల వరకు కూడా పెనాల్టీ విధించనున్నట్లు తెలిపారు 120 మైక్రాల లోపు ప్లాస్టిక్ కవర్లను వాడడం వల్ల ప్రజారోగ్యానికి పారిశుద్ధ్యానికి మరియు పర్యావరణానికి కూడా చాలా హాని కలుగుతుంది కాబట్టి ప్లాస్టిక్కు కాల్చిన యెడల క్యాన్సర్ లాంటి ప్రాంతం మైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది ఈ కవర్లు 100 నుండి 1000 సంవత్సరాల లోపు కూడా భూమిలో



మట్టిగా కలిసిపోవాలని అందువలన వర్షాకాలంలో మీరు కూడా భూమిలో ఇంకా కుండా భూగర్భ జలాలు పెరిగే అవకాశం లేదని చెరువుల్లో చేపలు మరియు ఇతర జలచరాలు చనిపోయే అవకాశం ఉంది ఆవులు మేకలు కుక్కలు లాంటి మూగజీవులు ఈ ప్లాస్టిక్ కవర్ల బారినపడి అనారోగ్యానికి గురి అయ్యి మరణిస్తున్నాయని వివిధ నివేదికలు వెల్లడి అవుతున్న కారణంగా ప్రజలందరూ ఈ యొక్క ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించి జ్యూట్ బ్యాగులు పేపర్ బ్యాగులు బట్ట బ్యాగులు వెదురు వస్తువుల లాంటివి వినియోగించడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు ఎందుకు ప్రజలంతా సహకరించాలని తెలియజేయడం జరుగుతుంది ఈ స్పెషల్ డ్రైవ్ లో సానిటరీ జవాన్ రాజన్ సుధీర్ అశోక్ రామకృష్ణ ఎస్ ఎఫ్ ఏ లక్ష్మి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దమ్మపేట పాఠశాలలో మాక్ పోలింగ్



**దమ్మపేట, జూలై 11(నినాదం):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల నందు శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, ఈవీఎం ఓటింగ్ విధానం కౌంటింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గత కొంతకాలంగా లేనటువంటి స్కూల్ పీపుల్ లీడర్ ఎన్నికలు ఈ సంవత్సరం నిర్వహించడం పట్ల ఎంతో ఆసక్తి నెలకొంది. ప్రభుత్వం నిర్వహించే ఎన్నికల నియమ నిబంధనలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఎన్నికల నియమావళి పాటిస్తూ నామినేషన్ ప్రక్రియ దగ్గర నుండి చట్టపరిధి ఉన్నత అధికారుల



పర్యవేక్షణలో ఎన్నికలు జరపడం పోటీ చేసిన అభ్యర్థులు తమ ఓట్లను అభ్యర్థించడం ఈ ప్రక్రియ అంతా పాఠశాల సిబ్బంది కను సన్నలలో జరగడం చాలా స్ఫూర్తిదాయకమని స్థానికులు కొనియాడుతున్నారు. ఈ యొక్క ఎస్ పి ఎల్, ఏ ఎస్ పి ఎల్ ఎన్నికలలో స్కూల్ పీపుల్ లీడర్ గా పదవ తరగతి విద్యార్థి కే సిద్ధార్థ, సహాయక స్కూల్ పీపుల్ లీడర్ గా 9వ తరగతి విద్యార్థి షేక్ జానీ సూరజ్ గెలుపొందారు. ఈ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులకు పాఠశాల సిబ్బంది తగు సూచనలిస్తూ అభినందించారు. ఈ ఎన్నికలలో ముందుగా స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఓటును వేసి ప్రారంభించారు.

సంపాదకీయం

## మానవ వనరుల వినియోగంలో వైఫల్యం !

జనాభా పెరుగుదల అన్నది అభివృద్ధికి సూచిక కానేకాదు. జనాభా వల్ల వనరులు తగ్గుతాయి. ఆర్థిక భారం పడుతుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో జనాభా వల్ల ఖజానాపై అత్యధిక భారం పడుతుంది. ఎందుకంటే వీరందరికి పెన్షన్లు ఇవ్వాలి.కిలోరూపాయి బియ్యం పథకం అమలు చేయాలి. ఇంట్లో ఎందరు ఉంటే అంతమందికి బియ్యం ఇవ్వాలి. ఎందరుంటే అంతమందికి పెన్షన్లు ఇవ్వాలి. వీరుమాత్రం దర్జాగా ప్రభుత్వ పథకాలతో కాలక్షేపం చేస్తూ బలాదూర్‌గా తిరుగుతున్నారు. ఇప్పటికే ఏ రంగంలోనయినా కూలీల కొరత తీవ్రంగా ఉంది. జనాభా ఉన్నాకూలీలు దొరకని దేశం ఒక్క భారత్ మాత్రమే అయివుంటుంది. జనాభాను ఉపయోగించి వస్తూత్పత్తి చేసి, ఎగుమతులు చేయడం ద్వారా పటిష్ట ఆర్థిక విధానాలు అమలు చేసే ప్రణాళికలు భారత దేశంలోని ప్రభుత్వాల వద్ద లేవు. చైనాలాంటి దేశాలు అధిక జనాభాను కూడా ఆర్థిక ఉత్పత్తికి కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నాయి. ప్రజలందరికి పని కల్పించి, వారితో వస్తూత్పత్తిని ప్రోత్సహిస్తున్నారు. దాంతో విదేశాలకు ఎగుమతులు పెంచి ఆర్థికంగా బలపడుతున్నాయి. కానీ భారత్‌లో అది సాధ్యం కావడం లేదు. ఇప్పటికే వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. పనులు చేసేందుకు ఎవ్వరూ ముందుకురావడంలేదు. పనిచేయకున్నా పస్తులుండే పరిస్థితులు లేవు. ఎందుకంటే ప్రభుత్వం ఏదోరకంగా ఏదో ఒక పథకంతో ఆదుకుంటోంది. లేదా రాజకీయ పార్టీల జెండాలు మోస్తే చాలు వారే మందు, బిర్యానీలు సరఫరా చేస్తున్నారు. ఇలా మానవవనరులను వృథా చేసుకుంటున్న ఏకైక దేశం భారత్ మాత్రమేనని చెప్పడంలో వెనకాడాల్సిన పనిలేదు. దీనికంతటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అందువల్ల వారు పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వ పథకాలు ఏవేవి వస్తున్నాయో లెక్కలు కట్టి మరీ పొందు తున్నారు. దీంతో వారు కాయకష్టం చేసేందుకు ఇష్టపడడం లేదు. భారతదేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా ప్రతిరంగంలోనూ కార్మికుల కొరత ఉంది. అందరూ వైట్ కాలర్‌జాబ్ చేయాలనుకుంటున్నారు. స్వయం ఉపాధి రంగాలపై శ్రద్ధ చూపడం లేదు. ఆయా రంగాలకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించే ప్రభుత్వ విధానాలు ఉండడం లేదు. ఉదాహరణకు కోళ్ల పెంపకానికి డిమాండ్ ఉంది. అలాగే పాడిపరిశ్రమకుకూడా డిమాండ్ ఉంది. గొర్రెలు, చేపల పెంపకానికి కూడా డిమాండ్ ఉంది. ఈ రంగాల్లో స్వయం సమృద్ధితో ఉపాధి పొందవచ్చు. కానీ యువత అందుకు సిద్ధంగా లేదు. ఈ క్రమంలో జనాభా పెరగాలని రష్యా లాంటి దేశాలు ఆరాటపడు తున్నాయి. భారత్ లాంటి దేశాలు వద్దు బాబోయ్ అంటున్నాయి. కొన్ని దేశాలు ఇప్పటికే అధిక జనాభాతో సతమతమవుతూ..జనాభా నియంత్రణ చర్యలు పాటిస్తున్నాయి. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణను కఠినంగా అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు ఆ నిబంధనను సడలిస్తున్నాయి. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. జనాభా పెరగాలని ఏపీ సీఎం చంద్రబాబు లాంటి వారు కోరుకుంటున్నారు. యూపీ, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యమిస్తుండగా, దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వం వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు కారణమని తెలుస్తున్నది. జనాభా పెరుగుతున్నంత చంద్రబాబు లాంటి వారివద్ద సరైన ప్రణాళికలు లేవు. ఉన్న జనాభాను ఎలా వినియోగించి చుకోవాలో తెలియదు. ఇప్పటికే ఖజానా భారంగా మారినా ఉదారా పెన్షన్ల పంపిణీకి తాతలను కొనసాగిస్తున్నారు. ఇదంతా కేవలం రాజకీయ ప్రయోజనాలను ఆశించి చేస్తున్నదే తప్ప మరోటి కాదు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే దేశంలో అద్భుత ఫలితాలను సాధించవచ్చు. వస్తూత్పత్తిని పెంచవచ్చు. వ్యవసాయానికి ప్రతిదేశం భారత్‌లో తిండిగింజలను పండించవచ్చు. వనరులను ఉపయోగించుకుని వ్యవసాయంలో ఆర్థిక విప్లవం తీసుకుని రావచ్చు. కానీ ఇలా ఆలోచించే నేతలు దేశంలో లేరు. 140 కోట్ల జనాభాతో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశం ఆర్థిక, సామాజిక, పర్యావరణంపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది. వనరులను దెబ్బతీస్తుంది. పర్యావరణ విధ్వంసానికి కారణం అవుతుంది. అయితే సమర్థవంతమైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జనాభాను ఉపయోగించుకోవడంలో ఆయా నేతల సమర్థతకు పరీక్ష లాంటిది. అధిక జనాభా ఉన్నా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో అభివృద్ధిపథంలో దూసుకు పోతున్నాయి. అందుకు చైనా మన కళ్ళముందు కనిపిస్తున్న ఉదాహరణ. అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రపంచంలో జనసాంద్రత పరంగా సింగపూర్ మూడో స్థానంలో ఉంది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు కాగా, చదరపు కిలోమీటరుకు 8,595 మంది నివసిస్తున్నారు. అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా ఉంది. జనసాంద్రత పరంగా చైనా ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని అమలు చేసి, దాదాపు 40 కోట్ల జనాభాను నియంత్రించింది. ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతం గా ఉపయోగించింది. ఫలితంగా చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో 35 ఏళ్లలోపు యువ జనాభా 65 శాతం ఉంది. ఈ జనాభాను పనివిధానంలోకి మార్చి అద్భుతాలు సాధించవచ్చు. ఇది సరైన ప్రణాళికతో ఆర్థిక వృద్ధికి దోహదపడు తుంది. ఎగుమతి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. అయితే ఇప్పటి వరకు ఏ రాష్ట్రం లేదా కేంద్రం ఇలాంటి ఆలోచనలు చేయలేదు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానం కనుక అటువైపే ప్రణాళికలు ఉంటున్నాయి. ఈ దుస్థితి పోవాలంటే జనాభాను తగ్గించుకోక తప్పదు.

# ఇంధన సరఫరా స్విచ్‌లో ఆఫ్ అయ్యాయా

**-ఎయిరిండియా ప్రమాదంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం**




**వాషింగ్టన్,జూలై11(నినాదం):** ఎయిర్ ఇండియా విమానం ఏఐ-171 ప్రమాదంలో ఇంధన సరఫరా స్విచ్‌లను ఆఫ్ చేసినట్లు సందేహాలను వ్యక్తంచేస్తూ అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. విమానం గాల్లోకి ఎగిరే సమయంలో స్విచ్‌లు సాధారణంగానే ఉన్నట్లు వాల్‌స్ట్రీట్ చెబుతోంది. అవి ఎలా ఆఫ్ అవుతాయనే విషయాన్ని నిపుణులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. వీటిని ఉద్దేశపూర్వకంగా ఆపారా..? తిరిగి ఆన్ చేయడానికి ప్రయత్నించారా అనే అంశాన్ని వారు స్పష్టంగా చెప్పలేకపోతున్నారని వెల్లడించింది. స్విచ్‌లు ఆఫ్ అయితే మాత్రం ర్యాట్ ఎందుకు యాక్టివేట్ అయిందో చెప్పే అవకాశం ఉంది. అమెరికా అధికారుల అంచనాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. విమానంలోని జీఈ సంస్థకు చెందిన రెండు జెట్ ఇంజిన్లు సక్రమంగానే పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఇంధనం సరఫరా చేసే స్విచ్‌లు ఆఫ్ అయి ఉంటాయని అమెరికా నిపుణులు అభిప్రాయపడుతున్నట్లు- పేర్కొంది. దీంతో టేకాఫ్ అయిన వెంటనే హఠాత్తుగా విమానం థ్రస్ట్‌ను కోల్పోయి ఉండొచ్చని పేర్కొంది. సాధారణంగా విమానం ఇంజిన్లను స్టార్ట్ చేయడం లేదా షట్‌డౌన్ చేయడానికి, కొన్ని అత్యవసర సందర్భాల్లో రీసెట్ కోసం వాడుతుంటారు. మరోవైపు భారత్‌కు చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రస్తుతం దీనిపై దర్యాప్తు చేస్తోంది. ప్రాథమిక నివేదిక అతిత్వరలో విడుదల కావచ్చన్న అంచనాలు ఉన్నాయి. అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ ప్రస్తుతం భారత దర్యాప్తునకు సహకారం అందిస్తోంది. అయితే, భారత ప్రభుత్వం ఇతర దేశాలకు డేటాను షేర్ చేయడంలో అభిప్రాయబేధాలున్నట్లు- వాల్‌స్ట్రీట్ చెబుతోంది. ఈ ప్రమాదంపై అమెరికా అధికారులు ఆ పత్రికతో మాట్లాడుతూ విమానం మోడల్, లేదా జీఈ ఇంజిన్లతో దుర్ఘటనకు సంబంధం లేదని దర్యాప్తు సూచిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు ఎఫ్ఏఏ లేదా బోయింగ్, జీఈలు ఎటువంటి సర్వీస్ బులెటిన్‌ను విడుదల చేయలేదన్నారు. మరోవైపు వైమానిక రంగానికి చెందిన పత్రిక 'ది ఎయిర్ కరెంట్' కూడా ఈ ప్రమాద దర్యాప్తు మొత్తం ఇంధన కంట్రోల్ స్విచ్‌ల చుట్టూనే తిరిగినట్లు పేర్కొంది. దర్యాప్తు ముందుకుసాగే కొద్దీ చేరే కొత్త సమాచారంతో ఈ అంచనాలు, అభిప్రాయాలు మారుతుంటాయని వెల్లడించింది. ఈ ప్రమాదంపై ఇప్పటివరకు జరిపిన విశ్లేషణ, దర్యాప్తు ఆధారంగా ఏఏఐబీ ప్రాథమిక నివేదిక రూపొందించింది. దాన్ని కేంద్ర పౌరవిమాన మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత ఇతర అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. జూన్ 12న ఈ దుర్ఘటన చోటుచేసుకోగా.. ఆ మరుసటిరోజే ప్రమాదంపై దర్యాప్తునకు ఏఏఐబీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు- చేసింది. దీనికి ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ నేతృత్వం వహిస్తుండగా.. ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, అమెరికాకు చెందిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ప్రమాదానికి గురైన బ్లాక్‌బాక్స్‌లను ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. అందులోని డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

# కొత్త పుంతలు తొక్కుతున్న ఆవిష్కరణలు

**-జపాన్‌లో అద్భుత ఇంటర్నెట్ ఆవిష్కరణ**



**టోక్యో,జూలై11(నినాదం):** ఆవిష్కరణలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ఆవిష్కరణలు వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏఐతో ప్రపంచం అంతా మారిందనుకుంటున్న వేళ అన్నింటా అద్భుతాలు ఆవిష్కృతం అవుతున్నాయి. బుల్లెట్ రైళ్లు, అత్యుత్తమ ఎయిర్‌పోర్టులు చూస్తున్నాం. రోబోలతో మొత్తం ప్రపంచ గతి మారుతోంది. వైద్యరంగంలోనూ ఆవిష్కరణలుకొత్త పుంతలు తొక్కిస్తున్నాయి. ఈ క్రమంలో అధునాతన సదుపాయాల్లో ముందుండే జపాన్ ఇప్పుడు మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆ దేశ పరిశోధకులు అభివృద్ధి చేశారు. సెకనకు 1.02 పెటాబిట్స్ స్పీడ్‌తో పనిచేసే ఈ ఇంటర్నెట్‌తో.. కేవలం రెప్పపాటులో నెట్‌ఫ్లిక్స్ లైబ్రరీలో ఉన్న డేటా మొత్తాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అమెరికాలో ఉన్న సగటు ఇంటర్నెట్ కనెక్షన్ల కంటే ఇది 3.5 మిలియన్ రెట్ల వేగవంతమైనదని అంటున్నారు. ప్రత్యేక ఫైబర్ ఆప్టిక్ కేబుల్ సాయంతో జపాన్ ఈ వేగవంతమైన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసింది. ఇందుకోసం పరిశోధకులు ట్రాన్స్‌మిటర్లు, రిసీవర్లు, 19 లూపింగ్ సర్క్యూట్లను వినియోగించారు. ఈ లూపింగ్ సర్క్యూట్ ఒక్కోటి 86.1 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ లూప్స్ నుంచి సిగ్నళ్లు వెళ్లి డేటాను అందిస్తాయి. దీని సాయంతోనే సెకనుకు 1808 కిలోమీటర్ల దూరం వరకు డేటాను పంపించేందుకు వీలు లభిస్తుందని తెలిపింది. ప్రస్తుతానికి ఈ ఇంటర్నెట్ గృహ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పించట్లేదు. ప్రభుత్వాలు, డేటా సెంటర్ ఆపరేటర్లు, టెలికాం సంస్థలు దీన్ని వినియోగించు కునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 6జీ నెట్‌వర్క్, తర్వాతితరం సముద్రగర్భ కేబుళ్లకు ఈ జపాన్ ఇంటర్నెట్ ఓ మోడల్‌గా నిలవనుంది. జపాన్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇక భారత్‌లోని సగటు ఇంటర్నెట్ స్పీడ్‌తో పోలిస్తే దీని బ్రౌజింగ్, డౌన్‌లోడింగ్ వేగం 16 మిలియన్ రెట్లు ఎక్కువని తెలిపింది. ఎన్ఐసీటీలోని ఫొటోనిక్ నెట్‌వర్క్ లాబోరేటరీ టీమ్, సుమితోమో ఎలక్ట్రిక్ అండ్ యూరోపియన్ పార్ట్‌నర్స్‌తో కలిసి జపాన్ ఈ ఇంటర్నెట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఇంటర్నెట్‌తో కేవలం ఒక్క సెకనులోనే ఇంగ్లీష్ వికీపిడియా మొత్తాన్ని 10వేల సార్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. సాధారణంగా ఈ వికీపిడియా స్టోరేజీ 100 జీబీ వరకు ఉంటు-ంది. ఇక, కొత్త ఇంటర్నెట్‌తో ఒక్క సెకనులోనే 8కే రిజల్యూషన్‌తో ఉన్న వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జపాన్ పరిశోధకులు చెబుతున్నారు.

# రష్యా నుంచి చమురు దిగుమతులు

**పెట్రోలియ శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి**



**న్యూఢిల్లీ,జూలై11(నినాదం):** రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ ప్రపంచానికి మేలు చేసిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. ఓరకంగా భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు చేసిందని అన్నారు. లేదంటే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశన్నంటేవని తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగిస్తున్న రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు స్పష్టతనిస్తూనే ఉంది. తాజాగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి దీనిపై మరోసారి స్పందించారు. రష్యా చమురును ఎన్నడూ ఆంక్షల పరిధిలోకి తీసుకురాలేదు. కేవలం దాని ధరపై మాత్రమే పరిమితి విధించారు. ప్రపంచ చమురు సరఫరా గొలుసు ఎలా ఉంటుందన్న వాస్తవం చాలామందికి తెలుసు. రష్యా నుంచి డిస్కౌంట్లో వచ్చిన చమురును భారత్ కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ మార్కెట్లకు మేలే జరిగింది. లేదంటే చమురు ధరల మోత మోగేదని పురి అన్నారు. సాధారణంగా రష్యా రోజుకు 9 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద ముడిచమురు ఉత్పత్తిదారుల్లో మాస్కో ఒకటి. ఇక, ప్రపంచవ్యాప్తంగా రోజుకు 97 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అవుతోంది. ఆంక్షల కారణంగా ఇందులో 9 మిలియన్ బ్యారెళ్ల సరఫరా ఒక్కసారిగా ఆగిపోతే.. ప్రపంచ వినియోగంలో 10శాతం తగ్గించు కోవాల్సి వస్తుంది. అది అసాధ్యం. అప్పుడు సరఫరా తగ్గడంతో బ్యారెల్ చమురు ధర 120-130 డాలర్లకు పెరిగేదని కేంద్రమంత్రి వివరించారు. ఎనర్జీ మార్కెట్‌ను అర్థం చేసుకోలేనివారే ఇలాంటి అంశాలపై మాట్లాడతారని ఆయన దుయ్యబట్టారు.

# ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం

**-ప్లాస్టిక్ నుండి ప్రకృతి పరిరక్షణ వైపు పయనం**
**-ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం**
**-పర్యావరణ పరిరక్షణకు సంచుల విప్లవం**
**-జూలై 12...ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం**




ప్రకృతి పట్ల మన బాధ్యతను గుర్తు చేయడంలో ముఖ్యమైన తేదీ జూలై 12. ఈ రోజును ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవంగా జరుపుకోవడం వెనుక ఉన్న సందేశం స్పష్టమైనది ం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి, పర్యావరణాన్ని కాపాడాలి. ఈ దినోత్సవం ద్వారా మనం ప్రజలలో అవగాహన పెంపొందించాలి, పర్యావరణ అనుకూలమైన ప్రత్యామ్నాయాల వైపు వారి దృష్టిని మళ్లించాలి. ఇది కేవలం సంబరంగా గడిపే రోజే అయినప్పటికీ, దీని వెనుక ఉన్న సందేశం విశ్వ వ్యాప్తి చెందాల్సినదిగా ఉంది. ప్లాస్టిక్ సంచుల వల్ల ఏర్పడుతున్న అపారమైన పర్యావరణ నష్టాన్ని గుర్తుచేస్తూ, దానికి ప్రత్యామ్నాయంగా పేపర్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారు. ఆధునిక జీవన శైలిలో వేగవంతమైన వినియోగదారుల సంస్కృతి పర్యావరణాన్ని ఆపద లోకి నెట్టిన తరుణంలో, ప్రతి చిన్న మార్పు గొప్ప మార్పును కలిగించ గలదని ఈ దినోత్సవం మనకు తెలియ జేస్తోంది.ప్లాస్టిక్ అనేది ఆవిష్కరణగా కనిపించినా, కాలక్రమంలో అది విధ్వంసకరంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 30 కోట్ల టన్నులకు పైగా ప్లాస్టిక్ తయారవుతోంది. అందులో సుమారు 50% ఒక్కసారి మాత్రమే ఉపయోగించబడి పారేసే విధంగా ఉంటుంది. వీటిలో కేవలం 9 శాతం మాత్రమే రీసైకిల్ అవుతుండగా, మిగిలినవి నేలలో, సముద్రాలలో శాశ్వతంగా పేరుకు పోతున్నాయి. భారత దేశంలో ప్రతి ఏడాది సుమారు 34 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థం ఉత్పత్తి అవుతోంది. ఇందులో దాదాపు 60 శాతం మాత్రమే సేకరించ బడుతుంది. మిగిలిన వాటిని వ్యవస్థాపితంగా నిర్వహించక పోవడం వల్ల అవి నేల, నీరు, గాలి తదితర మూలాలను కలుషితం చేస్తున్నాయి.ప్లాస్టిక్ సంచులు సముద్ర జీవులకు మరణ ఘంటికలుగా మారాయి. ప్లాస్టిక్ తిన్న మత్స్యాలు, తాబేళ్లు, సముద్ర పక్షులు కోట్ల సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, 2050 నాటికి సముద్రాల్లో చేపల కంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉండే ప్రమాదం ఉన్నదని యూఎన్ నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ప్లాస్టిక్ మిగతా జీవజాలంతో పాటు మానవ ఆరోగ్యం పైనా కీడు చేస్తోంది. ప్లాస్టిక్ సంచుల తయారీలో ఉపయోగించే కెమికల్స్ గాలి ద్వారా, నీటి ద్వారా మన శరీరం లోకి చేరి అనేక జీర్ణ, హార్మోనల్ సమస్యలకు దారి తీస్తున్నాయి.ఈ విపత్కర పరిస్థితుల్లో పేపర్ సంచులు ప్రకృతి మిత్రంగా, సమాజానికి మేలు చేసే మార్గంగా అభివృద్ధి చెందుతున్నాయి. పేపర్ బ్యాగులు పూర్తిగా బయో డిగ్రేడబుల్, అంటే తక్కువ వ్యవధిలోనే మట్టిలో కలిసి పోతాయి. కొన్ని వారాల వ్యవధిలో అవి పూర్తిగా కరిగిపోయే సామర్థ్యం కలిగి ఉంటాయి. ఇది ప్లాస్టిక్‌కు వేల రెట్లు మంచిదని చెప్పవచ్చు. పేపర్ బ్యాగులు పునర్వినియోగ పరచదగినవే కాకుండా, పునరుత్పత్తి సామర్థ్యంతో కూడుకున్నవిగా కూడా ఉన్నందున వనరుల దుర్వినియోగం నివారించవచ్చు. ఇవి పాత కాగితాలతో తయారయ్యే అవకాశం ఉండడం వల్ల చెట్ల నరికివేతను కూడా తక్కువ చేస్తుంది.పేపర్ సంచుల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఉత్సాహం కలుగుతుంది. స్వయం సహాయక బృందాలు, గృహ పరిశ్రమలు, చిన్న తరహా సంస్థలు పేపర్ బ్యాగుల తయారీలో పాల్గొనడం ద్వారా ఉపాధిని పొందుతున్నాయి. ప్రత్యేకంగా గ్రామీణ మహిళలకు ఇది ఆదాయ మార్గంగా మారుతోంది. పేపర్ బ్యాగుల రంగం స్వయం ఉపాధికి అనువైనదిగా నిరూపిత మవుతోంది.ప్రస్తుతం దేశంలో పలు రాష్ట్రాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం విధించాయి. కానీ నిషేధం అమలులో ఖచ్చితత్వం ఉండాలి. ప్రజల్లో పర్యావరణ అవగాహన పెరిగితేనే ఈ ప్రయత్నాలు ఫలిస్తాయి. వినియోగ దారులు దుకాణాలకు వెళ్తున్నప్పుడు తమతో పేపర్ బ్యాగులు లేదా జ్యూట్ సంచులు తీసుకెళ్లడం అలవాటుగా మార్చు కోవాలి. వ్యాపారులు కూడా పర్యావరణ హితం కోసం ప్రయత్నించి, ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ సంచులనే అందించాలి. స్కూళ్లు, కాలేజీలు, సేవా సంస్థలు ఈ విషయంపై విద్యా సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం కలిగించాలి.పర్యావరణ పరిరక్షణలో వ్యక్తిగత బాధ్యత ఎంతో ముఖ్యమైనది. ప్రతి ఒక్కరి మార్పే ప్రపంచం మారడానికి తొలి మెట్టు. ఒక పేపర్ బ్యాగ్ ఉపయోగించడం చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ అదే సంచి ఒక చేపను, ఒక చెట్టును, ఒక ఊపిరి తిత్తును కాపాడే పరిణామంగా మారవచ్చు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడమంటే నిషేధించే ప్రయత్నం కాదు. అది మన భవిష్యత్తును నిర్మించేందుకు తీసుకునే చైతన్య బద్ధమైన నిర్ణయం.ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం ప్రతి మనిషికీ ఒక ప్రశ్న వేస్తుంది %-% మనం భూమికి మిత్రులమా? లేక శత్రువులమా లేక ముప్పులమా? ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెప్పి పేపర్ బ్యాగ్‌ను స్వీకరించడం ద్వారా మనం ప్రకృతి పక్షంలో నిలబడి, భూమిని భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించ గలమని ఈ దినోత్సవం స్పష్టంగా తెలియ జేస్తోంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాలమిస్ట్...9440595494**

# తెలుగులో తొలి విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త కొమర్రాజు

**జూలై 12...**
**కొమర్రాజు లక్ష్మణరావు వర్ధంతి**



తెలుగు పాఠకులలో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని గురించి విననివారుండరు. చారిత్రక గ్రంథ రచనకు అనేక మందిని ప్రోత్సహించిన, వెలువరించిన సంస్థ అది. ఆ సంస్థకు వ్యవస్థాపకుడు కొమర్రాజు వేంకట లక్ష్మణరావు. బహుభాషా పండిత్యానికీ, మేథోనైశిత్యానికీ, చారిత్రక పరిశోధనకీ, పరిశీలనా దృష్టికీ ఆయన నిలువుటద్దం. యావజ్జీవితాన్ని చారిత్రక పరిశోధనకు ఆయన అంకితం చేసిన కృషీవలుడు. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు (మే 18, 1877 - జూలై 12, 1923) తెలుగులో మొట్టమొదటి విజ్ఞాన సర్వస్వ సృష్టికర్త, విజ్ఞాన చంద్రికా మండలి స్థాపకుడు. తెలుగువారికి ఉన్నత ప్రమాణాలతో చరిత్ర, విజ్ఞాన రచనలను తెలుగులో అందించడానికి శ్రీకారం చుట్టిన విజ్ఞానవేత్త. ఎందరో సాహితీ మూర్తులకు ఆయన సహచరుడు, ప్రోత్సాహకుడు, స్ఫూర్తి ప్రదాత. నిద్రాణమైన తెలుగుజాతిని మేలుకొలిపిన గొప్ప వ్యక్తులలో లక్ష్మణరావు ఒకడు. లక్ష్మణరావు సంఘ సంస్కరణాభిలాషి, బాల్య వివాహాలను వ్యతిరేకించాడు. వితంతు వివాహం, భోగం మేళాల నిషేధం, అస్పృశ్యతా నివారణ, సముద్రయానం, అంతశ్శాఖా వివాహం వంటి వాటిని ప్రోత్సహించాడు. స్త్రీలలో విద్యాభివృద్ధికి తన సోదరి అచ్చమాంబతో కలసి ప్రయత్నించాడు. రాత్రిళ్ళు హరిజనులకు విద్య నేర్పే కార్యక్రమంలో పాల్గొన్నాడు. 1877 మే 18న కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులో జన్మించిన ఆయన ప్రాథమిక విద్యను భువనగిరిలో పూర్తిచేశాడు. అక్కా, బావల వద్ద నాగపూరులో ఉంటూ మరాఠీ భాషను నేర్చుకున్నాడు. 1900 సంవత్సరంలో బి.ఎ. పట్టా పుచ్చుకొని, తరువాత ప్రైవేటుగా చదివి, 1902లో ఎమ్.ఏ.లో ఉత్తీర్ణుడయ్యాడు. మరాఠీ భాషలో వ్యాసాలు, పద్యాలు వ్రాసాడు. తెలుగు, మరాఠీ, ఆంగ్లం, సంస్కృతం, బెంగాలీ, ఉర్దూ, హిందీ భాషలలోనూ ఆయన ప్రావీణ్య తను సంపాదించాడు. విద్యాభ్యాస మైనాక మునగాల రాజా నాయని వెంకట రంగారావు సంస్థానములో ఉద్యోగము లభించగా, రాజా ప్రోత్సాహం వల్ల సాహితీ వ్యాసంగాన్ని కొనసాగిస్తూ, ఆర్థిక సహాయాన్ని పొంది, తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయ గలిగాడు. కొమర్రాజు లక్ష్మణరావు, నాయని వెంకటరంగారావు, రావిచెట్టు రంగారావు, ఆదిపూడి సోమనాథరావు, మైలవరపు నరసింహ శాస్త్రి వంటివారితో కలసి హైదరాబాదు లోని నాటి రెసిడెన్సీ బజారులో రావిచెట్టు రంగారావు స్వగృహంలో 1901 సెప్టెంబర్ 1 న శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయమును స్థాపించారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాష స్థితిని మెరుగుపరచడమే ముఖ్యోద్దేశ్యంగా అధునాతన పద్ధతులలో ప్రారంభమైన మొదటి గ్రంథాలయం ఇదే. అలాగే లక్ష్మణరావు, నాయని వేంకటరంగారావు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, అయ్యదేవర కాళేశ్వరరావు, రావిచెట్టు రంగారావు వంటివారు 1906 లో హైదరాబాదులో విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి స్థాపించారు. తద్వారా 1906 - 1910 మధ్యకాలంలో మండలి 30 పైగా గ్రంథాలను ప్రచురించడం జరిగింది. గ్రంథాలన్నింటిలోనూ సంపాదకునిగా లక్ష్మణరావు పాత్ర మరువ లేనిది. 1922 డిసెంబర్ 27 న హైదరాబాదులో లక్ష్మణరావు, ఆదిరాజు వీరభద్రరావు మొదలైనవారు కలసి ఆంధ్ర పరిశోధక మండలి స్థాపించారు. తెలంగాణ శాసనాలు, షితాబుఖాను చరిత్ర మొదలైన గ్రంథాలను ఈ సంస్థ ప్రచురించింది. తరువాత దీనిని లక్ష్మణరాయ పరిశోధక మండలిగా మార్చారు. 1916 కొవ్వూరులో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపించినవారిలో లక్ష్మణరావు ఒకడు. మొదటినుండి యావజ్జీవ సభ్యుడుగా ఉండడమే కాకుండా, కొంతకాలం దానికి కార్యదర్శిగా కూడా ఉన్నాడు. లక్ష్మణరావు సాహితీ జీవితంలో మిగిలినవన్నీ ఒకయెత్తు, విజ్ఞాన సర్వస్వం ఒక్కటీ ఒకయెత్తు. బ్రిటీష్ ఎన్సైక్లోపీడియా తరహాలో ప్రపంచ విజ్ఞానాన్ని తెలుగువారికి పంచాలని, ఆంధ్ర విజ్ఞాన సర్వస్వాన్ని వెలువరించాలనేది ఆయన ప్రబల వాంఛ. 1912-13 కాలంలో ఈ బృహత్కార్యానికి పూనుకొన్నాడు. తాను ప్రధాన సంపాదకునిగానే కాదు, ప్రధాన రచయితగా కూడా పనిచేశాడు. లక్ష్మణరావే ఒక విజ్ఞాన సర్వస్వం. ప్రతివిషయాన్నీ కూలంకషంగా పరిశోధించి, సమగ్రమైన స్వతంత్ర వ్యాసంగా వ్రాసేవాడు. మొదట 'అ'కారాదిగా నెలకు నూరు పేజీల చొప్పున దీనిని వెలువరించారు. రేయింబవళ్ళు శ్రమించి, మూడు సంపుటములు ప్రచురించారు. ఇందులో విజ్ఞాన శాస్త్రము, భాష, ఖగోళ శాస్త్రము, చరిత్ర, కళ వంటి వివిధ విషయాలపై ఉన్న నూరు వ్యాసాలలో ఆయన స్వయంగా 40 వ్యాసాలను కూర్చాడు. అధర్వవేదం, అద్వైతం, అభిజ్ఞాన శాకుంతలం, అలంకారాలు, అష్టాదశ మహాపురాణాలు, అట్ట బైండు, అష్టాధ్యాయి వంటి ఎన్నో వైవిధ్యమైన విషయాలపై ఆయన వ్యాసాలు వ్రాశాడు. "అ"కారంతో మూడు సంపుటాలు పూర్తిచేసిన తరువాత "ఆంధ్ర" సంపుటాన్ని తయారు చేసే పనిలో లక్ష్మణరావు రాత్రింబవళ్ళు శిలాశాసనాలు, ఇతర గ్రంథాల పరిశోధనలో గడిపాడు. ఆ సమయంలో ఆయనకు ఉబ్బసం వ్యాధి ఉధృతమై, మదనపల్లెలో కొంతకాలం విశ్రాంతి తీసుకొని మళ్ళీ మద్రాసు వచ్చాడు. ఆంధ్ర సంపుటం వ్రాయడానికి శాసనాలు పరిశీలిస్తూనే 1923 జూలై 12 న 46 యేళ్ళ వయసులోనే కొమర్రాజు లక్ష్మణరావు మరణించాడు. కందుకూరి వీరేశలింగం పంతులు మరణించిన ఇంటిలో, అదే గదిలో లక్ష్మణరావు కూడా మరణించడం గమనార్హం.

# నేటి ప్రపంచ బాలికలకు దారి దీపం

**- మలాలా యూసఫ్‌జాయ్**



తన 17వ ఏటనే నోబెల్ శాంతి పురస్కారాన్ని పొందిన అతి చిన్న వయస్కురాలిగా మలాలా యూసఫ్‌జాయ్ రికార్డును నెలకొల్పడం మనకు తెలుసు. బాలికలకు విద్యా హక్కు, లింగ సమానత్వం, మహిళా సాధికారత లాంటి సామాజిక సవాళ్లను అతి చిన్న వయస్సులోనే చేపట్టి ప్రపంచ మానవాళి దృష్టిని ఆకర్షించిన మలాలా యూసఫ్‌జాయ్ జన్మదినం 12 జూలై సందర్భంగా ఐరాస నేతృత్వంలో ప్రతి ఏట "మలాలా దినోత్సవం" పాటించడం ఆనవాయితీగా మారింది. అసమాన ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన చిన్నారి ప్రపంచ మానవాళిని ప్రభావితం చేసిన అతి కొద్ది మందిలో ఒకరుగా పేరుగాంచింది."ఒక బిడ్డ, ఒక టీచర్, ఒక పుస్తకం, ఒక కలం ప్రపంచాన్ని మార్చగలవు" అని నమ్మే మలాలా యూసఫ్‌జాయ్ పాకిస్థాన్‌లోకి ఒక చిన్న పట్టణం "మింగోరా"లో 12 జూలై 1997న జన్మించింది. 2007లో ఆ చిన్న పట్టణం తాలిబన్ తీవ్రవాదులు అధీనంలోకి తీసుకొని బాలికలు పాఠశాలకు వెళ్లవద్దని, సంగీతం/టివీలు చూడవద్దని మూర?ంగా నిషేధం విధించారు. చదువు మీద అమిత ఆసక్తి కలిగిన మలాలా ధైర్యంగా తాలిబన్ల నిర్ణయాన్ని ఎదిరించి 2009లో బిబిసి ఉర్దూ మీడియాకు ఈ విషయం గూర్చి కాయడంతో ప్రతీకారంగా 2012లో ఆమెను తాలిబాన్ ముష్కరులా కాల్చడంతో తీవ్రంగా గాయపడి, ఆ దాడి నుంచి బయట పడి ఇంగ్లాండ్‌లో చికిత్స తీసుకొని, అక్కడే తన కుటుంబం స్థిరపడడం జరిగింది. 12 జూలై 2013న తన 16వ పుట్టిన రోజున మలాలా యూసఫ్‌జాయ్ ఐక్యరాజ్యసమితిలో ఒక శక్తివంతమైన ప్రసంగం చేసి ప్రపంచాన్ని నివ్వెర పరిచింది. అదే రోజున ఐరాస చొరవ తీసుకొని మలాలా యూసఫ్‌జాయ్ పుట్టిన రోజు 12 జూలైన ప్రతి ఏట మలాలా దినోత్సవం పాటించాలని ప్రపంచ దేశాలను కోరడం జరిగింది. "ఐ యామ్ మలాలా" అనే పేరుతో తన ఆత్మకథను పుస్తకరూపంలోకి తెచ్చి ప్రపంచ మానవాళికా ప్రేరణగా నిలిచింది. ప్రాణాంతక దాడికి భయపడకుండా బాలికల విద్య హక్కు కోసం గళం విప్పి నిప్పులు చెరిగిన మలాలా కోట్ల మంది చిన్నారులకు ఆరాధ్య దైవంగా, స్ఫూర్తినిచ్చే అసాధారణ చిన్నారిగా నిలిచింది. అమ్మాయిలు చదువుకొని, ఎదిగి, సమాజంలో నాయకురాళ్లుగా నిలవాలని మలాలా జీవితం మార్గనిర్దేశనం చేస్తున్నది. సవాళ్లను, పేదరికాన్ని ఎదిరిస్తూ బాలికలు చదువుకోవాలని మలాలా ధైర్యంగా పిలుపును ఇస్తున్నది. బాలికలు, మహిళలను రెండవ శ్రేణి వ్యక్తులుగా చూడడం తగదని పురుషాధిక్య సమాజాన్ని మేల్కొలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్న మలాలా మనందరికీ ఆదర్శప్రాయురాలిగా నిలుస్తున్నది. పుస్తకం, కలం మాత్రమే శక్తివంతమైన ఆయుధాలని పిలుపును ఇవ్వడం, కత్తి, కలంతో పాటు స్త్రీ శక్తి కూడా అత్యంత బలవంతమైనవే అని గళం విప్పిన మలాలా ప్రభావం నేడు ప్రపంచ బాలికలకు దారి దీపంగా మారింది. మలాలా జీవిత కథ స్ఫూర్తిదాయకం. బాలికల, యువతులకు సాధికారత కల్పించాలనే మలాలా సందేశం నిజం కావాలని, లింగ సమానత్వం సాధించడానికి మనందరం కృషి చేయాలి.

**డా : బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## లిక్కర్ స్కామ్ చూస్తే దేశం నివ్వెరపోయేలా ఉంది

**- బాక్సుల్లో డబ్బులు తరలించిన ఘనులు వారు**
**- సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి పయ్యావుల**



**అనంతపురం, జులై 11(నినాదం) :** లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ దర్యాప్తులో చాలా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. లిక్కర్ స్కామ్‌కు ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సులు డబ్బులు తరలించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు తెలిస్తే భారతదేశం నివ్వెరపోయే విధంగా ఉందన్నారు. శుక్రవారం జిల్లాలోని కనేకల్ మండల కేంద్రంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల విలేడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా మెయిల్స్ చేసిన ఉదయ భాస్కర్‌పై కేసులు పెట్టి తీరతామని స్పష్టం చేశారు. ఉదయ భాస్కర్ దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టారని మండిపడ్డారు. బంగారుపాళ్యంలో ట్రాక్టర్ లాక్కొచ్చి మరీ వైసీపీ చేసిన ట్రిక్స్ అన్నీ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెటకారం తగ్గించుకుంటే మంచిదని హితవుపలికారు. బుగ్గన నోటికి వచ్చినట్లు పార్టీలో అస్తిత్వం కోసం మాట్లాడు తున్నారని.. ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలన్నారు. దోమల విరీద యుద్ధం, గాల్లో యుద్ధం విరీరు చేశారని... అందుకే ప్రజలు కాల్చివాత పెట్టారని ఎద్దేవా చేశారు. దొంగ ఈ-మెయిల్స్ పంపిన వారిపై కేసు పెడతామని స్పష్టం చేశారు. జగన్ రోడ్డు విరీదకు వస్తే ఆయన కారు కింద తలకాయలు కానీ.. మామిడి కాయలు కానీ పగలాల్సిందే అంటూ దుయ్యబట్టారు. చిత్తూరులో మామిడికాయలు కొనొద్దని ఫ్యాక్టరీలకు చెప్పారని.. ట్రాక్టర్ల నుంచి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని... చివరికి డ్రోన్ కెమెరాలో దొరికి పోయారని విమర్శించారు. పెట్టు-బడులు పెట్టవద్దని చెప్పారని మండిపడ్డారు. మెయిల్స్ పెట్టి రాష్ట్ర ప్రభుత్వం పరువు తీసే విధంగా చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడిరచారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పయ్యావులతో పాటు- రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గడిచిన సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు మంత్రి, ఎమ్మెల్యే తెలియజేశారు

## జీఎస్టీ వసూళ్లలో రోల్ మాడల్‌గా ఉండాలి

**- పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి - అధికారులకు సీఎం చంద్రబాబు సూచన**



**అమరావతి, జులై 11(నినాదం) :** జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థమైన పన్ను వసూళ్ల ప్రక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవా లన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు- కానున్న జీఎస్టీ -ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.


HINDUJA HOUSING FINANCE

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com.
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015,

అనుబంధం-4 (రూల్ 8(1)) స్వాధీనత నోటీస్ (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, దిగువ తెలిపిన రుణగ్రహీత/లకు/ హామీదారు/ల/కు డిమాండ్ నోటీసును జారీ చేసినారు. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల తర్వాత రుణగ్రహీత(లు)/హామీదారు(లు) మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద వారికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని భౌతికముగా స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు/ హామీదారు/ల/కు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) పేరు | తేది నాటికి రావల్సిన బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ అమర్నాథ్ తన్నీరు, ...రుణగ్రహీత, 2. శ్రీమతి దేవి తన్నీరు, భర్త పోతు రాజు, ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: ఎడవల్లి గ్రామం, చిలకలూరిపేట మండలం, గుంటూరు, ఆం.ప్ర.,-522616. రుణ నెం. AP/VWD/VJDA/A000000378. | 29-04-2024, రూ.9,71,329 (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఒక్క వేల మూడు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) | 10-07-2025 Rs.11,89,054. | 09.07.2025 |
| | ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మండలం, యడవల్లి గ్రామం, యడవల్లి గ్రామ పంచాయతీ ఏరియా వద్ద ఉన్న ఆర్ఎస్ నెం. 244లోని 280 చ.గ.లు లేదా 239.12 చ.మీ.ల విస్తీర్ణము గల స్థలం మరియు అన్ని అనుభోగ హక్కులతో పాటు యావదాస్తి. సరిహద్దులుగా: తూర్పు: తన్నీరు అమర్‌నాథ్ ఆస్తి, దక్షిణం: బజార్, పశ్చిమం: తన్నీరు రాములు ఆస్తి, ఉత్తరం: బొప్పూడి రామనాథం ఆస్తి. | | | |
| 2 | 1. శ్రీ సాంబ శివ ప్రసాద్ కాయల, తండ్రి నాగేంద్రరావు, ...రుణగ్రహీత, 2. శ్రీమతి లతా కాయల, భర్త సాంబ శివ ప్రసాద్ ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: డోర్ నెం:3-85, కాయల లొంప, వేటపాలెం మెయిన్ సెంటర్, వేటపాలెం, చీరాల ఎస్.డి. బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్- 523187. రుణం నెం. AP/GNT/CHRL/A000000037. | 29-04-2024, రూ.15,42,638/- (రూపాయలు పదిహేను లక్షల నలభై రెండు వేల ఆరు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) | 10-07-2025 Rs. 19,23,004. | 10.07.2025 |
| | ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, ఎస్ఆర్ఓ చీరాల, వేటపాలెం మండలం, నాయనపల్లి గ్రామం, నాయనపల్లి గ్రామ పంచాయతీ ఏరియా, బ్లాక్ నెం.1, అస్సెస్‌మెంట్ నెం. 142, డోర్ నెం. 1-137, సర్వే నెం. 120లో ఉన్న 130 చ.గ.లు లేదా 108.69 చ.మీ.ల విస్తీరణములో నిర్మిస్తున్న మొదటి అంతస్తు కలిగి ఉన్న ఆర్‌సిసి భవనము 432 చ.అ.ల నిర్మాణముతో గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన 832 చ.అ.ల ఆర్‌సిసి భవనము మరియు భూమి మరియు అన్ని అనుభోగ హక్కులతో యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఆస్తి కరణం కోటయ్యకు చెందిన ఆస్తి జాయింట్ పాసేజ్, పశ్చిమం: ఆస్తి అందే గీత మల్లికకు చెందినది, ఉత్తరం: ఆస్తి కొటికలపూడి లక్ష్మీ నారాయణకు చెందినది, దక్షిణం: ఆస్తి కాయలలతకు చెందినది. | | | |
| 3 | 1. శ్రీ స్వామి మణికంత గంధం, ...రుణగ్రహీత, 2. శ్రీ శివాజీ గంధం, తండ్రి సత్యనారాయణ, ...సహ రుణగ్రహీత. ఇరువురి నివాసం: డి.నం:8-178-1డి, హనుమాన్ నగర్, రామవరప్పాడు, విజయవాడ, కృష్ణ జిల్లా, ఆం.ప్ర.-521108. రుణం నెం. AP/VWD/BENZ/A000000477 & AP/VWD/VJDA/A000000209. | 08.01.2024, రూ.16,03,990/- (రూపాయలు పదహారు లక్షల మూడు వేల తొమ్మిది వందల తొంభై మాత్రమే) | 23-06-2025 Rs. 15,18,263. | 07.07.2025 |
| | ఆస్తి వివరణ: ఎస్ఆర్ఓ గుణదల పరిధిలోని కృష్ణా జిల్లా, విజయవాడ, రామవరప్పాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆర్ఎస్ నెం 93/2లోని అస్సెస్‌మెంట్ నెం. 6241, డోర్ నెం. 12-217/ఎఫ్ఎఫ్-2 గల మొత్తం 193.6 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో 27.65 చ.గ.ల భూమి అవిభాజ్య వాటాతో పాటు "ఫణీంద్ర రెసిడెన్సీ"గా పిలువబడే భవనములోని మొదటి అంతస్తులో 850 చ.అ.ల విస్తీర్ణంలో ఉన్న ఫ్లాట్ నెం. 2 యావదాస్తి. సరిహద్దులు: సైట్ సరిహద్దులు: తూర్పు: రోడ్డు పశ్చిమం: ఆస్తి జి. రాఘవ రెడ్డి మరియు ఇతరులకు చెందినది, ఉత్తరం: టి. తాయారుకు చెందిన ఆస్తి, దక్షిణం: ఆస్తి కె. పద్మావతికి చెందినది0 ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: కె. పద్మావతికి చెందిన ఆస్తి, పశ్చిమం: ఫ్లాట్ నం. 01, ఉత్తరం: టి. తాయారుకు చెందిన ఆస్తి. | | | |

ప్రదేశం: విజయవాడ, తేది: 12-07-2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

**- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు**
**- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం పవన్**



**హైదరాబాద్, జులై 11(నినాదం) :** విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ వివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏవిరీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందిని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరింత ఉన్నతంగా తిరుమల శ్రీవారి సేవ

**- గ్రూప్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ**
**టిటిడి ఇవో శ్యామలరావు వెల్లడి**



**తిరుమల, జులై 11(నినాదం) :** సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని టిటిడి ఇవో శ్యామలరావు అన్నారు. శ్రీవారి సేవ స్వచ్ఛంద వ్యవస్థలో తీసుకురానున్న సంస్కరణలపై తితిదే ఈవో శ్యామలరావు సమీక్ష నిర్వహించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అధికారులతో సమావేశమయ్యారు. త్వరలో ప్రారంభించనున్న ప్రొఫెషనల్, ఎన్ఆర్ఐ, గ్రూప్ సూపర్‌వైజర్ సేవల కార్యాచరణ పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ఐఐఎం అహ్మదాబాద్ బృందంతో గ్రూప్ సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఈవో ఆదేశించారు. గ్రూప్ సూపర్‌వైజర్ల కోసం రూపొందించిన అప్లికేషన్‌ను ఐటీ- విభాగం అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎన్ఆర్ఐ సేవ, ప్రొఫెషనల్ సేవలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, ఎన్ఆర్ఐ సేవలను విస్తరించేందుకు ఏపీ ఎన్ఆర్‌టీ- సంస్థతో సంప్రదింపులు జరపాలని అధికారులను ఈవో ఆదేశించారు. మరోవైపు తిరుమలలో భద్రతా ప్రణాళికలపైనా ఈవో సమీక్ష నిర్వహించారు. భక్తుల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎల్అండ్‌టీ- సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. భద్రతా వ్యవస్థను మరింత ఆధునికీకరించడంపై ఎల్అండ్‌టీ- ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మరో 40 ఏళ్లకు సరిపడా ప్రణాళికలు రూపొందించాలని వారికి ఈవో సూచించారు.

## సోషల్ మీడియా పోస్టులపై కన్ను

**- తప్పుడు పోస్టులకు శిక్షలు తప్పవు**
**- గంజాయితో పట్టుబడితే సంక్షేమం రద్దు**
**- హోంమంత్రి అనిత హెచ్చరిక**



**అనకాపల్లి, జులై 11(నినాదం) :** సోషల్ విరీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరుల్కె పారేదని హోంమంత్రి అనిత ఆరోపించారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చుదామని దిశానిర్దేశర చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని సూచించారు. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. శుక్రవారం నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమ ప్రభుత్వం లో ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ స్కూల్‌లో మాత్రమే పేరెంట్ టీచర్స్ విరీటింగ్స్ జరిగేవని వెల్లడిరచారు. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పేరెంట్ టీచర్స్ విరీటింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్‌లో సన్నబియ్యం ఉపయోగిస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. విద్యని తమ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని చెప్పుకొచ్చారు. ఆ చదువే తనకు రాజకీయాల్లో పెట్టు-బడి అయిందని వెల్లడిరచారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నామని హోం మంత్రి అనిత ఉద్ఘాటించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. పాడేరులో హోంమంత్రికి ఎన్డీఏ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. పాడేరులో శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించికొని, ప్రత్యేక పూజులు చేశారు. ఆలయ మర్యాదలతో అధికారులు హోం మంత్రికి స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనితకు అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అధికారులు అందజేశారు.

# అత్యధిక జనాభా మనకో అసెట్

**- మానవ వనరులను వినియోగించుకోవాలి**
**- జనాభా దినోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**



**అమరావతి, జులై 11(నినాదం) :** జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు .. మొదటి సారి ఆంధ్రప్రదేశ్ లో జనాభా దినోత్సవం ఫోకస్ తో జరుగుతోంది.. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని గురజాడ అప్పారావు చెప్పారు. దేశమంటే మనుషులు.. కష్టాలు.. సమస్యలు.. పరిష్కారం అన్నీ ఉంటాయి.. గురజాడ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి.. ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అని నేనే చట్టం తీసుకొచ్చా.. కానీ, ఒక్కోసారి పాలసీలు మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. ఇప్పుడు జనాభా భారం కాదు.. జనమే ఆస్తి అని చంద్రబాబు అన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ- చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు- 2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటు-ంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు- 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలని సీఎం అన్నారు. జనాభా తక్కువుంటే అవసరాల నిమిత్తం ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్తారు.. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు ఉంటాయి.. జనాభా పెరిగితే పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి, అవకాశాలు ఉంటాయి అన్నారు సీఎం చంద్రబాబు.. ఇక, నేనెప్పుడూ మహిళా పక్షపాతిని.. ఆస్తిలో మహిళలకి సమానహక్కు కలిపించి ఎన్టీఆర్ మహిళల పక్షాన నిలబడ్డారు.. జనాభా నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తామని వెల్లడించారు.. అయితే, మితి మీరిన నియంత్రణ చర్యలు వల్ల చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి 15 వేలు ఇస్తున్నాం అన్నారు.. జనాభా పెరుగుదల కోసం అందరు కృషి చేయాలి.. చైనా జనాభా నియంత్రణ వలన చాలా నష్ట పోయింది.. జనాభా పెరుగుదల కోసం అందరం మాట్లాడాలని సూచించారు. దక్షిణ భారత దేశంలో నియోజక వర్గాల సీట్లు- తగ్గుతాయని ఆందోళన చెందుతున్నాయి.. దానికి కారణం జనాభా నియంత్రణ చర్యలు... ఉమ్మడి కుటు-ంబాలను ప్రోత్సహించే పథకాలు అమలు చేయాలన్నారు సీఎం చంద్రబాబు.. నా తల్లి పొయ్యి మీద అన్నం వండి ఇబ్బంది పడింది.. అందుకే నా ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాను.. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు.. శక్తి సామర్థ్యాల్లో మహిళలలు తక్కువ కాదు.. జనాభాలో 50 శాతం మహిళలు ఉన్నారు.. మహిళలకు గతంలో కూలీ తక్కువగా ఇచ్చే వారు.. ఆర్టీసీ బస్సులో కండక్టర్లు గా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాను అని గుర్తుచేశారు.. ఒకప్పుడు జనాభా నియంత్రణ అన్నాం.. కానీ ఇప్పుడు జనాభా నిర్వహణ అంటు-న్నాం.. తిరిగి ఉమ్మడి కుటుంబాలు రావాలి.. దాని కోసం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. పెద్ద కుటు-ంబాలను ప్రోత్సహించే విధంగా పథకాలు తీసుకువస్తాం.. పాపులేషనే మనకు ఒక పెద్ద ఆస్తి.. జనాభానే మనకు అతి పెద్ద పెట్టు-బడి.. ఇప్పుడు చాలా దేశాల్లో వయసు మళ్లిన వారే అధికంగా ఉన్నారు.. ఇప్పటి నుంచి భావి తరాల భవిష్యత్ కోసం జనాభా నిర్వహణ కోసం అందరు సహకరించాలి.. మొన్నటి వరకు ఫ్యామిలీ ఎ÷-లానింగ్ కోసం పని చేశాం.. ఇక పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

**- కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్**

**తిరుమల, జులై 11(నినాదం) :** టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష ద్కెవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల విరీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప న్కెవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# కాకినాడ రంగరాయ కాలేజీలో దారుణం

**- విద్యార్థినులకు ల్యాబ్ ఉద్యోగుల లైంగిక వేధింపులు**
**- ఫిర్యాదులపై కఠిన చర్యలకు చంద్రబాబు ఆదేశం**

**అమరావతి, జులై 11(నినాదం) :** కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటన కలకలం రేపింది.. బయో కెమిస్ట్రీ ల్యాబ్ అటెండెంట్ కళ్యాణ్ చక్రవర్తి, మైక్రో బయాలజీ టెక్నీషియన్ జిమ్మీ రాజు, బయో కెమిస్ట్రీ ఎల్ టీ గోపాలకృష్ణ, పాథాలజీ ఎల్‌టీ ప్రసాద్ తమ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. మెయిల్ ద్వారా ఒకేసారి 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. అయితే, ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను నివేదిక కోరారు.. దీంతో, సీఎంకు నివేదిక అందించారు వైద్యఆరోగ్య శాఖ అధికారులు. దీనిపై స్పందించిన సీఎం.. మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో ల్యాబ్ అటెండెంట్‌గా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి అనే ఉద్యోగిపై ఈనెల 9వ తేదీన విద్యార్థినిలు ఫిర్యాదు చేశారు.. ఘటనను సీరియస్ గా తీసుకుని.. దీనిపై అదే రోజు కమిటీ- నియమించి విచారణ చేపట్టారు అధికారులు.. నిన్న రాత్రి వరకు విద్యార్థినులతో మాట్లాడి నివేదిక సిద్ధం చేసింది విచారణ కమిటీ చక్రవర్తితో పాటు- మరో ముగ్గురు కూడా వైద్య విద్యార్థినులను వేధించినటు విచారణలో వెల్లడైంది.. నివేదిక ఆధారంగా లైంగిక వేధింపులకు పాల్పడిన సిబ్బందిపై చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.. నిందితులపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నారు అధికారులు..

# వైద్య కళాశాల విద్యార్థినులకు వేధింపులు

**- బాధ్యులైన ఉద్యోగుల సస్పెన్షన్..**
**- క్రిమినల్ కేసులు నమోదు: కలెక్టర్ వెల్లడి**

**కాకినాడ, జులై 11(నినాదం) :** రంగరాయ వైద్య కళాశాలలో వైద్య కళాశాల విద్యార్థినులకు వేధింపుల కేసులో తోణ చర్యలకు దిగారు. బాధ్యులైన ఉద్యోగుల సస్పెన్షన్..వేటుపడింది. వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేశారు. రంగరాయ విద్యార్థినులకు లైంగిక వేధింపుల ఘటనలో బాధ్యులను సస్పెండ్ చేశామని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తెలిపారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టామన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌తో కలిసి కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్‌కు ఓ విద్యార్థిని నుంచి మెయిల్ వచ్చింది. నలుగురు వేధిస్తున్నారని 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. బయోకెమిస్ట్రీ ల్యాబ్‌లో ఉన్న కళ్యాణ్ చక్రవర్తిపై ఎక్కువ ఫిర్యాదులు అందాయి. వాట్సప్‌లో అసభ్య మెసేజ్‌లు, వ్యాఖ్యలు చేస్తున్నట్లు గుర్తించాం. కొంతమంది విద్యార్థులతో మాట్లాడి నప్పుడు కళ్యాణ్ చక్రవర్తితో పాటు జమ్మిరాజు, గోపాలకృష్ణ, ప్రసాద్ పేర్లు కూడా వచ్చాయి. వారిపైనా చర్యలు తీసుకున్నాం. వారిని సస్పెండ్ చేసిన అనంతరం విచారణ చేపట్టాం. కళాశాలలో గతంలో ఇలాంటివి జరిగాయా? అనే కోణంలో విచారించాం. వేధింపులపై మెయిల్ పంపిన విద్యార్థినిని అభినందిస్తున్నాంఅని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై శుక్రవారం ఉదయం నుంచి మూడు ఫిర్యాదులు అందాయని ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. వన్‌టౌన్ పీఎస్‌లో 2, టూటౌన్‌లో ఒక ఫిర్యాదు వచ్చిందన్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టినట్లు- తెలిపారు.

## టోల్ ప్లాజా వద్ద లారీ బీభత్సం : తప్పిన ప్రమాద ముప్పు

**అనకాపల్లి, జులై 11(నినాదం) :** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం కాగిత టోల్ ప్లాజా వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. విశాఖ నుంచి కాకినాడ వైపునకు వెళ్తున్న లారీ.. కాగిత టోల్‌ప్లాజా వద్దకు రాగానే అదుపుతప్పి మొదటి కౌంటర్ నుంచి రెండో కౌంటర్‌కు దూసుకెళ్లింది. ఆ సమయంలో రెండో కౌంటర్ వద్ద ఆగి ఉన్న మరో వ్యాన్‌నూ ఢీకొట్టింది. అప్రమత్తమైన సిబ్బంది అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు అక్కడ ఏర్పాటు- చేసిన సీసీ కెమెరాలో నమోదు అయ్యాయి.

## ప్రజల్లో చైతన్యం తేవడంలో మీడియాకీలకం

**- యోగాంధ్ర విజయవంతం నేపథ్యంలో కలెక్టర్**

**విజయవాడ, జులై 11(నినాదం) :** రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్ వే అయిన విజయవాడను సిటీ- ఆఫ్ విక్టరీగా తీర్చిదిద్దేందుకు, ఎన్‌టీఆర్ జిల్లా సమగ్రాభివృద్ధిలో మీడియా పాత్ర కీలకమని, యోగాంధ్ర వంటి వివిధ అంశాలపై ప్రజల్లో చైతన్యం తేవడంలో మీడియా చేస్తున్న కృషి అనిర్వచనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మిశ అన్నారు. యోగాంధ్ర విజయవంతం నేపథ్యంలో శుక్రవారం నగరంలోని గురునానక్ కాలనీ శుభలగ్నం వేదికలో జరిగిన మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య ఆంధ్ర.. స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన యోగాంధ్ర విజయవంతానికి మీడియా విశేష కృషిచేసిందని.. వైబ్రెంట్ విజయవాడతో పాటు- జిల్లా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించేందుకు ఇదేవిధమైన చేయూత నందించాలని పేర్కొన్నారు. మీడియా వార్తలు, కథనాలతో ప్రజల్లో యోగా ఔన్నత్యంపై మంచి అవగాహన ఏర్పడిందని, యోగాంధ్ర కార్యక్రమ రూపకల్పన ఉద్దేశాలు, లక్ష్యాలు ప్రజలకు చేరువచేసేందుకు దోహదం చేశాయన్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అపార అవకాశాలున్న నేపథ్యంలో కొత్త టూరిజం సర్క్యూట్లపై దృష్టిపెడుతున్నామని, -టె-ంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధికి దార్శనిక ప్రణాళికలు రూపొందించామని వివరించారు. మూలపాడు బటర్‌లపై పార్క్- జీవవైవిధ్య పార్కు, బుద్ధిస్ట్ సర్క్యూట్, కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ తదితరాలకు కృషిచేస్తున్నట్లు- వివరించారు. ఎ÷-లోటింగ్ యోగా, త్రికోణ ఆసనాల్లో ప్రపంచ రికార్డులు సాధించిన టీ-మ్ ఎన్‌టీ-ఆర్ సారథి, కలెక్టర్ డా. జి.లక్ష్మీశను జర్నలిస్టులు సత్కరించారు. కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డీపీఆర్‌వో ఎస్.మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, పబ్లిసిటీ- సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్, వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమలక్ష్యం

**జూలై 15 నాటికి ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేసి నివేదిక అందించాలి**

**100 శాతం విద్యార్థులకు ఆధార్ నెంబర్ జనరేట్ అయ్యేలా చూడాలి**

**విద్యాశాఖపై సమీక్షించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, జూలై11(నినాదం):** ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా విద్యాశాఖ పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ, ఎఫ్.ఆర్.ఎస్. అమలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులు, ఎఫ్.ఎల్.ఎన్. పురోగతి తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యాశాఖపై ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, మౌళిక సదుపాయాల కల్పన, హెచ్ఆర్ పై పెట్టే ఖర్చుకు తగిన ఫలితం సాధించేలా పని చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన పిల్లలకు మంచి విద్యా ప్రమాణాలు అందాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పంపిణీ చేసిన ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల వివరాలను ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై 15 నాటికి ప్రతి విద్యార్థికి రెండవ జత దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి చేసి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పాఠశాలల తనిఖీ సమయంలో విద్యార్థులు యూనిఫామ్ వేసుకోని పక్షంలో చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలలో కొత్తగా చేరిన పిల్లలకు అవసరమైన వర్క్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండలాల వారీగా ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల ఇండెంట్, ఇప్పటి వరకు మనం చేసిన పంపిణీ వివరాలు స్పష్టంగా నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో చేపట్టిన ఎన్రోల్ మెంట్, మౌళిక వసతుల కల్పన వివరాలు యూ.డి.ఐ.ఎస్.ఈ. లో మండల విద్యా శాఖ అధికారులు అప్ డేట్ చేయాలని అన్నారు. మండలాల వారీగా విద్యార్థులకు అవసరమైన బర్త్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు అప్ డేట్ యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు సి.ఎస్.సి. ద్వారా క్యాంపు పెట్టాలని అన్నారు. జూలై 18 నుంచి మండల స్థాయిలో ఆధార్ అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలని, ముందుగానే ఈ క్యాంపుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి, ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆధార్ కార్డు అప్ డేట్ అయ్యేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు ఆధార్ అప్ డేట్ చేసిన తర్వాత 100 శాతం అపార్ జనరేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో 71 శాతం ఎఫ్.ఆర్.ఎస్. (ఫేస్ రికగ్నిషన్ సిస్టం) ద్వారా ఉపాధ్యాయుల, విద్యార్థుల నమోదు జరుగుతుందని అన్నారు. జీరో ఎఫ్ఆర్ఎస్, లో అటెండెన్స్ ఉన్న పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జిల్లా వ్యాప్తంగా కనీసం 95 శాతం ఎఫ్.ఆర్.ఎస్. విద్యార్థుల హాజరు శాతం ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు పాఠశాలలకు 3 రోజులు రాని పక్షంలో పాఠశాల నుంచి ఫాలో అప్ చేయాలని అన్నారు. హెడ్ మాస్టర్ ప్రత్యేక చొరవ కారణంగా రాబోయే 7 రోజులలో ఎఫ్.ఆర్.ఎస్. గణనీయంగా పెరగాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన మౌళిక వసతుల కల్పన పెండింగ్ పనులపై రిపోర్ట్ అందించాలని అన్నారు. పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి పనులు పూర్తయినట్లు హెడ్ మాస్టర్, ఎస్.ఎం.సి. చైర్మన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంతకాలు పెడితేనే పూర్తి స్థాయిలో చెల్లింపులు జరుగుతాయని అన్నారు. పాఠశాలలో పెండింగ్ ఉన్న మైనర్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మనం పెట్టే డబ్బులు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా హెడ్ మాస్టర్ పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలని అన్నారు. మన ఊరు మన బడి లో పెండింగ్ ఉన్న పెద్ద పనులు వివరాలతో రిపోర్ట్ అందించాలని అన్నారు.

ప్రతి విద్యార్థికి విద్యా ప్రమాణాలు పెంచడమే అంతిమ లక్ష్యంగా పని చేయాలని అన్నారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తన పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ అవసరమైన ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు. ప్రతి నెల కాంప్లెక్స్ పరిధిలో విద్యా ప్రమాణాలు మెరుగుదలపై సమీక్షలు జరగాలని, దీనికి ప్రత్యేకంగా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. పిల్లలు వర్క్ బుక్ ఉపయో గిస్తున్నారా లేదు చూడాలని అన్నారు. పిల్లలకు తెలుగు, ఆంగ్లం చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం రావాలని, అదే విధంగా బేసిక్ మ్యాథ్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే మూడు నెలల పాటు యుద్ధ ప్రాతిపదికన 3వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు పదాలు చదవడం స్కిల్ పెంచడంపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఎఫ్.ఎల్.ఎన్. క్రింద ఖమ్మం జిల్లాలో పాఠశాలల్లో విజయవంతంగా అమలు చేసి బెస్ట్ ప్రాక్టీసెస్ డాక్యుమెంట్ చేస్తూ డిసెంబర్ నాటికి బుక్ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి భవిత సెంటర్ లో అవసరమైన కనీస వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ , సీఎంఓ రాజశేఖర్, ఈఈ ఆర్ అండ్ బీ ఎం. పవార్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పద్ధతుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

**పోలీస్ స్టేషన్ రైటర్స్ శిక్షణ కార్యక్రమంలో సీపీ సాయి చైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 11 (నినాదం) :** ప్రస్తుత కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన పద్ధతులను ఉపయోగిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్నటువంటి నేరాల నియంత్రణకు కేసులలో కొత్తదనం తీసుకువచ్చి కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. శుక్రవారం నిజామాబాదు పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాలులో పోలీస్ స్టేషన్ రైటర్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో గల కేసుల యొక్క పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్.ఐ.ఆర్ నుండి చార్జ్ షీట్ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు అనగాఎఫ్.ఐ.ఆర్ , పంచనామా , నేరస్తుల ఒప్పుకోలు పంచనామ స్టేట్మెంట్ రికార్డు చేయు విధానము గోప్యత పాటించాలని తెలిపారు. పాత కేసుల యొక్క విచారణలో ఉన్నటువంటి విషయాలు తెలియపరచి చార్జ్ షీట్ రిపోర్టు కోర్టులలో సమర్పించే వరకు ఫారెన్సిక్ సైన్స్ ను వాడుకునే విధివిధానాలను, కోర్టులో వేసే చార్జ్ షీట్ తయారుచేసి విధివిధానాలను కూడా తెలియజేశారు. ఈ శిక్షణ మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తదుపరి స్టేషన్ రైట్స్ సంబంధిత పోలీస్ స్టేషన్లో వెళ్లిన తర్వాత తమ సిబ్బందికి సంబంధిత అధికారికి శిక్షణ కాలంలో నేర్చుకుంది సవివరంగా వివరించాలన్నారు. ఈ శిక్షణ లో నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్) బస్వా రెడ్డి, ట్రైనింగ్ సి టి సి ఎ సి పి మస్తాన్ అలీ, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు రూపం బోనాలు

**అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 11 (నినాదం) :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా సమాజంలో సౌభాగ్యం, శాంతి, సమృద్ధిని కలగజేయాలనే భావనతో గ్రామదేవతకు బోనాలు చెల్లించడం ఆనవాయితీగా వస్తుందని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. శుక్రవారం నగరంలోని వినాయక్ నగర్‌లో లక్ష్మి సిల్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాలక్ష్మి అమ్మ వారి బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆశడమాసంలో ప్రజలందరు భక్తి శ్రద్దలతో బోనం చేసి అమ్మవారిని కోలిస్తే స్వయంగా అమ్మవారే తమ ఇంటికి వస్తుందని భక్తులందరు నమ్మకంగా భావిస్తారని అన్నారు.అమ్మ దయతో సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని పూజించడం జరుగుతుందన్నారు.నగర ప్రజలందరు అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య లింగం, లక్ష్మి సిల్క్స్ షాపింగ్ మాల్ అధినేత శీతల్ , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ,పార్షి రాజు, అల్లాడి రాజు, భోగ గంగాధర్, ఆనంద్,శివునూరి భాస్కర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ సురేందర్



**ఖమ్మం,జులై 11(నినాదం):** ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డా. యం. సురేందర్ను ప్రభుత్వం నియమించింది. శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వారి వెంట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరకలేస్తున్న గోదావరి వరద

**ముంపు ప్రాంతాల వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు**



**మణుగూరు, జూలై 11 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో చిన్న రాయి గూడెం వద్ద గోదావరి ఉరకలు వేస్తుంది. గంట గంటకు ఉగ్రరూపం దాల్చూ ప్రమాద అంచులో ప్రవహిస్తున్న గోదావరి తీరు పై అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ఈరోజు సాయంత్రం నాలుగు గంటల వరకు వరద గోదావరి 36 అడుగులకు చేరుకున్నట్లు జల వనరుల శాఖ వెల్లడించింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉపనదులైన ప్రాణహిత మంజీరా, శబరి తాళి పేరు నదులు పొంగి పొరడంతో గోదావరి వరద ఉగ్రరూపం దాల్చింది. మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులు ఉండగా శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల వరకు 36 అడుగులకు చేరుకోవడంతో జిల్లా యంత్రాంగం అంతా అప్రమత్తమయ్యారు. మొదటి ప్రమాద హెచ్చరిక కు ఏడడుగులు క్రింది స్థాయిలో ప్రవహించడం, ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదలకు గోదావరి ఉప్పొంగటం అధికారులను కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. గోదావరి పరివాహక ముంపు ప్రాంతాల్లో ఉన్న గ్రామాలను రెవెన్యూ పోలీస్ అధికారులు గ్రామస్తులను అప్రమత్తం చేస్తూ హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి గంట గంటకు పెరుగుతుండడంతో పల్లపుప్రాంతాల్లో ఉండే గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. గోదావరిలో వరద ఉధృతి ఎక్కువగా ఉంది ప్రజలు ఎవరు నది పరివాహక ప్రాంతాలకు వెళ్ళకూడదని పోలీస్ హెచ్చరికలు జారీ చేశారు. నదిలోకి జాలర్లు చేపలకు వెళ్ళవద్దని హెచ్చరికలు కూడా జారీ చేశారు.

## ఊర పండుగకు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్‌కు ఆహ్వానం



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 11(నినాదం) :** ఈ నెల 13న నిజామాబాద్ నగరంలో నిర్వహించే ఊర పండుగకు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు సర్వసమాజ్ ఆధ్వర్యంలో పాల్గొనాలని కోరారు. సర్వ సమాజ్ ఆధ్వర్యంలో 58 కులసంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా ఊర పండుగ నిర్వహించడం జరుగుతుందని, గత 76 సంవత్సరాల క్రితం ప్లేగు వ్యాధి ప్రబలిన సమయంలో ప్లేగు వ్యాధి నుండి ప్రజలను కాపాడాలని అమ్మవార్లను పూజిస్తూ మొదలైన సంప్రదాయం ఊర పండుగగా (పెద్ద పండుగ) నిజామాబాద్ లో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఊర పండుగ లో భాగంగా నగరంలో 12 చోట్ల ఏర్పాటు చేసిన గూడులలో కొండలరాయుడు, భోగం సాని ,సమ్మక్క సారలమ్మ, ఐదు చేతుల పోచమ్మ, మత్తడి పోచమ్మ ,మహాలక్ష్మి అమ్మవారు,పోచమ్మ, పెద్దమ్మ పెద్దపులి, పవుడాలమ్మ తదితర విగ్రహాలను నగరంలోని అన్నిచోట్ల ఊరేగించి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించే ఊర పండుగకు రావాలని సర్వ సమాజ్ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ని ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ బలమూరు వెంకట్ మాట్లాడుతూ నిజామాబాద్ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలుచుకునే 12 దేవతామూర్తులలో కొండల రాయుడు మా పూర్వీకుడేనని కొండల రాయుడుని ఇప్పటికి మా వంశస్థులు ఆరాధ్య దైవంగా కొలుచుకుంటారని ఆయన పేర్కొన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలని ప్రజలందరినీ ఆయురారోగ్యాలతో పసిడి పంటలతో విలసిల్లేలా చూడాలని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఊర పండుగకు తప్పకుండా వస్తానని బల్మూరి వెంకట్ సర్వ సమాజ కమిటీ సభ్యులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి గంగాధర్, బంటు రాజేశ్వర్, రామడుగు బాలకిషన్, సకినాల ప్రవీణ్, ఆదే ప్రవీణ్ తదితరులున్నారు.

## పిల్లల వైద్యునిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 11 (నినాదం):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పిల్లల వైద్యుడు మద్యం సేవించి చికిత్స అందించాడని ఆరోపిస్తూ బాధితురాలు శుక్రవారం 1వ టౌన్ పోలీసులకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారికి ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని అసద్ బాబా నగర్ రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్న గైక్వాడ్ అర్చన తన బిడ్డ జ్వరంతో వాంతులు, విరేచనలు చేసుకుంటుండడంతో ఖలీల్ వాడి లో ఉన్న సాయి ప్రసాద్ పిల్లల ఆసుపత్రి కి ఈ నెల 9న బుధవారం రాత్రి తీసుకువచ్చినట్లు తెలిపారు. అస్పత్రికి వచ్చిన పిల్లల వైద్యుడు డా.గోపాల్ సాయి ప్రసాద్ వద్ద మద్యం వాసన రావడంతో తాగి వైద్యం చేయచ్చా అని వైద్యుని ప్రశ్నించడంతో తమ పై అగ్రహం వ్యక్తం చేస్తూ కులం పేరుతో దూషిస్తూ ఆసుపత్రి సిబ్బందితో బయటకు నెట్టి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను తమ అపార్ట్ మెంట్ లో నివసించే జిల్లా మాదిగ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు త్రిపికా మహేశ్వరి కి తెలుపగా ఆమె వైద్యున్ని వివరణ అడుగగా నీవేవరు నన్ను ప్రశ్నించేదంటూ కులం పేరు తో ఆసుపత్రిలలోకి వచ్చి దౌర్జన్యాలు చేస్తున్నారా అంటూ ఆవేశంతో ఊగిపోయాడన్నారు. తాము సదరు పిల్లల వైద్యునిపై డయాల్ 100 కు ఫోన్ చేయగా పోలీసులు వచ్చి డాక్టర్ కు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. గురువారం ఉదయం నగరంలోని ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్లో సదరు వైద్యుని పై కులం పేరుతో దూషించాడని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశామన్నారు. తమకు న్యాయం జరిపి వైద్యునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తప్పతాగి వైద్యం చేస్తున్న పిల్లల వైద్యుని పై చర్యలు తీసుకోవాలని బాధితురాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీకి ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయమై 1వ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతిని వివరణ కోరగా వైద్యుని పై పిర్యాదు అందిందని విచారణ చేపడుతున్నామని తెలిపారు.

## అరులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు



**ఖమ్మం,జులై 11(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఉచిత ఇందిరమ్మ ఇళ్లను ప్రతి పేదవాడికి అందేలా కృషి చేయాలని రఘునాధపాలెం సొసైటీ చైర్మన్ తాత రఘురాం అన్నారు. శుక్రవారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం గ్రామంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గురు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండలంలోని నిరుపేదలను గుర్తించి వారి వారి నివాసాలకు స్వయంగా అధికారులే వెళ్లి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పాత్రను అందించాలని మంత్రి ఆదించారని ఆయనకు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ,ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెంటల ప్రసాద్ గ్రామ శాఖా అధ్యక్షులు బోయినా వెంకట నర్సయ్య గ్రామ కాంగ్రెస్ నాయకుల పందుల ఉపేందర్ చల్లలక్ష్మయ్య బధవత్ ఛందర్ తమ్మీ శెట్టి నరసింహారావు నరేందర్ బో డా సురేష్ నాగేశ్వరరావు సాయి సుమంత్ కిరణ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పీఏపై చర్యలు తీసుకోరా?

**మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎమ్మెస్పీ) జిల్లా అధ్యక్షుడు సరికేల పోశెట్టి**



**నిజామాబాద్ ప్రతినిధి,జులై 11 (నినాదం):** ప్రజా ప్రతినిధులకు పర్సనల్ అసిస్టెంట్ గా ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉండకూడదని 2016 సెప్టెంబర్ 7న విద్యార్థుల హక్కులను కాలరస్తుందని , విద్యా హక్కు చట్టానికి విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించినా దానికి విరుద్ధంగా ధర్పల్లి మండలంలోని మైలారం గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ గా ఉన్న గడ్డం శ్రీనివాస్ రెడ్డి పీఏగా వ్యవహరిస్తున్నా చర్యలు తీసుకోవడం లేదనిమహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్పీ) జిల్లా అధ్యక్షుడు సరికేల పోశెట్టి అన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో సరికేల పోశెట్టి విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ సార్... ఎమ్మెల్యే పిఏ పై చర్యలు తీసుకోరా...? అని, సుప్రీంకోర్టు ఇచ్చిన నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి, విద్యార్థులకు నాణ్యమైన సక్రమమైన విద్యని అందించేలా చూడాలని కోరారు. భారత రాజ్యాంగంలో ఉన్న నియమ నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పు నియమ నిబంధనలను ఒక్కో అధికారికి ఒక్కోరకంగా ఉంటుందా...? అందరూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ నియమ నిబంధనల ప్రకారం, సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కచ్చితంగా అందరూ కట్టుబాట్ల తోనే ముందుకు వెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే ఓ ఎమ్మెల్యేని ఎన్నుకోవడం జరిగిందని, కానీ ఇక్కడ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని నియమ నిబంధనలను , సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బేకతారు చేస్తూ ఓ ఉపాధ్యాయుడు వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. పాఠశాలకు వెళ్లకుండా సెలవులు పెడుతూ ప్రజా ప్రతినిధి వద్ద పిఏ గా వ్యవహరిస్తున్నారని పలు దినపత్రికలలో కథనాలు రావడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఆ విషయాలను పరిగణలోకి తీసుకొని విద్యార్థులకు సరైన సక్రమమైన విద్య అందించే విధంగా ఆ ఉపాధ్యాయుడు పైన కలెక్టర్ చర్యలు తీసుకుని, ఆ ఉపాధ్యాయుడు పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏంఎస్పీ పట్టణ అధ్యక్షులు శీలంయాదగిరి మాదిగ, కాందేశి నవీన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో వనమహోత్సవ సంబరాలు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 11 (నినాదం) :** నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లోని నారాయణ పాఠశాలలో పేరెంట్స్ డే, వనమహోత్సవ సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆకుపచ్చని దుస్తులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏజీఎం శివాజిపాటిల్ మాట్లాడుతూ వృక్షో రక్షత రక్షిత: అనే నినాదాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. భవిష్యత్ తరాలకు చెట్లు ఎంతో అవసరమన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలనీ, చెట్లు లేకపోతే మానవ మనుగడ ప్రమాదం లో పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ గోపాల్ రెడ్డి, డీజీఎం రమణారెడ్డి, జడ్ సీవో అజిమా, ప్రిన్సిపాల్ చందన, వైస్ ప్రిన్సిపాల్ అక్షిత, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

**ఎంపీటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్**




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 11 (నినాదం) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో కోటగిరి శ్రీనివాస్ అధ్యక్షతన బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. 10వ తేదీన నా. హైదరాబాద్ లో జరిగే క్యాబినెట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్టంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు, ప్రజలు, వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాజకయపార్టీల కతీతంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తో పాటు, రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వి, యాద దేవిరవిందర్, సుప్ప ప్రకాష్, తమ్మన్నగారి సంగన్న, సిద్దగోని శ్రీనివాస్, వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్‌గా ఉషారాణి ప్రమాణ స్వీకారం



**వైరా, జూలై 11 (నినాదం):** వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో స్వయంభూ శ్రీ పార్వతి సమేతంగా రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు. వైరా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య సతీమణి శ్రీమతి దొడ్డ ఉషారాణి ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలక కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం దేవస్థానం ఈఓ ప్రమాణ స్వీకారం చేయించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. వైరా మండలం స్థానాల లక్ష్మీపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్గా శ్రీమతి దొడ్డ ఉషారాణి కి అభినందనలు తెలిపారు. ఈ యొక్క ఆలయం వైరా మండలంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం ఇక్కడ ప్రతి ఏటా తిరునాళ్లు జరుగుతాయి ఈ యొక్క అద్భుతమైన పుణ్యక్షేత్రానికి మరియు పాలకమండలి మొత్తం ఈరోజు ప్రమాణ స్వీకారం చేసినారు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ. ఈ ప్రాంతం నుంచి ఆనాడు మల్లు అనంత రాములు నాగర్ కర్నూల్ లో ఎంపీగా ఉన్న మల్లు అనంత రాములు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సొంత గ్రామాల్లో ఇలాంటి పుణ్యక్షేత్రం ఉండటం చాలా శుభ పరిణామం యొక్క నూతనంగా ఎన్నుకోబడ్డ పాలకమండలి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎక్కడా కూడా రాగద్వేషాలకు పోకుండా పరిపాలన అందించాలని మరొక్కసారి వారికి ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, బొర్రా రాజశేఖర్, వైరా ,కొణిజర్ల, ఏన్కూరు,జూలురుపాడు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణ, స్వర్ణ నరేంద్ర, మంగీలాల్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, దొడ్డ పుల్లయ్య, నూతి బాబు,మల్లు రామకృష్ణ, గణేష్, పెద్దప్రోలులక్ష్మయ్య , పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, నర్వనేని అశోక్, బిడికె రత్నం,శ్రీరామనేని తిరుపతిరావు నర్వనేని ఆశోకు, నర్వనేని గోపాలరావు, యన్నం వెంకట కోటిరెడ్డి, మట్టూరి వెంకటేశ్వరరావు, మట్టూరి నాగేశ్వరరావు, నాగనబోయన క్రిష్ణ, గద్దె మల్లికార్జునరావు, గోసు రాధాకృష్ణ షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు




**మహాదేవపూర్ జులై 11,(నినాదం):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు,మహాదేవపూర్ మండల బిజెపి అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చి స్విట్లు పంపిణిచేశారు,ఈ సందర్భంగా రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ బండి సంజయ్ సామాన్య కార్యకర్త నుండి జాతీయ స్థాయి నాయకుడిగా కేంద్ర మంత్రిగా ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు, కష్ట పడి పనిచేసి నిజాయితీ గా వుండే కార్యకర్తలకు బిజెపి పార్టీ లో గుర్తింపు ఉంటుందన్నారు. మహాదేవపూర్ తహసీల్దార్ ఏ రామారావు, ఆసుపత్రి సూపరింటెంట్ విద్యావతితో కలిసి ఆసుపత్రి లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు, ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. బిజెపి నాయకుడు కన్నీబోయిన ఐలయ్య సహకారం తో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరిత, ఉపాధ్యాయుడు మడక మధు ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కు భగవద్గీత పుస్తకాలను పంపిణిచేశారు, ఈ కార్యక్రమం లో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు సూరం మహేష్ రెడ్డి, బొల్లం కిషన్, నాయకులు సాగర్ల రవి, లింగంపల్లి వంశీ, బాలిరెడ్డి శ్రీనివాస్, శ్యామ్, రాంరెడ్డి, వెంకటేష్, సాయి, శ్రవణ్, సంపత్, రాకేష్, మనోజ్, రాజు, తదితరులు పాల్గొన్నారు,

## చదువుతో పాటు నాణ్యమైన బోజనం అందించాలే

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, జూలై 11(నినాదం):** ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామెరకుంటలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, గంగారం మోడల్ పాఠశాలలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. దామెరకుంట గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ సందర్భంగా పాఠశాలలో పరిశుభ్రత కరువైందని గుర్తించి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్ పరిశీలించి వంట కోసం తెచ్చిన కూరగాయలు పరిశుభ్రంగా లేకపోవడం, వంటగదిలో ఈగలు ఉండడం, వంటగది పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, ఆహార తయారీ ప్రదేశాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలగకూడదని, పాఠశాలలో పరిశుభ్రత, పారిశుద్ధ్య ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. తాను. మళ్ళీ తనిఖీకి వస్తానని మార్పు రాకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట గది, డైనింగ్ హాల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాని హెచ్చరించారు. వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు అనారోగ్య బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ , స్టోర్ రూమ్, డార్మెటరీలను పరిశీలించి విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల భవనం పెచ్చులు ఊడుతున్నాయని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో తరగతి గదులు సరిపోవడం లేదని ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా పాఠశాల వెనకాల నిరుపయోగంగా ఉన్న జూనియర్ కళాశాల భవనాన్ని పరిశీలించి మరమ్మతులు చేసి అందుబాటులోకి తేవాలని టి.ఎస్ ఈడబ్ల్యూఐడిసి ఈ.ఈ కి తక్షణమే ఫోన్ చేసి ఆదేశించారు. అనం తరం గంగారంలోని తెలంగాణ మాడల్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. పాఠశాల వెనుకాల గల హాస్టల్ భవనాన్ని పరిశీలించి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

### అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కు
## స్థలం కేటాయించాలని వినతి

**హుజూర్నగర్ పాలకీడు జులై 11 (నినాదం):** సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి నందు సర్వేనంబర్ 445 మరియు 99 నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణమునకు స్థలము కేటాయించవలసినదిగా ఎమ్మార్వో గారికి పాలకీడు మండల ఎంఆర్పిఎస్ పక్షాన వినతి పత్రం అందించడం జరిగినది అదే సమయంలో స్థల కేటాయింపు తో పాటు భవన నిర్మాణమునకు ప్రభుత్వం ద్వారా నిధుల సిఫారసు కు సహకరించవలసినదిగా వారిని వినతిపత్రంలో విన్నవించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ పాలకీడు మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ కోయించారు పోతుగంటి మధు మాదిగ పాలకీడు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మీసాల బాలయ్య మాదిగ మాతంగి ఏసురత్నం మాదిగ కొత్తపల్లి సుందరయ్య మాదిగ నిమ్మాది సుందరయ్య మాదిగ మాతంగి సోమయ్య మాదిగ నిమ్మాది కొండలు మాదిగ గుబ్బపల్లి సైదులు మాదిగ బరిగల విజయ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయాలి



**కమలాపూర్ జులై 11 (నినాదం ) :** మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు శుక్రవారం మండలంలోని కొత్తపల్లి, కన్నూరు, భీంపల్లి గ్రామపంచాయతీలలో గల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, శానిటేషన్ నిర్వహణ, నర్సరీలు, ప్లాంటేషన్స్, ఉపాధి హామీ పనులు,గ్రామపం చాయతీలు నిర్వహించవలసిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులందరు త్వరితగతిన ఇండ్లు పూర్తి చేసుకోవాలని, బేస్మెంట్ పూర్తి అయిన వెంటనే లక్ష , స్లాబ్ లెవల్ పూర్తయిన తర్వాత మరొలక్ష , స్లాబు వేసిన తర్వాత రెండు లక్షలు, ఇల్లు నిర్మాణం పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తారని తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు ఖచ్చితంగా గృహ పరిసరాలలో ఇంకుడు గుంత నిర్మించుకోని, మొక్కలు పెట్టుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులకు బేస్మెంట్ పూర్తి అయిన వెంటనే క్యాప్చర్ పూర్తి చేయాలని అదేవిధంగా లబ్ధిదారులందరూ కూడా త్వరితగతిన ఇల్లు నిర్మించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలో అన్ని వాడలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలకుండా ఉండటానికి డ్రైనేజీలలో తప్పనిసరిగా చెత్త తొలగించి, బ్లీచింగ్ చల్లించాలని, డ్రైనేజీ చివర ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. వారంలో ఒకరోజు తప్పనిసరిగా దోమల నివారణకు అన్ని వాడల్లో ఫాగింగ్ చేయాలన్నారు. నర్సరీలలో ఉన్న మొక్కలన్నింటిని రెండు రోజులలో పంపిణీ పూర్తి చేసి, రిజిస్టర్ లన్ని అప్డేట్ చేయాలని ఆదేశించారు. మండల సహాయ కార్యక్రమ అధికారి రమేష్, గ్రామపంచాయతి కార్యదర్శులు, శైలజ, రాజు, ఝాన్సీ, ఆయా గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది,ఉపాది హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నానో ఎరువులతో మెరుగైన దిగుబడి



**కోదాడ, అనంతగిరి,(నినాదం):** నానో ఎరువుల వినియోగంతో మెరుగైన దిగుబడి సాధించవచ్చని ఇఫ్కో డిస్టిక్ మేనేజర్ ఏ వెంకటేశు, కృషి విజ్ఞాన్ కేంద్రం గడ్డిపల్లి చెందిన శాస్త్రవేత్త కిరణ్, ఎం ఈ మార్క్ ఫైడ్ దేవేందర్ లు అన్నారు. అనంతగిరి మండలం పరిధిలోని ఖానాపురం పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలోవ్యవసాయ శాఖ ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యంలో నానో యూరియా, డీఏపీ వినియోగంపై శుక్రవారం మునగాల, హుజూర్నగర్ మేళ్లచెరువు, కోదాడ బ్రాంచ్ ల సెక్రటరీ లు, సిబ్బంది అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకే తికత పరిజ్ఞానంతో మొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నా రు. సత్వర ప్రయోజనం నానో యూరియా గురిం చి రైతులకు అవగాహన కల్పించాలి. నానో యూరి యా వాడకం పై రైతులకు అవగాహన కల్పించేం దుకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. నానోరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను యూ వివరిం చాలి. రైతు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి నానో యురియాను ఎలా ఉపయోగించాలి రైతులకు ప్రత్యక్షంగా చూపించాలని సూచించారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుంద అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల వ్యవసాయ అధికారి అందె సతీష్, పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు

**మహాదేవపూర్ జులై 11,(నినాదం ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల కు మరుగుదొడ్లు నిర్మాణం కోసం రు. 5 లక్షలు మంజూరు చేసిన రాష్ట్ర ఐ టీ, పరిశ్రమలు, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మహాదేవపూర్ మాజీ ఎంపీపీ బన్సోడ రాణి బాయి రామారావు కృతజ్ఞతలు తెలిపారు. మరుగుదొడ్లు సరిగా లేకపోవడతో పాఠశాలలోని బాలికలు ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టి కి తీసుకువెళ్లగా వేంటనే స్పందించి ఐదు లక్షలు మంజురు చేశారాని వారు తెలిపారు. విద్యార్థుల తరుపున మంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆమె ఒక ప్రకటనలో వివరించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాదేవపూర్ జులై 11(నినాదం):** మహాదేవపూర్. కాళేశ్వరం. విద్యుత్త్ సబ్ స్టేషన్ ల పరిధిలోని విద్యుత్త్ వినియోగ గ్రామాల కు శనివారం విద్యుత్త్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్త్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కే వి 33లైన్ ల మెంటనేన్స్ దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాన్న 11గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన సమాచార హక్కు చట్టం నూతన కార్యవర్గం



**కమలాపూర్ జులై 11 (నినాదం)** హనుమకొండ జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కార్యవర్గం పలు సమస్యలపై శుక్రవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ను కలిసి వినతిపత్రం అందచేశారు. సమస్యల సాధనకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి నట్లు వారు తెలిపారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ లక్ష్యాలు, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటామని కలెక్టర్ కు తెలిపినట్లు వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు మీసాల విజయ్,వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లం విజయ్, హనుమకొండ జిల్లా సెక్రెటరీ రాజ్ కుమార్,హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను సదనందం,కమలాపూర్ మండలం అధ్యక్షులు కోవరాజు సాగర్, పెనుకుల మోహన్, నరేష్, మహమ్మద్ గౌస్ ఖాన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మోదేడ్ లో ఉచిత వైద్య శిబిరం



**మహాదేవపూర్ జులై 11 (నినాదం ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలోని మోదేడు గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ కళ్యాణి, ఎం ఎల్ హెచ్ పి మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, వర్షాకాలం లో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పరిసర ప్రాంతాలల్లో మురుగు నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు, గ్రామంలో డ్రై డే నిర్వహించారు. జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలనిగ్రామస్తులకు అవగాహన కల్పించారు, జ్వరాలబారిన పడిన వారికి వైద్య సేవలు అందించి మందులను పంపిణీ చేశారు,ప్రభుత్వం అందించే వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ మాసుక్ అలి ఏ ఎన్ ఎమ్ శ్రీలత ఆశా సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి



**నూతనకల్ జూలై 11(నినాదం):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడిఎస్ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 14న తుంగతుర్తి నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుని బంగారు బాట వేయాలని విద్యార్థిని విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు ఫీజులు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఫీజులు కట్టలేక విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్వంత్,ప్రవీణ్, అప్సర్,బన్నీ,సందీప్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలి

**యూరియా కొరతను నివారించాలి**

**రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అంజాద్‌పాషా**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** జిల్లాలో యూరియా కొరతను నివారించాలని. యూరియా బ్లాక్ మార్కెట్ అరికట్టాలని. ప్రతి ఎరువుల షాపులలో స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని, జిల్లాలో సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని జిల్లా వ్యవసాయ అధికారికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా జిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా మాట్లాడుతూ జిల్లాలోని యూరియాను ఆయా ఫర్టిలైజర్ షాపులు షాపుల ముందు స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయకుండా బిల్లులు పెట్టకుండా 300 నుండి 350 వరకు యూరియా బస్తా అమ్ముతూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా యూరియా కొరత సృష్టించి ఇతర ఎరువుల బస్తాల ధరలను 100 నుండి 150 వరకు పెంచి రైతులను దగా చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి. వ్యవసాయాన్ని లాభసాటి లేకుండా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కొరకు కుట్రలు పన్నుతున్నారన్నారు. అదేవిధంగా జిల్లాలోని సన్న ధాన్యం 33 వేల క్వింటాల 670 కిలోల సుమారు బోనస్ డబ్బులు ప్రభుత్వం చెల్లించాలని మూడు నెలలు గడుస్తున్న నేటి వరకు రైతులకు డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే రైతులతో కలిసి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బానోతు నారాయణ సింగ్. ఈసం మహేందర్. గుండాల నరసయ్య పాల్గొన్నారు.

### ప్రతిఒక్కరూ
## కుటుంబ నియంత్రణ పాటించాలి



**నూతనకల్ జూలై 11(నినాదం):** వేగంగా పెరుగుతున్న జనాభాను నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని కుటుంబ సంక్షేమం దేశ సౌభాగ్యానికి ప్రాముఖ్యత గురించి వివరించారు.అనంతరం కుటుంబ నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్,వైద్య సిబ్బంది చిన్ని, ఏఎన్ఎం,ఆశా వర్కర్లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### బీసీలకు 42 శాతం
## రిజర్వేషన్ల తీర్మానంపై హర్షం

**-బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం**

**-కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం**



**కోదాడ, నినాదం:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పలువురు బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెరిక కల్యాణ మండపంలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం మంత్రివర్గం తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకు రావడానికి నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘం డివిజన్ అధ్యక్షులు కాసాని శివ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ సభలో, జోడో యాత్రలో తమ నాయకుడు రాహుల్ గాంధీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని చేసిన డిమాండ్ ప్రకారం తొలిసారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బీసీల సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. బలహీన వర్గాలు బలోపేతం అయ్యేందుకు ఈ బిల్లు ఎంతో దోహద పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా నిలవాలన్నారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషాబోయిన భాస్కర్, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఈదుల కృష్ణయ్య, బీసీ సంఘం నాయకులు కందుల కోటేశ్వరరావు రామినేని శ్రీనివాసరావు చింతలపాటి శ్రీనివాసరావు, పుల్లూరి అచ్చయ్య,బడేటి వెంకటేశ్వర్లు, మూసి శ్రీనివాస్, నక్క చంద్రం, బుడిగం నరేష్,చిలక రమేష్, పిట్టల లక్ష్మయ్య, మూసి మట్టయ్య, వీరబాబు, రామయ్య, సైదిబాబు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందచేత



**కమలాపూర్ జులై 11 (నినాదం న్యూస్)** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆదేశానుసారంతో శుక్రవారం కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవిందర్ పలు ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందచేసి నూతన గృహాలకు ముగ్గులు పోసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేసి కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు జనగాని శివకృష్ణ, సముద్రాల కృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెరుమాండ్ల పరుశరాములు గౌడ్, కంభంపాటి ప్రసాద్, చందుపట్ల నరసింహారెడ్డి ,మస్నా చంద్రశేఖర్,పలువురు లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



**కోదాడ,(నినాదం):** అనంతగిరి న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ అన్నారు శుక్రవారం మండల కేంద్రం లో తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఇందిర మహిళ శక్తి సంబరాల లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం గా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిర మహిళ శక్తి పేరుతో కృషి చేస్తున్నదని ప్రతి ఒక్క మహిళ కు అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు కోటేశ్వరులుగా తీర్చి దిద్దడం జరుగుతుందని తెలిపారు ప్రతి గ్రూప్ లో సభ్యులు తప్పకుండా ఇన్సూరెన్స్ చేసుకోవడం తో కుటుంబం లో పెద్ద దిక్కును కోల్పోయినప్పుడు బీమా తో ధైర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ పి యం రామ లక్ష్మి తెలంగాణ సాంస్కృతి సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ మాగి శంకర్ పల్లెల రాము గడ్డం ఉదయ్ గంట భిక్ష పతి పాక ఉపేందర్ కుందమల్ల నాగలక్ష్మి గజ్జి మంజుల సిరి పంగి రాధ మల్లమ్మ ఏ పి యం పి లక్ష్మి సి సి లక్ష్మి యేసయ్య వి బి కే శ్రీను రాధ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ



**ములుగు ప్రతినిధి, (నినాదం):** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ రేపూరి రమణారెడ్డి సహకారంతో ములుగు బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్ విద్యార్థకులకు స్పోర్ట్స్ మెటీరియల్, ఇంగ్లీష్ గ్లామర్ బుక్స్, డిక్షనరీస్ పంపిణీ చేశారు. క్రికెట్, వాలీబాల్, షటిల్స్ ఇంగ్లీష్ గ్రామర్ బుక్, డిక్షనరీస్ బాయ్స్ హైస్కూల్ కు అందజేశారు, రింగ్స్, స్కిప్పింగ్, చెస్ బోర్డ్ డిక్షనరీస్ గర్ల్స్ హై స్కూల్ కు ప్రధాన ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు క్యాతం రాజేందర్, ఝాన్సీ మాట్లాడుతూ తమ స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిడ్స్, ఇంగ్లీష్ గ్రామర్ డిక్షనరీ అందజేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్, కార్యదర్శి లయన్ చుంచు రమేష్, లయన్ సానికొమ్మ రవీందర్ రెడ్డి,బాయ్స్ హై స్కూల్,గర్ల్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**కమలాపూర్ జులై 11 (నినాదం):** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇరవై వేల సైకిళ్ల ను పంపిణీ చేస్తున్నారని అందుకు విద్యార్థుల తరుపునకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.బీజేపీ నాయకులు కట్కూరి అశోక్ రెడ్డి, రాజేశ్వర్ రావు, సురేష్,రామారావు, వెంకటేశ్వర్లు, జె సాంబారావు,పలువురు బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే జనవరి నాటికి వైటిపిఎస్ ఐదో యూనిట్ పనులను పూర్తి చేయాలి

**-రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్**




**మిర్యాలగూడ జూలై 11 ( నినాదం) :** యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని 5 వ యూనిట్ పనులను జనవరి, 2026 నాటికి పూర్తి చేసి విద్యుత్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని,పవర్ ప్లాంట్ లోని ముఖ్యమైన పనుల పూర్తి పై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం వీర్లపాలెం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ ఎస్. హరీష్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా వనమహోత్సవం కింద పవర్ ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం వై టి పి ఎస్ సమావేశ మందిరంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఇంజనీరింగ్ అధికారులు, బిహెచ్ఇఎల్ ,జెన్కో అధికారులతో సమీక్ష నిర్వహించారవై టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు వైటిపిఎస్ ప్రస్తుత పరిస్థితిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీఎండీలకు వివరిస్తూ 2015 జూన్లో తలపెట్టిన ఈ ప్రాజెక్టు పనులు అక్టోబర్ 2017 లో ప్రారంభం అయ్యాయని,సవరించిన అంచనాల ప్రకారం 36,131.99 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ యూనిట్లలో ప్రస్తుత పరిస్థితిని ఆయన తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ జనవరి నుండి విద్యుత్ కు ఏర్పడే డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అనుకున్న సమయానికంటే ఒక నెల ముందుగానే 5 వ యూనిట్ పనులు పూర్తి చేసి విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.రబీ సీజన్ తో పాటు, వేసవి ప్రారంభమవుతున్న దృష్ట్యా వై టి పి ఎస్ అధికారులు, అలాగే బీహెచ్ఈఎల్ ఇంజనీరింగ్ అధికారులు వీటన్నింటిని పరిగణనలో తీసుకొని 5 యూనిట్ ద్వారా ఫిబ్రవరి, 2026 లో కాకుండా, జనవరి, 2026 లోనే విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. . తక్కువ ధరకు బొగ్గును తీసుకునే విధంగా అధికారులు మార్గాలు అన్వేషించాలని, థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలో ఎక్కువ మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని అన్నారు . రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ ఎస్. హరీష్ మాట్లాడుతూ వై టి పి ఎస్ కు వచ్చే రోడ్లు, అంతర్గత రహదారులను అభివృద్ధి చేయాలన్నారు.

## శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా శాకాంబరి ఉత్సవాలు



**మిర్యాలగూడ జులై 11 ( నినాదం ):** మండలంలోని అవంతిపురం గ్రామంలో శ్రీశ్రీ జగద్గురు ఆది శంకరాచార్య మహాసంస్థానం దక్షిణ మాయ శ్రీ శృంగేరి శారదా పీఠం వారి ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా శాకాంబరి ఉత్సవాలను ఆలయ వ్యవస్థాపక ధర్మ కర్త డాక్టర్ త్రిపురనేని శరత్ బాబు పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారి శాకాంబరి ఉత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన శాకాంబరీ ఉత్సవం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కూరగాయలు, పళ్ళు,పూలు సమర్పించి పూజలో పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులతో పాటు ఈవో రామచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**నాచారం, జులై 11 ( నినాదం)** :మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీలో 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, స్థానిక నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, నాగారం బాబు, నాగరం చంద్రశేఖర్, బోదసు నరేష్, మల్లేష్ గౌడ్, రమణ, లింగం, శ్రీనివాస్, అంజి, రాజేష్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు

**- మేడిపల్లి మండలం 63 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



**మేడ్చల్ మల్కాజ్‌గిరి, జులై (నినాదం):** జిల్లా పరిధి మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ గ్రామంలోని సర్వే నంబరు 63 లో గల ప్రభుత్వ భూమిని, అసైన్డ్ ల్యాండ్ ను కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబరు 63 లో గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మేడిపల్లి ఎంఆర్ఓ హసీనను ఆదేశించారు. అదే సర్వే నంబరులో గల అసైన్డ్ ల్యాండ్ ను కూడా ఆయన తనిఖీ చేసారు.

### రాహుల్ గాంధీ ఆశయ సాధనలో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో

## 42 శాతం బీసీలకు రిజర్వేషన్ తీర్మానం

**- అగ్ర నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జూలై 11 (నినాదం)** :లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సోదరులకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 % రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కేబినెట్ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నాయకులతో కలసి పాలాభిషేకం చేశారు.

## వర్షా కాలం చెత్త వ్యర్థాలతో జాగ్రత్తలు

**- ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో గౌతమ్ కార్పొరేటర్ సునీత రాము యాదవ్**



**మేడ్చల్ మల్కాజిగిరి, జులై11(నినాదం):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకర సునీత రాము యాదవ్ అన్నారు. వర్షాకాల ముందస్తు శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు చెత్తాచెదారం రోడ్లపై వేయకుండా ఇంటి ముందు కు వచ్చే రిక్షాలను వేయాలని తెలిపారు పాడైపోయిన టైర్లు కొబ్బరి బొండాల వ్యర్థాలను నిల్వ చేయకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని కోరారు సీజనల్ వ్యాధులు సంభవిస్తే సమీపంలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మేకల రాము యాదవ్ బైరు అనిల్ శానిటేషన్ జవాన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### మల్కాజ్గిరి అభివృద్ధి ధ్యేయంగా మౌలిక వసతుల

## కల్పనకై కృషి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జూలై 11( నినాదం):** నేరేడ్మెట్ డివిజన్లో రూ. 44.2 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి గారితో కలిసి శంకుస్థాపన చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి 1. యాప్రాల్ రాఘవ కళ్యాణ్ పార్కు అభివృద్ధి ప్రహరి గోడ నిర్మాణం నిర్మాణం రూ.9.70 లక్షలు 2. డిఫెన్స్ కాలనీ సిసి రోడ్ సబ్ లైన్స్ నిర్మాణం రూ.28.50 లక్షలు 3. భరణి కాలనీ స్మశానం వాటిక ప్రహరి గోడ నిర్మాణం రూ. 6 లక్షలు వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల లో మల్కాజ్గిరి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ ఏ.ఈ. సృజన స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి రావుల అంజయ్య జేఏసీ వెంకన్న, జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిందం శ్రీనివాస్, శివ గౌడ్, శంకర్రావు, శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్, రమేష్, జెకె సాయి గౌడ్, సుమన్ గౌడ్ నవీన్ బాలరాజు సుమన్ సింగ్, రాజు గంగాధర్, వాసు, రాజశేఖర్, వంశీ, బాలకృష్ణ, స్థానిక కాలనీవాసులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి 'పేదల పెన్నిధి'

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**-మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ**



**చేవెళ్ల జూలై 11(నినాదం):** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి అని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చేవెళ్ల షాబాద్ మొయినాబాద్ మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే యాదయ్య పంపిణీ చేశారు. 52 మంది లబ్ధిదారులకు 23,80,500 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా పథకం ద్వారా మైనార్టీ మహిళా సోదరీమణులకు ఉచితంగా 21 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అత్యవసర చికిత్స నిమిత్తం ఐదు లక్షల ఎల్ఓసి చెక్కును మహమ్మద్ గౌరీబి మహమ్మద్ గౌస్ లబ్ధిదారులకు అందజేశారు. కులాంతర వివాహం చేసుకున్న నవాబ్ పేట్ మండలం ముబారక్పూర్ గ్రామానికి చెందిన మేకల శ్రీకాంత్ సాయి వర్షిత అనే లబ్ధిదారునికి కళ్యాణ లక్ష్మి రెండు లక్షల 50 వేలు విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం సహాయనిది పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ తో కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకుని తోడ్పాటునందిస్తుందన్నారు. ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఇందుకోసం వారి కష్టసుఖాల్లో తోడుగా నిలిచేలా పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, షాబాద్ దర్శన్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి మాజీ ఎంపిటిసీ గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, నరేందర్, ముడిమ్యాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మాణిక్యం, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేదలకు, అభాగ్యులకు అండగా

## సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా

**- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం 50 మంది లబ్ధిదారులు ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.21,01,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను శుక్రవారం పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబాలకి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అయన పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ, సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయంని అందిస్తుందని అన్నారు. దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని, మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకు సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి బాధితుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, సంజీవ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, పోతుల రాజేందర్, మారేళ్ల శ్రీనివాస్, బ్రిక్ శ్రీనివాస్, పురెందర్ రెడ్డి, బలరాం యాదవ్, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బసంత్ రాజు, అల్లం మహేష్, వెంకట్ నాయక్, సందీప్ రెడ్డి, శివ సాగర్, పింటు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి

## నిరంతరం కృషి

**- నెమలి అనిల్ కుమార్**



**నాచారం, జులై 11 ( నినాదం)** :బస్తీ బాట కార్యక్రమం లో ప్రజల దగ్గర నుండి తెలుసుకున్న సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలియజేసారు. పఠాన్ బస్తీలో పర్యటించి మంచినీటి సమస్య పరిష్కారానికై అధికారులతో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్, అన్వర్, వెంకట్, ఇబ్రహీం, ఇస్రాత్ బనో మరియు స్థానికులు పాల్గొన్నారు

## కొంపల్లి ఎస్ఎంమార్ గార్డెన్‌లో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం

**- సమావేశానికి హాజరైన పలువురు ముఖ్యనేతలు**



**కుత్బుల్లాపూర్, జూలై 11 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి ఎస్ ఎం ఆర్ గార్డెన్స్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సింగ్గి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (%హాూ+%). చైర్మన్ శివసేనా రెడ్డి, ఎమ్.ఎల్. సి బస్వరాజు సారయ్య, బడంగ్ పేట్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, కో - ఆర్డినేటర్లు శశికళ యాదవ రెడ్డి, గజ్జెల కాంతం, ఏ -పి మిథున్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేర్చాలన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుకోవాలని అందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, నియోజకవర్గ ఇంచార్జులు బండి రమేష్, వజ్రేష్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులనువేగవంతంగా

## పూర్తి చేయాలని వినతి




**నాచారం, జులై 11 ( నినాదం )** :జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన 5వ సాధారణ స్టాండింగ్ కమిటీ సమావేశంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మరియు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్. వి. కర్ణన్ ని కలిసి చర్లపల్లి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని వినతి చేశారు. శివ సాయి నగర్ కాలనీ నుండి కుషాయిగూడ డి మార్ట్ వరకు మొదటి విడత బాక్స్ డ్రెయిన్ పనులు త్వరగా పూర్తి చేసి, రెండవ విడత డి మార్ట్ నుండి సాయి నగర్, కృష్ణారెడ్డి నగర్ వెంటనే ప్రారంభించాలని కోరారు. కుషాయిగూడ, నాగార్జున కాలనీ, ఇందిరానగర్ మరియు పెద్ద చెర్లపల్లి, చిన్న చర్లపల్లి, పూకట్ నగర్, భరత్ నగర్, పలు కాలనీలో పెండింగ్ లో ఉన్న పనులను మరియు చర్లపల్లి డివిజన్‌లో కొనసాగుతున్న శ్మశానవాటిక నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలని మేయర్ తో పాటు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కి విజ్ఞప్తి చేశారు.

### దమ్మాయిగూడ మున్సిపాలిటీలో

## అక్రమ కట్టడాలపై పలు అనుమానాలు

**- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల మండిపాటు**






**కీసర, జూలై 11, (నినాదం) :** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చిర్యాల, కీసర, యాద్గార్‌పల్లి గ్రామాల్లో అక్రమ కట్టడాల పై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిలో భాగంగా ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా నిర్మాణాలు జరుగుతున్నా, మున్సిపల్ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి ఎటువంటి స్పందనా లేకపోవడం దారుణమని వారు వాపోతున్నారు. మున్సిపల్ ఖజానాకు భారీగా గండిపడుతున్నప్పటికీ, స్థానిక మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎంతమంది అధికారులు మారినా ఈ అక్రమ కట్టడాలు మాత్రం ఆగడం లేదని, కనీసం కొత్తగా వచ్చిన అధికారులైనా అనుమతి లేని కట్టడాలపై చర్యలు తీసుకుంటారని ఆశించిన ప్రతిసారీ నిరాశే ఎదురవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల్లో వేతనాలు తీసుకుంటూ, అది చాలదన్నట్లు లంచాలు తీసుకుంటూ ఇలాంటి అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని, వారిపై తక్షణమే చట్టరీత్యా కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో

### శ్రీరామ్ నగర్ కాలనీ పోచమ్మ ఆలయ

## వార్షికోత్సవ సన్నాహక సమావేశం

**- జేఎంసీ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్**

**మాజీ కార్పొరేటర్ సతీష్ కుమార్**



**జవహర్ నగర్, జూలై 11 (నినాదం):** ఆల యాలు సామాజిక ప్రగతికి సోపానాలని, ఆలయాలు ఆధ్యాత్మిక జ్ఞానానికి, మనో వికాస కేంద్రాలుగా, ఆధ్యాత్మిక నిలయాలుగా పనిచేస్తున్నాయని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శాంతి కొటేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలోని పోచమ్మ గుడి లో రాబోయే బోనాల పండుగ, ఆలయ వార్షికోత్సవం గురించి చర్చించడానికి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పండుగలకు పెద్దపీట వేస్తుందని ముఖ్యంగా ఆషాడ మాసంలో జరిగే బోనాల పండుగ తదితర ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి ఎండోమెంట్ డిపార్ట్మెంట్ చే పండుగల నిర్వహణ కోసం ప్రభుత్వం తగినన్ని నిధులు ఇచ్చి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. శ్రీరామ్ నగర్ కాలనీలోని ఉన్నటువంటి పోచమ్మ గుడి బోనాల ఉత్సవాలను ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాల గురించి ఆలయ కమిటీ మెంబర్స్ చే సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్, ఆలయ అధ్యక్షులు సాంబయ్య గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సుశీల, జనరల్ సెక్రటరీ ప్రతాప్ చారి, జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ, లక్ష్మణ్, అడ్వైజర్ సంపత్ యాదవ్, ఆలయ కమిటీ మెంబర్ రమేష్ గౌడ్, శ్రీనివాసులు, లక్ష్మీ యాదవ్, విజయ, సైలేందర్, సాయి, ప్రసాద్, శివశంకర్, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆంధ్రా కాంట్రాక్టర్లు.. నాణ్యత లేని రోడ్లు

**- కోట్ల మైపాల్ మాజీ జడ్పీటీసీ**



**కొడంగల్, జులై 11 (నినాదం) :** కొడంగల్ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న రోడ్ల నిర్మాణం లో నాణ్యత లేదని,20శాతం కమిషన్ తో ఆంధ్రా కాంట్రాక్టర్లకు కట్టబెట్టడంతో ఇలాంటి నాణ్యత లేని రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని దౌల్తాబాద్ మాజీ జడ్పీటీసీ కోట్ల మైపాల్ ఆరోపించారు. శుక్రవారం ఆయన బిఆర్ ఎస్ నాయకుల తో కలిసి రోడ్ల ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, దౌల్తాబాద్ మండలం లోని గోకఫస్లాబాద్, బోడమర్రి తండా లకు వేసిన రోడ్డు పనిలో ఏమాత్రం నాణ్యత లేదన్నారు.కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించకుండా, కాంట్రాక్టరు మీద వదిలేయడం వల్లనే ఇలాంటి నాణ్యత లేని పనులు కొనసాగుతున్నాయన్నారు.అభివృద్ధి కోసం జరిగే పనులను నాణ్యత తో చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకటమ్మపకీరప్ప, మాజీ ఎంపిటిసి కేశవరెడ్డి, తోక ఆశప్ప, భీములు, రాజు యాదవ్, కర్రె మైపాల్, తదితరులు పాల్గొన్నారు

### ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నాచారం, జులై 11 ( నినాదం) :** నాచారం డివిజన్ పరిధిలోని స్నేహపురి కాలనీ మినీ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. వ్యాయామం చేసిన తర్వాత కూర్చోవడానికి కార్పొరేటర్ సొంత ఖర్చుతో 3 బెంచీలను ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహపురి కాలనీ సలహాదారు డాక్టర్ కెజెఎన్ రెడ్డి, అధ్యక్షులు భూపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, కోశాధికారి వెంకట్ స్వామి, సభ్యులు వేణుగోపాల్, జ్ఞాన స్వరూప్ రెడ్డి, నరసింహారెడ్డి, రత్నాకర్, రమేష్, శ్రీనివాస్, వెంకట్ నారాయణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### ప్రజల మనోభావాలను దెబ్బతీయకుండా

## చూడవలసిన బాధ్యత అధికారులదే

**- మానవ హక్కుల కార్పొరేషన్ సభ్యురాలు విజయ భారతి**




**అల్వాల్, జూలై 11 (నినాదం):** ప్రజల మనోభావాలను దెబ్బతీయకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులదే నని మానవ హక్కుల సభ్యురాలు విజయభారతి అన్నారు. శుక్రవారంమచ్చ బొల్లారం లో ఉన్న డంపింగ్ యార్డ్ సందర్శించిన మానవ హక్కుల కార్పొరేషన్ సభ్యురాలు విజయభారతి డంపింగ్ యార్డ్ లో నిర్మిస్తున్న నిర్మాణాలను తొలగించాలని అధికారులను కోరారు. ప్రజాశ్రేయస్సును మనోభావాలనుదెబ్బతీయకుండా చూడవలసిన బాధ్యత అధికారులపైనే ఉంటుందని ప్రజల బాగోగుల ను దృష్టిలో పెట్టుకుని వెంటనే డంపింగ్ డంపింగ్ యార్డ్ ను తొలగించాలని ఆమె కోరారు. అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త మాట్లాడుతూ ఈ సమస్య జిహెచ్ఎంసి కమిషనర్ పరిధిలో ఉంటుందని ,వారికి విన్నవించి సామరస్యంగా ఈ సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఆర్డిఓ శ్యాం ప్రసాద్, డిసి శ్రీనివాస్ రెడ్డి ,ఎమ్మార్వో రాములు ఆర్ఐ సత్యనారాయణ ,సర్వేయర్ అన్నపూర్ణ కాలనీ వాసులు ఉదయ్ ప్రకాష్ , సుధాకర్ పడాల రాజశేఖర్ రెడ్డి ,కవిత కరుణశ్రీ ,అనురాధ పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రణవ్



జమ్మికుంట, జూలై 11 (నినాదం): ఇల్లంతకుంట మండలం బిజెపి మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాతృమూర్తి సింగిరెడ్డి రాధమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులైన పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ, సింగిరెడ్డి రాధమ్మ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని భవిష్యత్తులో వారి సభ్యులకు భగవంతుడు ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు నాయకులు పుల్లూరి సదానందం దేశిని కోటి దేవస్థానం డైరెక్టర్ రామ్ రెడ్డి నాయకులు పాతకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు క్యాబినెట్‌లో ఆమోదం పొందడం చారిత్రాత్మకం : ప్రణవ్

- ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు
- నియోజకవర్గం పక్షాన ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు



జమ్మికుంట జూలై 11 (నినాదం): గురువారం జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో బీసీ బిల్లుకు 42 శాతం మద్దతుగా తీర్మానం చేయడాన్ని స్వాగతించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని,ఎన్నికల ముందు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం అమలు చేస్తుందని,బీసీ అభివృద్ధికి,వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఈ బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి,ముఖ్యంగా బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీహరి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిర్ణయాల్లో రాజకీయ,విద్య,ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందుకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గార్డియన్ స్కూల్‌లో ఎంఈఓ హేమలత విచారణ

- విచారణకు హాజరు కాని ఫిర్యాదుదారుడు



జమ్మికుంట, జులై 11(నినాదం): జమ్మికుంట పరిసర ప్రాంతంలో అతి తక్కువ ఫీజుతో ప్రైవేటు విద్యను అందిస్తున్న గార్డియన్ స్కూల్ పైన హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేసిన మడిపల్లి గ్రామానికి చెందిన యాకూబ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో శుక్రవారం మండల విద్యాధికారి హేమలత పాఠశాలకు విచారణ నిమిత్తం హాజరు కావడం జరిగింది. విచారణ కు హాజరైన మండల విద్యాధికారి పలుమార్లు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి పాఠశాలకు రమ్మనగా స్పందన లేకుండా పోయింది. దీంతో పాఠశాలకు సంబంధించి అన్ని రకాల వసతులను పరిశీలించి ఫిర్యాదు దారుడి కోసం ఒక గంట సమయం పాఠశాలలో వెచ్చించి విచారణ చేసి వెళ్లారు.

## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

- పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు ఆధ్వర్యంలో సంబరాలు



జమ్మికుంట జులై 11 (నినాదం) : బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్ పంపిణీ చేయడం జరిగింది. పొనగంటి రవి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ, ఉడుగుల మహేందర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు, ఈసందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ బండి సంజయ్ కరీంనగర్ ఎంపీగా రెండు సార్లు గెలిచిన ఆరు సంవత్సరాలలో వరంగల్ నుంచి వయా హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ నేషనల్ హైవే రోడ్, ఉప్పల్ రైల్వే బ్రిడ్జి, కరీంనగర్ జిల్లా కేంద్రాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దారు అని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం చేస్తున్నారని, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో త్వరలోనే అభివృద్ధి పనులు చేపట్టేందుకు సానుకూలంగా స్పందించారని, పేద, బడుగు వర్గాల ఆశాజ్యోతి బండి సంజయ్ జమ్మికుంట ప్రజల ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవ చేయాలని కోరారు, ఈకార్యక్రమంలో ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కంకణాల రమారెడ్డి, రాజేష్ ఠాకూర్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, మోతె స్వామి, ఇటుకల స్వరూప, తూడి రవిచంద్ర రెడ్డి, బచ్చు శివన్న, మోడం రాజు, రాకేష్ ఠాకూర్, గిరవేన విజేందర్, కొండ్ల నగేష్, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరూపారాణి, కేశ స్వరూప, శనిగరపు రవి, శ్రీవర్తి అఖిల్, గుట్టు రాకేష్, పొన్నగంటి రవికుమార్ ఉడుగుల మహేందర్ ఎనమనగండ్ల రామస్వామి కన్నెబోయిన భద్రయ్య యాంసాని సమ్మయ్య, బొజ్జ శరత్ కుమార్, సిరియాల విజయ్, మల్లాడి సమ్మిరెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ హైస్కూల్‌లో బండి సంజయ్ జన్మదిన వేడుకలు



కరీంనగర్, జులై 11(నినాదం) : స్థానిక కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. బీజేపీ నాయకులు గుగ్గిలపు రమేష్ , గొట్టిముక్కుల రమణ, శశికాంత్, పోలేటి శ్రీధర్ ఇతర బీజేపీ నాయకులు పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ప్రధానా చార్యులు సముద్రాల రాజమౌళి మొక్కలు నాటడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్య నారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుంద, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసం

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



మల్యాల ,జులై 11( నినాదం): సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని అల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్యాల క్రాస్ రోడ్ లోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాల లో వార్షిక ప్రణాళికలో భాగంగా' శ్రీకా రం 'అనే పేరుతో నిర్వహించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ముందుగా స్కూలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ మహా గణపతి కి పూజా కార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను చాలా సాధన చేయాలని విశ్లేషణాత్మక ధోరణి పెంపొందించుకోవాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళికలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఐటీఐ విద్యావనంలో అ'పూర్వ' సమ్మేళనం

- 33 ఏండ్ల తర్వాత కాలేజీ తొలి బ్యాచ్ ఆత్మీయ సమావేశం
- 1990-92లో చదివిన పూర్వ విద్యార్థులకు అధ్యాపకుల అభినందన
- ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విద్యుత్ శాఖలో ఉన్నతంగా రాణింపు








నిర్మల్, జూలై 11 (నినాదం) : ప్రతి ఒక్కరి జీవితంలో తిరిగి రానిది 'కాలం'. కాగా, అల 'నాటి' మధుర జ్ఞాపకాలను అలవోకగా గుర్తుకుతెచ్చేది మాత్రం స్నేహితులే. అందులో కాలేజీ రోజుల్లో మిత్రులందరూ కలిసి హాయిగా చదువుకుంటూ.. సరదాగా గడిపిన సందర్భాలు అరుదైనవి మాత్రమే కాదు ప్రత్యేకం కూడా. అలాంటి సంతోష సమయాలను గుర్తుచేసుకు నేందుకు 'నేస్తాలు' అందరూ 33 ఏండ్ల తర్వాత కలుసుకోవడం విశేషం. ఈ విశిష్ట వేడుకలో విద్యార్థులు గురువులను సత్కరించుకున్నారు. ఇందుకు నిర్మల్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ఐటీఐ కాలేజీ వేదికయింది.

**ఐటీఐ విద్యతో ఉపాధి అవకాశాలు: కృష్ణమూర్తి**

విద్యార్థులు ఒక లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని రాజీవ్ గాంధీ ఐటీఐ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న రాజీవ్ గాంధీ ఎగ్జిబిషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐటీఐ కాలేజీలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అట్టహాసంగా నిర్వహించారు. 1990 -92 సంవత్సరంలో ఎలక్ట్రీషియన్ వెల్డర్ చదువుకున్న పూర్వ విద్యార్థులు 33 ఏండ్ల తర్వాత ఒకే వేదికపై కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాలేజీ పూర్వ ప్రిన్సిపాల్ గోవర్ధన్, ప్రస్తుత ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. 1990 బ్యాచ్‌లో కేవలం 30 మంది విద్యార్థులతో ప్రారంభమైన రాజీవ్ గాంధీ ఐటీఐ కాలేజీనేడు వేల మందికి విద్యాబోధన చేసిందని చెప్పారు. ఎంతోమందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చేలా తీర్చిదిద్దిన ఘనత రాజీవ్ గాంధీ ఐటీఐకే దక్కిందని తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కాలేజీలో అప్పటి విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి.. చాలామంది ప్రభుత్వ ఉద్యోగాలలో చేరి ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారని, వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యుత్ శాఖలో ఉన్నతంగా రాణిస్తూ తమ కాలేజీ ఘనతను చాటుతున్నారని అభిప్రాయపడ్డారు. 33 ఏండ్ల తర్వాత ఐటీఐలో మొదటి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు హాజరై గురువులను సత్కరించి సన్మానించారు. అనంతరం అప్పుడు వీరితో పాటు చదువుకున్న కొంతమంది విద్యార్థులు చనిపోగా, వారి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. పూర్వ విద్యార్థులు 33 ఏండ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకొని వారి కష్టసుఖాలను పంచుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం విద్యార్థులకు కళాశాల అధ్యాపకులు మెమెంటోలు అందించి అభినందించారు. కార్యక్రమంలో ఐటీఐ కాలేజీ ఇన్‌స్ట్రక్టర్స్ సలీం, కేశెట్టి శ్రీనివాస్, రమేష్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, లింబయ్య వర్మతో పాటు సిబ్బంది నారాయణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

- కులిపోయే స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల స్థలాల్లో కొత్త ప్రభుత్వ పాఠశాలలను నిర్మించాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్



కరీంనగర్, జులై 11(నినాదం) : రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ. విద్యార్థులకు బాత్రురుములు లేక ఇబ్బందులకు గురవుతున్నారని. కొన్ని పాఠశాలలో బిల్డింగులు కూలిపోయిన స్థితిలో వచ్చాయని. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులను అప్రమత్తం చేసి. వర్షాకాల వర్ష సూచనలను దృష్టిలో పెట్టుకొని. సరైన సౌకర్యాలు కల్పించి. కూలిపోయే స్థితిలో ఉన్న పాఠశాలనులో బిల్డింగులను స్థలంలో బిల్డింగులు కట్టించి. కొన్ని పాఠశాలలను శుభ్రపరిచి నిరుపేద విద్యార్థులకు సరైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో విద్య చాలా అవసరం ఉంటుందని నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమైతే ఆ పాపం ప్రభుత్వానికే చెందుతుందని అన్నారు. అప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నంత అధికారులు. ప్రభుత్వ విద్య వ్యవస్థలో సరైన సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్పిఐ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని నిరుపేద విద్యార్థులకు సౌకర్యం కల్పించ కుంటే పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ఒక్క ప్రకటనలో అన్నారు

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



జమ్మికుంట, జూలై 11 (నినాదం) : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగివుండాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సంఘ సభ్యులకు సూచించారు. శుక్రవారం 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ అర్పిలు, సంఘ సభ్యులతో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే అనే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. టైర్ ల మధ్యలో, కొబ్బరి బొండాలలో, కూలర్ లలో నీరు నిల్వ ఉన్న చోట నీరును తొలగించి శుభ్ర పర్చాలని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉందన్నారు. ఈ విషయంపై అర్పిలు విధిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందం, సి.ఎల్.అర్పి మంజుల, శానిటరీ జవాన్లు, అర్పిలు, పలువురు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవం



కరీంనగర్, జులై 11(నినాదం) : విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని వారికి నాయకత్వ లక్షణాలను అలవర్చుకునేందుకు అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో నిర్వహింప బడిన వివిధ విభాగాల క్యాప్టెన్స్ వైస్ క్యాప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు నాయకత్వపు లక్షణాల విశిష్టతను తెలిపాలని వాటిని అమలుపరచడానికి కావలసినటువంటి పద్ధతులను సైతం వారికి చక్కగా వర్ణించినట్లయితే నాయకత్వం లక్షణాలు పెంపొందించుకుంటారని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు నూతనోత్సాహం కలిగించడానికి వారికి ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కల్పించడానికి సమాజంలో ఎదురవుతున్నటువంటి సమస్యలను పరిష్కరించే విధానాలను సైతం ప్రత్యక్షంగా విద్యార్థులకు పాఠశాల స్థాయిలో తెలియపరచడానికి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను నిర్వహించడం జరిగిందని ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు నేడు పాఠశాలలో వేడుకగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు.ధ్రువ విభాగం కెప్టెన్ వైస్ కెప్టెన్ వి అభిరుత్విక్, ఎం. సాయి రిశ్వంత్, లక్ష్యా విభాగం కెప్టెన్, వైస్ కెప్టెన్: టీ.సాకేత్ పి.శివభార్గవ్ విభాగం కెప్టెన్, వైస్ కెప్టెన్: బి.శివ సాయి ఆదిత్య ఏకతీక తేజస్ విభాగంకెప్టెన్, వైస్ కెప్టెన్: ఆర్. రాహుల్, సుమయ్య సాదఫ్ నూతన ఎన్నికైన కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ చే ప్రమాణం చేయించారు.వేడుకగా నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు



వెల్గటూర్,జూలై 11(నినాదం): జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ మూల మలుపు వద్ద శుక్రవారం సాయంత్రం ఎస్ఐ ఉమాసాగర్ తన సిబ్బంది తో కలిసి విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు.రాష్ట్ర రహదారి పై వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలు,వాహన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్,హెల్మెట్ లేనివారికి జరిమానా విధించారు. అలాగే వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.మద్యం తాగి వాహనాలు నడపకూడదని,వాహన ధ్రువపత్రాలు ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని, హెల్మెట్ విధిగా ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా విధించడమే కాకుండా జైలుకు కూడా వెళ్లాల్సి వస్తుందని,మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఉమా సాగర్ హెచ్చరించారు.తనిఖీలలో పోలీస్ సిబ్బంది అశోక్,వెంకటేష్, రత్న సాగర్,రాజేష్, పాల్గొన్నారు.

## అప్పుడు ఆందోళన చేశాం.. ఇప్పుడు అభివృద్ధి చేస్తున్నాం

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి



కరీంనగర్, జులై 11(నినాదం) : ఆనాడు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీగా ఆందోళన చేశాం ఈనాడు అధికార కాంగ్రెస్ ప్రభుత్వంగా అభివృద్ధి చేస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మరియు మాజీ శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై ఓర్వలేక అనవసర ఆరోపణలు చేస్తున్నారని వాళ్ల పాలనలో అద్భుతాలు సృష్టిస్తే ఇప్పుడు అవన్నీ ఆగిపోయినట్టు మాట్లాడడం విడ్డూరంగా ఉందని పదేళ్లలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి మేడిగడ్డ ప్రాజెక్టు కట్టిన తొమ్మిది నెలల్లోనే కూలిపోయినట్టు వీళ్లు చేసిన అభివృద్ధి పనులు అదే విధంగా ఉన్నాయని నరేందర్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అధికారులు పూర్తి చేశారని అందులో అర్హులైన బిఆర్ఎస్,బిజెపి కార్యకర్తలతో పాటు అన్ని పార్టీల వాళ్లు ఉన్నారని టెక్నికల్ గా ఇందిరమ్మ కమిటీ నియామకం కొంత ఆలస్యం అయిందని త్వరలో అందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నట్టు గతంలో చింతకుంట లోని 640 డబుల్ బెడ్రూం ఇండ్ల విషయంలో ఆందోళన చేసింది వాస్తవమేనని పది సంవత్సరాలలో వాళ్ళు కట్టింది అవి మాత్రమే అని వాటిని కూడా పూర్తి చేసి ఇవ్వలేకపోయారని కాంగ్రెస్ ప్రభుత్వంలో సంవత్సరానికి 3500 చొప్పున అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆ 640 డబుల్ బెడ్రూం ఇండ్లను కూడా త్వరలో పూర్తి చేసి లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు అందజేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ముందు ప్రజలను మభ్య పెట్టేందుకు అక్కడక్కడ గుంతలు ఉన్న రోడ్లను కూడా తవ్వి పనులు ప్రారంభించినట్టు చూపించి ఓట్లు దండుకున్నారని అవన్నీ ఒకేసారి పూర్తి చేయాలని ఇప్పుడు డిమాండ్ చేస్తున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి విషయంలో రాజీపడకుండా ముందుకు వెళుతుందని తప్పకుండా అవి కూడా పూర్తి చేయడానికి కృషి చేస్తుందని అన్నారు.పాత మున్సిపల్ గెస్ట్ హౌజ్ ఏరియాలో నిర్మించిన బిల్డింగ్ పూర్తి చేయకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పూర్తి చేయాలని ఆనాడు ఆందోళన చేస్తే ఆనాటి పాలకులు పట్టించుకోలేదని దాన్ని అందుబాటులోకి తేవడం కోసం 78 లక్షలతో త్వరలో పనులు ప్రారంభించబోతున్నామని నరేందర్ రెడ్డి తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన జేబులో ఇవ్వనప్పుడు సైకిళ్ల పంపిణీ మోదీ బర్త్ డే గిఫ్ట్ ఎలా అవుతుందని ఒకేసారి రెండు వేల సైకిళ్లు ఇవ్వడం వల్ల పిల్లలు ఆ సైకిళ్లు తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడ్డారని సిక్ వాడి దగ్గర ఒక అబ్బాయి అదుపు తప్పి పడిపోవడం వల్ల ఆసుపత్రిలో చేర్పించి తల్లిదండ్రులు చికిత్స అందించారని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,దన్న సింగ్,దండి రవీందర్,ఆస్తాపురం రమేష్,కుర్ర పోచయ్య,అనిల్ కుమార్,సుదర్శన్,జొన్నల రమేష్, మాసూమ్ ఖాన్,అంజయ్య,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్

జమ్మికుంట, జులై 11 (నినాదం) : జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్, వావిలాల గ్రామాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2025 బృందం పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న పారిశుధ్య, తాగునీటి వసతులను పరిశీలించింది. ఈ సందర్భంగా గ్రామాల్లో తడి , పొడి చెత్త సేకరణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల నిర్మాణంపై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో బాదావత్ వెంకటేశ్వర్లు, కేంద్ర బృందం సభ్యులు దుర్శెటి మంజుల, పూసాల రజిత, ఎస్బీఎం కోఆర్డినేటర్లు వేణు, రమేష్, ప్రత్యేకధికారులు రమ, ఎన్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు గుర్రం రాము, ఇంగ్లే రాజు, ఆరోగ్య శాఖ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.




# బోడ కాకర

## రుచితో పాటు పోషకాలు..



మీద చిన్న పాటి బుడిపెలతో చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. అవేనండీ.. బోడకాకర కాయలు. కొన్ని ప్రాంతాల్లో వీటిని అడవి కాకర అని, కొందరు ఆగాకర కాయలు అని కూడా పిలుస్తారు. ఇవి కేవలం వర్షాకాలం సీజన్‌లోనే వస్తాయి. అయితే ఈ సీజన్‌లో వచ్చే ఈ కాయలను చాలా మంది ఇష్టం గా తింటారు. వీటితో వేపుడు, పులుసు, టమాటా కూర చేసుకుని తినవచ్చు. ఎంతో రుచి గా ఉంటాయి. అయితే బోడ కాకరకాయలు మనకు ఎన్నో పోషకాలతోపాటు ఆరోగ్య కరమైన ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. కనుక ఈ సీజన్‌లో లభించే ఈ కాయలను విడిచిపెట్ట కుండా తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. బోడ కాకరకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు.

### రోగ నిరోధక శక్తికి..





100 గ్రాముల బోడ కాకరకాయలను తినడం వల్ల సుమారుగా 30 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. ఈ కాయల్లో 80 శాతం నీరు ఉంటుంది. ప్రొటీన్లు 3 గ్రాములు, ఫైబర్ 3 గ్రాములు, విటమిన్లు సి, ఎ, బి1, బి2, బి3, బి9, పొటాషియం, ఐరన్, క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్పరస్, జింక్, మాంగనీస్ వంటి పోషకాలు ఈ కాయల్లో అధికంగా ఉంటాయి. ఫైటో న్యూట్రియెంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు సైతం వీటిల్లో అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ కాయలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. బోడకాకర కాయలలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కనుక ఈ కాయలను తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థ కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సీజన్‌లో వచ్చే వ్యాధుల నుంచి బయట పడవచ్చు.

### అల్సర్లు, పైల్స్ ఉంటే..



బోడకాకర కాయలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ కాయలను తింటే సులభంగా జీర్ణం అవడమే కాదు, వీటిల్లో ఉండే లాక్సేటివ్ గుణాల కారణంగా ఈ కాయలు మలబద్దకాన్ని తగ్గిస్తాయి. సుఖ విరేచనం అయ్యేలా చేస్తాయి. ఈ కాయలన తినడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా జీర్ణాశయ అల్సర్లు, పైల్స్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. బోడకాకర కాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ కాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ కాయల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక సాధారణ కాకరకాయ మాదిరిగానే ఈ కాయలు కూడా షుగర్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. చేదు ఉండవు కనుక ఇష్టంగా తినవచ్చు. షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు.

### గుండె ఆరోగ్యానికి..



బోడకాకర కాయలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఉన్న కారణంగా శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ కాయలు ఎంతో మేలు చేస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు ఈ కాయలను తింటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. వీటిలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఈ కాయల్లో ఫైబర్ ఉంటుంది కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఈ కాయల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా ఈ సీజన్‌లో లభించే బోడకాకర కాయలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## నూనె లేని దాల్ తడకా



మనలో కొందరు కూరల్లో నూనె ఎక్కువేస్తేనే రుచి అనుకుని పైకి తేలేలా వేస్తుంటారు. నిజానికి తక్కువ నూనెతోనూ, అసలే వేయకుండా కూడా చక్కటి వంటలు చేయొచ్చు. వాటిల్లో మనందరికీ చాలా ఇష్టమైన 'దాల్ తడకా' ఒకటి. జీరో ఆయిల్ దాల్ తడకా కోసం.. కందిపప్పు – ఒక కప్పు, ఉప్పు – రుచికి తగినంత, ఉల్లి తరుగు – అర కప్పు, వెల్లుల్లి – 2 రెబ్బలు, పచ్చిమిర్చి – 2, అల్లం ముద్ద – చెంచా, గరం మసాలా, కసూరీ మేథీ, పసుపు, ఆవాలు – అర చెంచా చొప్పున, జీలకర్ర, కారం, ధనియాల పొడి, నిమ్మరసం – చెంచా చొప్పున, ఇంగువ – చిటికెడు, ఎండుమిర్చి – 1, కరివేపాకు – రెండు రెబ్బలు, కొత్తిమీర తరుగు – పావు కప్పు తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. కందిపప్పును కడిగి ఉడికించాలి. ప్యాన్‌లో అల్లం, వెల్లుల్లి, ఉల్లి తరుగులను సన్న సెగ మీద వేయించాలి. అడుగంటుతున్నట్టు అనిపిస్తే నాలుగు చుక్కల నీళ్లు చిలకరించాలి. లేత గోధుమ రంగులోకి మారాక పచ్చిమిర్చి ముక్కలు, ఉప్పు, పసుపు, ధనియాల పొడి, గరం మసాలా, కసూరీ మేథీ జతచేయాలి. అర నిమిషం వేయించాక.. దీన్ని ఉడికిన పప్పులో కలపాలి. మరో పాత్రలో ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, ఇంగువ, కరివేపాకులను ఒక్కొక్కటిగా వేస్తూ వేయించాలి. మంచి వాసన వస్తుండగా సెగ తీసేసి.. ఈ దినుసులను కూడా పప్పులో కలపాలి. ఇక కొత్తిమీర తరుగు, నిమ్మరసం కూడా జోడిస్తే.. నూనె లేని దాల్ తడకా తయారైపోతుంది.

## కాజూ డ్రెస్డ్ కుకుంబర్ సలాడ్

**కావలసిన పదార్థాలు:** కీరదోస: ఒకటి, జీడిపప్పులు: పది, పచ్చిమిరపకాయలు: రెండు లేదా మిరియాల పొడి: పావు స్పూను, కొత్తిమీర: నాలుగు రెబ్బలు, ఉప్పు: రుచికి సరిపడా

**తయారీ విధానం...** జీడిపప్పుల్ని ఒక గిన్నెలో వేసి వేడినీళ్లు పోసి పది నిముషాలు నానబెట్టాలి. ఇంతలో కీరదోసకాయని శుభ్రంగా కడిగి సన్నని ముక్కలుగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. పచ్చిమిరపకాయలను కూడా ముక్కలు చేసుకుని పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు జీడిపప్పు, పచ్చిమిర్చి, ఉప్పు కలిపి మిక్సీలో వేసి మెత్తగా పట్టాలి. తినే ముందు ఈ మిశ్రమాన్ని కీరదోస ముక్కల్లో వేసి బాగా కలపాలి. చివర్లో సన్నగా తరిగిన కొత్తిమీర చల్లితే కాజూ డ్రెస్డ్ కుకుంబర్ సలాడ్ సిద్ధమైనట్టే. ఇక్కడ పచ్చిమిర్చి బదులు మిరియాల పొడిని కూడా వాడుకోవచ్చు. ఆ రుచి కూడా బాగానే ఉంటుంది. ఏది వాడినా ముక్కలకు మిశ్రమాన్ని తినేముందు మాత్రమే కలపాలి. లేకపోతే నీరు నీరుగా అవుతుంది. ఇది గుర్తుంచుకుంటే చాలు!



## ఆలుగడ్డల్లో శరీరానికి కావల్సిన అనేక పోషకాలు

ఆలుగడ్డలతో మనం తరచూ అనేక రకాల వంటలను చేస్తుంటాం. కొందరు ఆలుగడ్డలను వేపుడు చేసి తింటే కొందరు టమాటాలతో వండి తింటారు. ఇంకా కొందరు బిర్యానీ వంటి వంటకాల్లో వేస్తుంటారు. కొందరు వీటితో చిప్స్ చేస్తారు. ఆలుగడ్డలు ఎంతో రుచిగా ఉండడమే కాదు, అనేక పోషకాలను సైతం అందిస్తాయి. అయితే వీటిని సరిగ్గా ఉపయోగించాలే కానీ అనేక చిట్కాలను వీటితో మనం పాటించవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఆలుగడ్డలు మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని వారు అంటున్నారు. ఆలుగడ్డల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి, బి6, పొటాషియం, పలు రకాల ఎంజైమ్‌లు మనకు ఆలుగడ్డలను తినడం వల్ల లభిస్తాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. ఆలుగడ్డలను ఉపయోగించి పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు. ఇక ఆలుగడ్డలతో ఎలాంటి చిట్కాలను పాటించవచ్చు అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

***డార్క్ సర్కిల్స్‌కు..***

కళ్ల కింద ఏర్పడే నల్లని వలయాలను తగ్గించడంలో ఆలుగడ్డలు ఎంతో బాగా పనిచేస్తాయి. ఆలుగడ్డల్లో కాటెకోలేజ్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. ఆలుగడ్డల్లో కూలింగ్ లక్షణాలు ఉంటాయి. కనుక చర్మానికి మేలు జరుగుతుంది. కళ్ల కింద ఏర్పడే వాపులు, నల్లని వలయాలు సైతం తగ్గిపోతాయి. ఇందుకు ఆలుగడ్డలను ఎలా ఉపయోగించాలంటే.. ఆలుగడ్డలను సన్నగా గుండ్రంగా చక్రాల్లా కట్ చేయాలి. వీటిని నేరుగా డార్క్ సర్కిల్స్ మీద పెట్టాలి. లేదా ఆలుగడ్డ జ్యూస్‌లో కాటన్ ప్యాడ్స్‌ను ముంచి వాటిని కూడా కళ్ల కింద పెట్టుకోవచ్చు. ఇలా 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే కళ్ల కింద ఉండే డార్క్ సర్కిల్స్, వాపులు తగ్గిపోతాయి. కళ్లు అందంగా కనిపిస్తాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. మచ్చలు సైతం పోతాయి.

***శిరోజాల సంరక్షణకు..***

ఆలుగడ్డలను ఉపయోగించి పులిపిర్ల సమస్య నుంచి కూడా బయట పడవచ్చు. ఆలుగడ్డను చిన్న ముక్కలుగా కట్ చేసి ఒక ముక్కను తీసుకుని పులిపిర్లపై పెట్టాలి. దానిపై బ్యాండేజ్ వేయాలి. రాత్రి పూట ఇలా చేయాలి. మరుసటి రోజు ఉదయం తీసేయాలి. ఇలా చేస్తుంటే పులిపిర్లు వాటంతట అవే రాలిపోతాయి. అలాగే మొటిమలు, మచ్చలకు కూడా ఆలుగడ్డలను ఇలాగే ఉపయోగించవచ్చు. ఆలుగడ్డల నుంచి రసం తీసి వాడుకోవచ్చు. లేదా నేరుగా ఆలుగడ్డ ముక్కలను సంబంధిత భాగంపై పెట్టవచ్చు. ఇలా తరచూ చేస్తుంటే ఉపయోగం ఉంటుంది. ముఖాన్ని కాంతివంతంగా చేయడంలో, పిగ్మెంటేషన్‌ను తగ్గించడంలోనూ ఆలుగడ్డ పనిచేస్తుంది. ఆలుగడ్డ జ్యూస్‌లో కొద్దిగా కలబంద రసం లేదా తేనె కలిపి హెయిర్ ప్యాక్ రెడీ చేయాలి. దీన్ని జుట్టుకు బాగా రాసి 30 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు రాలడం తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా పొడవుగా పెరుగుతుంది. ఇలా ఆలుగడ్డలను మనం పలు చర్మ సమస్యలతోపాటు శిరోజాలకు కూడా ఉపయోగించుకోవచ్చు.



# మార్కెట్

## హెచ్‌యూఎల్‌కు తొలిసారి మహిళా నాయకత్వం

### ఎవరీ ప్రియా నాయర్..?



హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ కు తొలిసారి మహిళ నాయకత్వం వహించబోతున్నారు. ప్రస్తుతం కంపెనీ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రియా నాయర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి, మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన విషయం తెలిసిందే. ఈ నియామకం ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నది. ప్రస్తుతం సీఈఓగా ఉన్న రోహిత్ జావా వ్యక్తిగత కారణాల రీత్యా జులై 31తో తన బాధ్యతల నుంచి తప్పుకొంటున్నారు. ఆపై ప్రియా నాయర్ సంస్థను ముందుండి నడిపించనున్నారు. ఆమె ఈ పదవిలో ఐదేళ్ల పాటు కొనసాగుతారు. ఒక మహిళను ఎండీ, సీఈఓ పదవిలో నియమించడం హెచ్‌యూఎల్ చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంలో ప్రియా నాయర్ ఎవరన్న ఉత్సుకత మొదలైంది. ఇంతకీ ప్రియా నాయర్ ఎవరు..

ఎవరీ ప్రియా నాయర్..? మహారాష్ట్ర కొల్హాపూర్‌లో మలయాళీ కుటుంబంలో ప్రియా నాయర్ జన్మించారు. ఆమె చదువంతా ముంబైలోనే సాగింది. ముంబైలోని సిడెన్‌హామ్ కళాశాల నుండి అకౌంట్స్ అండ్ స్టాటిస్టిక్స్‌లో బీకామ్ పట్టా పొందారు. ఆ తర్వాత పూణెలోని సింబియోసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ నుంచి మార్కెటింగ్‌లో ఎంబీఏ పూర్తి చేశారు. తర్వాత హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ పూర్తి చేశారు. దాదాపు 30 ఏళ్లుగా హిందుస్థాన్ యూనిలీవర్‌కు ప్రియా నాయర్ సేవలందిస్తున్నారు. 1995లో హెచ్‌యూఎల్‌లో చేరారు. సేల్స్ అండ్ మార్కెటింగ్ విభాగాల్లో విధులు నిర్వహించారు. హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ వంటి విభాగాల్లో నాయకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఆమె సారథ్యంలో హోమ్‌కేర్ విభాగం 2014 –2020లో భారీ వృద్ధిని నమోదు చేసుకున్నది. సంస్థ కీలక ఉత్పత్తులైన డొవ్, రిన్, కంఫర్ట్ వంటి ఉత్పత్తులకు 1998లో బ్రాండ్ మేనేజర్‌గా నియమితులయ్యారు. లాండ్రీ బిజినెస్‌కు నాయకత్వం వహించారు. ఓరల్ కేర్, డియోడరెంట్స్, కస్టమర్ డెవలప్‌మెంట్ విభాగాలను కూడా నిర్వహించారు. 2020 నుంచి 2022 వరకు బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ విభాగానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. తర్వాత యూనిలీవర్‌లో బ్యూటీ, వెల్‌బీయింగ్ విభాగానికి గ్లోబల్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్‌గా, 2023 నుంచి ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## జులై 15న భారత్‌లో టెస్లా

# తొలి షోరూం ప్రారంభం..!




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. మరో నాలుగు రోజుల్లో అంటే జులై 15న టెస్లా భారత్‌లో తొలి షోరూంను అఫీషియల్‌గా లాంచ్ చేయనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ముంబై జియో వరల్డ్‌లో ఈ షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఇందు కోసం ఇప్పటికే టెస్లా సంస్థ వై మోడల్ కార్లను చైనాలోని షాంఘై నగరంలో గల తమ ఫ్యాక్టరీ నుంచి తీసుకొచ్చినట్లు సమాచారం. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢిల్లీలోనూ షో రూం ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని సదరు నివేదికలు వెల్లడించాయి. ఈ షోరూం కోసం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ అద్దెకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారని తెలిసింది. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసినట్లు సమాచారం. ఎలన్ మస్క్ సారథ్యంలోని టెస్లా భారత మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు ఎంతోకాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. భారత్ విధించే దిగుమతి సుంకాలు తమకు అడ్డంకిగా మారాయని టెస్లా గతంలోనే పేర్కొంది. అయితే, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవలే అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తో భేటీ అయ్యారు. ఆ భేటీలో వాణిజ్య అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా టెస్లా భారత్‌లో ప్రవేశానికి సంబంధించిన కీలక అంశాలను కూడా ఇరువురూ ప్రస్తావించినట్లు సమాచారం. మోదీ అమెరికా పర్యటన సమయంలోనే భారత్‌లో టెస్లా విస్తరణకు బీజం పడింది. ఆటోమొబైల్ రంగంలో కొత్త ఒరవడి సృష్టించిన టెస్లా కంపెనీ ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌కు ఈసారి భారత్‌ను ఎంచుకుంది. యూరప్, చైనాలో అమ్మకాలు పడిపోవడంతో ఇండియాలో సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో ఉంది ఎలాన్ మస్క్ సంస్థ. అందులో భాగంగానే ముంబైలో తమ తొలి షోరూంను ప్రారంభించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన వై మోడల్ కారు ధర పన్నులు, బీమా కలిపితే రూ. 48 లక్షల పైనే ఉండనుంది.

# ఐటీ షేర్లలో అమ్మకాలు

## సెన్సెక్స్ 690 పాయింట్లు డౌన్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ఓ వైపు టారిఫ్‌ల విషయంలో నెలకొన్న అనిశ్చితి... మరోవైపు ఐటీ షేర్లలో అమ్మకాలు సూచీలను కిందకి పడేశాయి. టీసీఎస్ క్యూ1 ఫలితాలు మెప్పించకపోవడంతో ఐటీ షేర్లు నేడు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఆటోమొబైల్ షేర్లూ సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో సెన్సెక్స్ ఓ దశలో 700 పాయిట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 25,200 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,820.76 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,190.28) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,442.25 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. 689.81 పాయింట్ల నష్టంతో 82,500.47 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 205.40 పాయింట్ల నష్టంతో 25,149.85 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.80గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్ (3.45%), మహీంద్రా అండ్ మహీంద్రా (2.75%), భారతీ ఎయిర్‌టెల్ (2.20%), టాటా మోటార్స్ (2%), టైటాన్ (1.73%) ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్ (4.61%), యాక్సిస్ బ్యాంక్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, ఎటర్నల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధర 68.78 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,3522.10 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కారణాలు ఇవే.. త్రైమాసిక ఫలితాల్లో అంచనాలను అందుకోవడంలో టీసీఎస్ విఫలమైంది. గతేడాదితో పోలిస్తే 6 శాతం వృద్ధితో రూ.12,760 కోట్ల లాభాన్ని నమోదు చేసినప్పటికీ.. స్థిర కరెన్సీ వద్ద 3 శాతం మేర క్షీణత నమోదైంది. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో క్లయింట్లు ఐటీపై ఖర్చు తగ్గిస్తుండడంతో బ్రోకరేజీ సంస్థలు కూడా ఈ ఏడాదికి ఐటీ కంపెనీల ఆదాయ అంచనాలు తగిస్తున్నాయి. దీంతో ప్రధాన ఐటీ కంపెనీల షేర్లు 1–3 శాతం కుంగగా.. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 2 శాతం మేర క్షీణించింది.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా కెనడాపై 35 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ప్రధాన వ్యాపార భాగస్వాములపై 15–20 శాతం టారిఫ్ విధిస్తానని సంకేతాలు ఇచ్చారు. దీంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. గ్లోబల్‌గా మదుపర్ల సెంటిమెంట్‌పై ప్రభావం పడింది.



## ఒక్క సెకన్‌లో నెట్‌ఫ్లిక్స్ డేటా మొత్తం డౌన్‌లోడ్..

### జపాన్‌లో 'బుల్లెట్' ఇంటర్నెట్..!

మెరుపు వేగంతో దూసుకెళ్లే బుల్లెట్ రైళ్లు, ఉత్తమ ఎయిర్‌పోర్టులు, భూకంపాలను తట్టుకునే భవంతులు.. ఇలా అధునాతన సదుపాయాల్లో ముందుండే జపాన్ ఇప్పుడు మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆ దేశ పరిశోధకులు అభివృద్ధి చేశారు. సెకనకు 1.02 పెటాబిట్స్ స్పీడ్‌తో పనిచేసే ఈ ఇంటర్నెట్‌తో.. కేవలం రెప్ప మూసి తెరిచేలోపే నెట్‌ఫ్లిక్స్ లైబ్రరీలో ఉన్న డేటా మొత్తాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చట..! అమెరికాలో ఉన్న సగటు ఇంటర్నెట్ కనెక్షన్ల కంటే ఇది 3.5 మిలియన్ రెట్ల వేగవంతమైన ఇంటర్నెట్ అని జపాన్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇక భారత్‌లోని సగటు ఇంటర్నెట్ స్పీడ్‌తో పోలిస్తే దీని బ్రౌజింగ్, డౌన్‌లోడింగ్ వేగం 16 మిలియన్ రెట్లు ఎక్కువని తెలిపింది. ఎన్ఐసీటీలోని ఫొటోనిక్ నెట్‌వర్క్ లాబోరేటరీ టీమ్, సుమితోమో ఎలక్ట్రిక్ అండ్ యూరోపియన్ పార్ట్‌నర్స్‌తో కలిసి జపాన్ ఈ ఇంటర్నెట్‌ను అభివృద్ధి చేసింది. వామ్మో.. నటి వాడేసిన బ్యాగు ధర అక్షరాలా రూ.85 కోట్లు ఈ ఇంటర్నెట్‌తో కేవలం ఒక్క సెకనులోనే ఇంగ్లీష్ వికీపిడియా మొత్తాన్ని 10వేల సార్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. సాధారణంగా ఈ వికీపిడియా స్టోరేజీ 100 జీబీ వరకు ఉంటుంది. ఇక, కొత్త ఇంటర్నెట్‌తో ఒక్క సెకనులోనే 8కే రిజల్యూషన్‌తో ఉన్న వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జపాన్ పరిశోధకులు చెబుతున్నారు. ప్రత్యేక ఫైబర్ ఆప్టిక్ కేబుల్ సాయంతో జపాన్ ఈ వేగవంతమైన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసింది. ఇందుకోసం పరిశోధకులు ట్రాన్స్‌మీటర్లు, రిసీవర్లు, 19 లూపింగ్ సర్క్యూట్లను వినియోగించారు. ఈ లూపింగ్ సర్క్యూట్ ఒక్కోటి 86.1 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ లూప్స్ నుంచి సిగ్నల్లు వెళ్లి డేటాను అందిస్తాయి. దీని సాయంతోనే సెకనుకు 1808 కిలోమీటర్ల దూరం వరకు డేటాను పంపించేందుకు వీలు లభిస్తుందని తెలిపింది. అయితే, ప్రస్తుతానికి ఈ ఇంటర్నెట్ గృహ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పించట్లేదు. కానీ, ప్రభుత్వాలు, డేటా సెంటర్ ఆపరేటర్లు, టెలికాం సంస్థలు దీన్ని వినియోగించుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారట. 6జీ నెట్‌వర్క్, తర్వాతితరం సముద్రగర్భ కేబుళ్లకు ఈ జపాన్ ఇంటర్నెట్ ఓ మోడల్‌గా నిలవనుంది.

# పర్యావరణ సంరక్షణ మనందరి బాధ్యత

- మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, జూలై 11(నినాదం):** పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పరిసరాలలో పచ్చదనం పెంచే దిశగా మనమంతా సంయుక్తంగా కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని మొక్కలు నాటి వాటినీ సంరక్షించాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ లో ఎత్తైన మొక్కలు నాటాలని, వాటికి తప్పనిసరిగా ట్రీ గార్డ్ వంటివి ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ వాటరింగ్ కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఐ.టీ.ఐ లో వాకర్స్ ఎక్కువగా ఉన్నారని, వీరి సౌకర్యార్థం లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ను కోరారు. 10 లక్షల నిధులు మంజూరు చేసి వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, సుల్తానాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, జిల్లా అటవీ అధికారి శివయ్య, ఆర్టీవో రంగారావు, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు...!

- పలు ఆలయాల్లో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కందుల.
- గోసాలకి ఆహారాన్ని ఏర్పాటు చేసిన రామగుండం నియోజకవర్గ బిజెపి ఇంచార్జి కందుల సంధ్యారాణి
- పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజేపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి



**గోదావరిఖని జులై 11 (నినాదం):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, హిందూ సనాతన ధర్మ విలువల ఆరాధకుడు శ్రీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు గౌతమీనగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఎన్టిపిసి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది... ఆలయ అర్చకులు మురళీధర్ శర్మ నేతృత్వంలో హనుమాన్ అభిషేకం, హోమం, మరియు ఆశీర్వచనాలతో ఘనంగా నిర్వహించారు. దేశ భద్రత, హిందూ ధర్మ పరిరక్షణ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ సేవల్ని కొనియాడుతూ ఆయనకు దీర్ఘాయుష్మ, ఆయురారోగ్యాలు కలగాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని ఈ సందర్భంగా ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ కర్రే సంజీవ రెడ్డి హాజరై, బండి సంజయ్ సేవా కార్యక్రమాలను గుర్తుచేసి వారి నాయకత్వం దేశానికి, రాష్ట్రానికి మరింత వెలుగు తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గోశాలలో ఉన్న ఆవులకు ప్రత్యేక ఆహారాన్ని ఏర్పాటు చేశారు.. గోమాత పూజ నిర్వహించి పశు సంరక్షణకు భారతీయ జనతా పార్టీ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది అన్నారు... ప్రజా సంక్షేమం, పశుసంరక్షణ, ధర్మ పరిరక్షణ కార్యక్రమాలు బండి సంజయ్ గారి నాయకత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉరగొండ అపర్ణ బిజెపి సీనియర్ నాయకులు తోట కుమారస్వామి, సిలువేరు అంజి, ఈదునూరి చిరంజీవి, అయోధ్య తిరుపతి, ఆంకరి భరత్, దండు సాయి పవన్, జక్కన బాలు, సిలారపు కళ్యాణ్, బూడిద హర్ష, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**నినాదం కాగజ్ నగర్:** నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం ఎన్జీవోస్ కాలనీ గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ శ్రద్ధ శు క్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్దిదారుల ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణ దశలను రికార్డులలో నమోదు చేయాలని, తదనగుణంగా సంబంధిత లబ్దిదారులకు బిల్లులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునే విధంగా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు

# ఘనంగా కొండూరి రవీందర్ రావు జన్మదిన వేడుకలు

**మంథని జూలై 11 (నినాదం న్యూస్):** కెడిసిసి బ్యాంక్ మంథని బ్రాంచ్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ ఉదయశ్రీ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సహకార బ్యాంక్, సహకార సంఘాల్లో కొండూరు రవీందర్ రావు అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని మేనేజర్ ఉదయశ్రీ అన్నారు. అంతేకాకుండా



సహకార బ్యాంక్ ను అన్ని విధాల అభివృద్ధి పరిచి జిల్లా, రాష్ట్రంలో, జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావడంతో పాటు అనేక అవార్డులను సాధించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డిఈ సందేబోయిన శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ పోతరాజు సతీష్ కుమార్, సిబ్బంది మహేందర్, సాయి, ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్, జూలై 11(నినాదం న్యూస్):** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వే డుకలు ఘనంగా నిర్వహించామని బిజెపి రాష్ట్ర యువ నాయకుడు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలో బిజెపి రాష్ట్ర యువ నాయకుడు డాక్టర్ ఏగోవులపు సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేంద్రమం త్రి 54 జన్మదిన వేడుకలు మున్సిపల్ కార్మి కుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులతో కలిసిభోజనం చేసి, శాని టేషన్, మాస్కులు సబ్బులు అందజేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ, కార్పొరేటర్ నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ అంచెలంచలుగా ఎదిగారని, ఆయన రాణించిన విధానం ప్రతిఒక్కరికి మార్గ నిర్దేశనంలాంటిదన్నా రు. క్రమశిక్షణ, పట్టుదల



తో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి శ్రేణులు కొమ్ము తిరుపతి యాద వ్, కామణి రాజేంద్రప్రసాద్, గుడ్ల నరేష్, బుర్ర సతీ ష్ గౌడ్, చిట్టవేన సదయ్య, గజబింకర్ పవన్, గుడ్ల వెంకటేష్, ఇల్లందున అంజి, కందునూరి



కుమార్, వీరగొని కిరణ్ గౌడ్, శేఖర్ మాస్టర్, ఎలగందుల స తీష్, శ్రీగిరి సుధాకర్, పొన్నాల రవి, ఈశ్వర్, శ్రీని వాస చారి తదితరు పాల్గొన్నారు.

## భారత సేవా రత్న అవార్డుకు తూర్పాటి తిరుపతి ఎంపిక



**మంథని జూలై 11( నినాదం):** భారత సేవా రత్న అవార్డుకు తూర్పాటి తిరుపతి (నాని) ఎంపికైనట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 28న ముంబైలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ చేతుల మీదుగా అవార్డు అందుకొనున్నారు. మంథని పట్టణానికి చెందిన నృత్య కళాకారులు తూర్పాటి తిరుపతి అవార్డుకు ఎన్నిక కావడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో గోరింటాకు సంబరాలు



**మంథని టౌన్ జూలై 11 ( నినాదం):** మంథని పట్టణంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శుక్రవారం ఆషాడ మాసంలో భాగమైన గోరింటాకు సంబరాలు అంబరాన్ని అంటాయి. టీచర్లు, విద్యార్థినీలు అందరూ గోరింటాకు పెట్టుకుని ఎంతో ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. సాంప్రదాయాన్ని పాటిస్తూ గోరింటాకు చెట్ల నుండి ఆకులు తీసుకొచ్చి రోటిలో రుబ్బుకుని చేతులకు ,కాళ్లకుపెట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితుగా వచ్చే ఆషాడమాసంలో గోరింటాకు పెట్టుకోవడం అది ఒక శాస్త్ర రీత్యఔషధంగాపనిచేస్తుందని అంటువ్యాధులు ప్రబల కుండా కాళ్లు చేతులకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల రక్షణ కలుగుతుందని అన్నారు. శరీరంలోని వేడి పోవాలంటే గోరింటాకు ఆషాడమాసంలో పెట్టుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతుందని అందుకే మహిళలు, బాలికలు గోరింటాకు పెట్టుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల ఇండస్ట్రియల్ టూర్



**మంథని జూలై 11 (నినాదం):** మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులను పాఠశాల యాజమాన్యం శుక్రవారం ఇండస్ట్రియల్ టూర్ కు తీసుకువెళ్లారు. ఇండస్ట్రియల్ టూర్ లో భాగంగా మంచిర్యాల జిల్లా జైపూర్ పవర్ ప్లాంట్ సందర్శించారు. పవర్ జనరేషన్, వాటర్ స్టీమింగ్, బొగ్గు ఏ విధంగా వాటర్ వేడి చేస్తుంది, వేడి అయినటువంటి వాటర్ నుండి వచ్చేటువంటి స్టీమ్ ద్వారా ఆ మిషన్ రన్ అయినప్పుడు పవర్ ఏ విధంగా జనరేట్ అవుతుంది అనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతి, ఉపాధ్యాయుని సంతోష్, డాక్టర్ దొమ్మటి రవి, మంథని రాజశేఖర్, ములకల రాజశేఖర్, మంజుల, అనిత, ధనంజయ్ లు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

### -టిజిఎన్పిడిసిఎల్ డైరెక్టర్ మధుసూదన్

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 11(నినాదం):** జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని టిజిఎన్పిడిసిఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) మధుసూదన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్- 1 అశోక్ తో కలిసి విద్యుత్ శాఖ డిఈఈలు, ఎడిఈలు, ఎఈలు, సబ్ ఇంజనీర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిజిఎన్పిడిసిఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) మాట్లాడుతూ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, అందుకు అవసరమైన అన్ని రకాల పరికరాలు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని సబ్ స్టేషన్ లకు ప్రత్యామ్నాయ లైన్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, అన్ని లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు పరీక్షించి ప్రమాదకర లొకేషనులను గుర్తించి సరి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# పూదరిని అరెస్టు చేయడం అప్రజాస్వామికం

- న్యాయబద్ధంగా లేవని కోర్టు తిరస్కరించినా మార్పు వస్తలేదు
- సమాజాన్ని మోసం చేసిన మంథని ఎమ్మెల్యేపై కేసు పెట్టండి
- పోలీసులపై మాజీ ఎమ్మెల్యే పుట్ట ఫైర్



**మంథని జూలై 11( నినాదం)** రామగిరి మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూదరి సత్యనారాయణగౌడ్‌ను అరెస్టు చేయడ%శీ% అప్రజాస్వామికమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. గురువారం రాత్రి అరెస్ట్ చేసి శు క్రవారం మంథని కోర్టులో హాజరుపర్చారు. కోర్టు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చిన పూదరితో కలిసి ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న తమపై అణిచివేయాలనే ఆలోచనతో మంథని ఎమ్మెల్యే చాలా తెలివిగా ఇక్కడ బీసీ, ఎస్సీ అధికారులను పెట్టించి తమపై అక్రమ కేసులు బనాయించాలని చూస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఇక్కడి పరిస్థితులపై పోలీసులకు వివరించడం జరిగిందని, పరిస్థితులను అర్థం చేసుకోవాలని చెప్పినా పోలీసుల్లో మార్పు రావడం లేదన్నారు. మంథని సీఐ, రామగిరి ఎస్ఐతో పాటు పెద్దపల్లి ఎస్ఐ అత్యుత్సాహం ప్రదర్శించారని ఆయన మండిపడ్డారు. ఓ ప్రేమ వ్యవహారంలో పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయిని పెద్దపల్లిలో తల్లిదండ్రులకు అప్పగించారని, అయితే తాళిబొట్టు తీసేసి ఇబ్బందిపెడితే మళ్లీ రామగిరికి వచ్చిందన్నారు. ఈ క్రమంలో గ్రామ పెద్దలుగా అక్కడకు వెళ్లిన పూదరిపై కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఓ వైపు ప్రభుత్వాలు కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని పదేపదే చెప్తుంటే ఇక్కడ మాత్రం పోలీసులు కులాంతర వివాహాలను అడ్డుకుని కులాలను మాత్రమే ప్రోత్సహిస్తున్నారనీ, అలాంటి పెద్దపల్లి, రామగిరి ఎస్ఐలపై చర్యలు తీసుకుని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో పెద్దపల్లి ఎస్ఐని మఫ్టిలో రామగిరికి ఎలా పంపించారో ఏసీపీ సమాధానం చెప్పాలన్నారు. ఒక్క రామగుండం కమీషనర్ తప్ప మిగతా పోలీసులంతా మెజిస్ట్రేట్‌ను ఒప్పించే ప్రయత్నాలు చేశారని, కానీ పూదరిపై కేసు న్యాయబద్ధంగా లేదంటూ తిరస్కరించారని అన్నారు. నియోజకవర్గంలో అక్రమ కేసులు పెట్టిన జక్కు శ్రావన్, జువ్వాజి తిరుపతి, నేడు పూదరి సత్యనారాయగౌడ్‌ల విషయంలో కోర్టు తీర్పును చూసి పోలీసులు అవమానపడాలన్నారు. సమాజంలో న్యాయ వ్యవస్థల ద్వారా ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది.

## ఘనంగా గాయత్రి విద్యానికేతన్‌లో పేపర్ బ్యాగ్ డే

**పెద్దపల్లి, జులై11 (నినాదం)** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతనీ గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ లో పర్యావరణ పరిరక్షణకు మన బాధ్యతను గుర్తు చేస్తూ నేడు నిర్వహించే ప్రపంచ పేపర్ బ్యాగ్ డే ను పురస్కరించుకొని పేపర్ బ్యాగ్ డే ను ఘనంగా నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన పెంపొందించి, పర్యావరణ హితమైన కాగితపు సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తమ సృజనాత్మకతను చూపిస్తూ స్వయంగా కాగితపు సంచులు తయారుచేయడమే కాకుండా, పోస్టర్ ప్రదర్శనలు, నినాదాలు, నాటక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా పర్యావరణంపై వారి ఆలోచనను స్పష్టంగా వ్యక్తీకరించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడటం మన అందరి బాధ్యతనీ, ప్లాస్టిక్‌కు బదులుగా పేపర్ బ్యాగ్‌లను వినియోగించడం మొదటి అడుగు అన్నారు. పర్యావరణ హితమైన పేపర్ బ్యాగుల తయారీలో విద్యార్థులు చూపిన సృజనాత్మకతను అభినందించారు. ప్లాస్టిక్ వాడకం మానేయండి భూమిని పరిరక్షించండి అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ టూర్ ప్యాకేజీకి

## సూపర్ లగ్జరీ బస్సు

### -డిపో మేనేజర్ వి.శ్రావణ్ కుమార్



**మంథని టౌన్ జూలై 11 (నినాదం):** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టి జి ఎస్ ఆర్ టి సి) ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సేవలుఅందించేందుకు నిత్యం వినూత్న ప్రయ త్నాలు చేస్తుంది. ఈ క్రమంలో భాగంగా మంథని ఆర్టీసీ డిపో నుండి దైవ దర్శనాలకు, విహారయాత్రాలకు టూర్ ప్యాకేజీ కింద సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

1) మేడారం సమ్మక్క సారక్క టెంపుల్
2) మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్
3) లక్నవరం
4) రామప్ప

దర్శనానికి సూపర్ లగ్జరీ బస్సు సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ బస్సు ఈనెల 14 న ఉదయం 5 గంటలకు మంథని నుండి బయలుదేరి మేడారం దర్శనం చేరుకొని అక్కడ దర్శనానంతరం మల్లూరు లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని అక్కడ నుండి నేరుగా లక్నవరం, రామప్ప టెంపుల్ దర్శించుకుని అదే రోజు రాత్రి 8 గంటలకు మంథని కి చేరుకుంటుందని మేనేజర్ తెలిపారు. ఇట్టి ప్రయాణానికి గాను బస్ చార్జీలు పెద్దలకు రూ.800, పిల్లలకు రూ. 500 గా నిర్ణయించినట్లు డిపో మేనేజర్ పేర్కొన్నారు. కావున ప్రయాణికులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. బస్సు బుకింగ్ వివరాల కొరకు 9959225923, 9948671514 నెంబర్ ఫోన్ చేసి సంప్రదించ గలతున్నారు.

## పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు



**మంచిర్యాల ప్రతినిధి, జులై 11(నినాదం):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతిబింబం బోనాల పండుగ అని సృష్టి పాఠశాల కరస్పాండెంట్ అంబాల రాజ్ కుమార్ పేర్కొన్నారు. నస్పూర్ లోని సృష్టి పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకున్నాయి. డప్పు చప్పుళ్ళు, నాట్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రజిత, రమ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ జన్మదినం సందర్భంగా రక్తదానం

**గోదావరిఖని జూలై 11 (నినాదం)** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ జన్మదినం సందర్భంగా రామగుండం బిజెపి నాయకులు కోమల్ల మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రమేష్ నగర్ చౌరస్తాలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో కమలం పార్టీ నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. 41వ (32వ) డివిజన్ బిజెపి అధ్యక్షులు తిలక్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రంజిత్ కుమార్ తాను రక్తదానం చేయడమే కాకుండా తన అభిమానులతో సైతం రక్తదానం చేయించారు ఈ



కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి గారు నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి తిలక్ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి సిద్ధం కావాలే

**మంథని జూలై 11 (నినాదం):** గత ఏప్రిల్ మాసంలో వరంగల్ జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సక్సెస్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ కార్యకర్త స్థానిక సమరానికి సిద్ధం కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహలో మంథని మున్సిపల్ ముఖ్య కార్యకర్తలు, నాయకు లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభను ఏ విధంగా సక్సెస్ చేశామో అదే రీతిలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలని అన్నారు. సభను సక్సెస్ చేయడంలో కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకుడికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, ఈ క్రమంలో మంథని పట్టణం లోని నాయకు లు సంసిద్ధం కావాలన్నారు. ముఖ్యంగా గత 18నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందనే విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలన్నారు.

## రోడ్లపై పశువులు స్వైరవిహారం.. వాహనదారుల తిప్పలు

### -పోలీసులు హెచ్చరించిన పట్టించుకోని యజమానులు



**నస్పూర్, జులై 11(నినాదం):** నస్పూర్ పట్టణంలో జాతీయ రహదారి, వీధుల్లో పశువులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. పగులు, రాత్రి తేడా లేకుండా పట్టణ వాసులకు ప్రతి రోజు ఓ సమస్యగా వేదిస్తోంది. పట్టణంలో ఏ రోడ్డులో వెళ్ళినా వాహనదారులకు పశువులు దర్శనమిస్తున్నాయి. సరిగ్గా రోడ్డు మధ్యలో పశువులు తిష్టవేసి వచ్చి పోయే వాహనాలకు స్పీడు బ్రేకర్లుగా తయారవుతున్నాయి. వీటిని తప్పించుకుపోవాలంటే ప్రజలకు గగనమవుతుంది. రోడ్ల మధ్యలో గంటల తరబడి నిలబడడం, పడుకోవడంతో వాహనదారులకు అడ్డు రావడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పశు వులతో వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. చిరువ్యాపారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. రోడ్లపై పశువుల సంచారాన్ని సంబంధిత అధికారులు దృష్టి పెట్టకపోవడంతో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి మీ రోడ్లపై తిరుగుతున్న పశువులను యజమానులు తీసుకెళ్లాలని ఇటీవల నస్పూర్ పోలీసులు ప్రకటన చేసిన ఏ ఒక్క పశువును సైతం రోడ్డుపై నుంచి తరలించలేకపోయారు. పోలీసులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పశువులు రోడ్లపై రాకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ అంటేనే ఇండ్లు... ఇండ్లంటే కాంగ్రెస్

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి సంపక్తి భోజనం...
- రైతులను మోసం చేస్తే సహించేది లేదు
- గర్రెపల్లి నుండి పెగడపల్లి వరకు త్వరలో డబుల్ రోడ్డు...



**సుల్తానాబాద్, జూలై 11(నినాదం):** కాంగ్రెస్ అంటేనే ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించ డమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంటవిజయ రమణారావుహామీ ఇచ్చారు. శు క్రవారం సుల్తానాబాద్ మండలం కదంబాపూర్, తొగరాయి గ్రామాలలో పలు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ గృహాలకు భూమిపూజ కదంబపూర్ లో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏ డాదిన్నర లో దశలవారీగా 10 సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి ఇచ్చిన హామీలను అ మలు చేస్తున్నామన్నారు. ఇన్ని సంక్షేమ పథకాల ను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రై నేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుం దన్నారు. గత ప్రభుత్వం గ్రామాలలో మానేరు పరివాగ ప్రాంతం నుండి ఇ సుక, మట్టిని అమ్ముకున్నారని పేర్కొన్నారు. ప్రస్తు తం మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుకను లారీల ద్వారా విక్రయించకుండా కేవలం గ్రామాల లో ట్రాక్టర్ ద్వారా నియోజకవర్గంలో ఉదయం 6 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు సర ఫరా చేసే విధంగా సౌకర్యాన్ని కల్పించామని ప్రజ లకు విడతల వారీగా ఇచ్చిన హామీలన్నీ అమలు పరుస్తామని ఎంతమంది ఇందిరమ్మ గృహాలు ని ర్మించు కుంటే అంతమందికి అందించేందుకు కృషి చేస్తామని రైతులకు ఎలాంటి కటింగ్ లేకుండా వ డ్లు కొనుగోలు చేస్తున్నామని రైతు బీమా రైతు భ రోసాను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు తా ను తమ నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఏ సమయం లోనైనా ప్రజల కోసమే సే వ చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గర్రెప ల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని, రాబోవు రోజులో ప్రతి మహిళకు సంవత్సరానికి రెండు చీరలు అందించేందుకు కృషి చేస్తున్నామ ని గతంలో మహిళ గ్రూపులకు కొనసాగించిన పా వలా వడ్డీ రుణాలు గ్రూపు సభ్యులలో మరణించి న వారికి బీమా సౌకర్యాలను తిరిగి కల్పిస్తున్నా మని ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరమునర కాలం లోనే అనేక సంక్షేమ కార్యక్రమా లను కాంగ్రెస్ ప్రవేశపెట్టిందన్నారు.

# పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే సర్కార్ లక్ష్యం

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

### రాష్ట్ర మంత్రి సీతక్క





**ములుగు ప్రతినిధి, (నినాదం):** పేదోడి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, వారి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణం పనులకు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎంపిడిఓ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

**అడ్డాకుల ప్లేట్ తయారీ యూనిట్ ప్రారంభం...**

గోవిందరావు పేట మండలం మొట్లగూడెంలో రాండ్స్టాడ్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్, సయోధ్య హోమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ వారి సహకారంతో సమ్మక్క సారలమ్మ అడవి ఆదివాసి సహకార సమాఖ్య అడ్డాకుల ప్లేట్ తయారీ యూనిట్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. ప్లేట్ల తయారీలో ఆర్థికాభివృద్ధి సాధించుకోవాలని మంత్రి కోరారు. అంతకుముందు వన మహోత్సవంలో భాగంగా మంత్రి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డి ఓ రమేష్, ఎఫ్ ఆర్ ఓ అబ్దుల్ రహమాన్, రాండ్స్టాడ్ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు అక్యూల్, స్వాప్న విట్టల్, సంయుక్త మిక్కిలినేని, షైల్ దాసికా, సి ఎస్ ఆర్ టిమ్ ప్రణథి పూర్ణ, సైలాజా, వంశీ కృష్ణ, వినయ్ వంగళ, స్మిత కదారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా డబుల్ బెడ్ రూం

# ఇండ్లు కేటాయింపు

### యాతాలకుంట, రేజర్ల, పినపాకలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, జూలై11(నినాదం):** పారదర్శకంగా లబ్దిదారులకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ పద్ధతిలో డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయింపు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం యాతాలకుంట, రేజర్ల, పినపాక లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రి ఆదేశాల ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు అలాట్ మెంట్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని అన్నారు. పైరవీలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు జరిగిందని అన్నారు. 67 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కంప్యూటర్ ర్యాండమైజేషన్ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించామని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పట్టాలను త్వరలో సత్తుపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో, మంత్రి చేతుల మీదుగా అందిస్తామని అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గంలోని యాతాలకుంటలో 40, రేజర్లలో 20, పినపాకలో 7 మొత్తం 67 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గ్రామసభ ద్వారా ఎంపిక చేసిన లబ్దిదారులకు కంప్యూటర్ ర్యాండమైజేషన్ పద్ధతి ద్వారా ఇండ్లను కేటాయించామని అన్నారు. కంప్యూటర్ ర్యాండమైజేషన్ జాబితా గ్రామంలో ప్రదర్శిస్తామని, జిల్లా వెబ్ సైట్ లో కూడా పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా యాతలకుంట లబ్దిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కలగా ఉన్న సొంత ఇంటిని జిల్లా కలెక్టర్ వచ్చిన నెల రోజులలోనే సాకారం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేందర్ గౌడ్, మూడు గ్రామాల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

**అల్వాల్, జూలై 11 (నినాదం):** నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అల్వాల్ సిఐ ప్రశాంత్ ను 133 డివిజన్ 134 డివిజన్ బిఆర్ఎస్ నాయకులుఅల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ,సీనియర్ నాయకులు డోలి రమేష్ ఆధ్వర్యంలో సిఐ ప్రశాంత్ ను కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్, పవన్ కుమార్, శోభన్ బాబు, లిం గారెడ్డి , అరుణ్ ,ప్రశాంత్ సాజిద్, రహమత్ ఖాన్, ఆరిఫ్,అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### అందరూ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

### గర్భిణీ, బాలింతలు అంగన్వాడీ సేవలు వినియోగించుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జులై 11(నినాదం):** మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆకుకూరలు, కూరగాయలు తృణధాన్యాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కోతిరాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అన్నారు. సుమారు 50 వేల ఖరీదు చేసే ఆరోగ్య మహిళ" ఉచిత వైద్య పరీక్షలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలలకు ఒకసారి చేయించుకోవాలని సూచించారు. దీనివల్ల అనేక వ్యాధులను ముందస్తుగా గుర్తించి ప్రాణాపాయం నుండి తప్పించవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్షల ద్వారా ఏడాది కాలంలో 13 మంది మహిళలకు క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా మహిళా గ్రూపు సభ్యులు తప్పనిసరిగా ఈ సేవలు వినియోగించుకొని ఇతర మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు, పిల్లలకు అనేక సేవలు అందుతున్నాయని, ఆహారంతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారని, ఈ సేవలు వినియోగించు కోవాలని సూచించారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తాయని, ఖర్చు పెట్టి బయట కొనవద్దని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను సంప్రదించినా ఈ మాత్రలను ఉచితంగా అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు నాలుగు ఉచిత వైద్య పరీక్షలతో పాటు టీఫా స్కానింగ్ చేయిస్తున్నామని తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరి పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేయాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ జిల్లాలో ఏడాదికాలంగా నిర్వహిస్తున్న శుక్రవారం సభ ద్వారా అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుతున్నామని తెలిపారు. మహిళల కుటుంబ, ఆరోగ్య తదితర సమస్యలు ఏమున్నా శుక్రవారం సభలో వెల్లడించవచ్చని అన్నారు. ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య పరీక్షలు, ఆహార నియమాలు, పిల్లలు ఆరోగ్యం పై శుక్రవారం సభలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ వేణుమాధవ్ , సిడిపిఓ సబిత పాల్గొన్నారు.

## ఓల్డ్ మల్కాజ్‌గిరి, సర్దార్ పటేల్ నగర్‌లలో

# సీసీ రోడ్డు ప్యాచ్ పనులు



**మల్కాజ్‌గిరి, జూలై 11 (నినాదం):** మల్కాజ్‌గిరి సమగ్ర అభివృద్ధి ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఓల్డ్ మల్కాజ్‌గిరి, సర్దార్ పటేల్ నగర్ లలో సీసీ రోడ్ల ప్యాచ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో సీసీ రోడ్లు, నాలా (డ్రైనేజీ) పనులు, అలాగే పెద్ద ఎత్తున ప్యాచ్ వర్క్‌లు చేపడుతున్నామని తెలిపారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా ఈ పనులు అత్యంత ప్రాధాన్యతతో జరుగుతున్నాయని ఆయన అన్నారు. నాణ్యతతో కూడిన పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, వాటర్స్ వర్క్స్ ఏఈ తేజస్విని, రమేష్, మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ, రవి, సునీల్ యాదవ్, జైకృష్ణ, ధర్మతేజ,బాబు రావు, శంకర్, సాయి,శివ, మహేందర్, శ్రీకాంత్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## సర్దార్ 2 25న విడుదల



2012లో ప్రేక్షకుల ముందుకు వచ్చి నవ్వులు పంచిన సినిమా 'సన్ ఆఫ్ సర్దార్'కి కొనసాగింపుగా తెరకెక్కిన చిత్రం 'సన్ ఆఫ్ సర్దార్ 2'. అజయ్ దేవగన్, మృణాల్ ఠాకూర్ ప్రధానపాత్రల్లో నటించిన ఈ సీక్వెల్ జులై 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా టీమ్ దీని ట్రైలర్‌ను విడుదల చేసింది. పంజాబీ అమ్మాయిగా సర్దార్‌తో కలిసి నవ్వులు పంచుతోంది మృణాల్. విజయ్ కుమార్ అరోరా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

# 18నుంచి అమెజాన్ ప్రైమ్‌లోకి కుబేర



శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా జులై 18 నుంచి స్ట్రీమింగ్ కానుంది. గత కొన్ని రోజులుగా దీని ఓటీటీ- విడుదలపై ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ.. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ అమెజాన్ ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశంలోనే అత్యంత సంపన్నుడైన గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ సీఈవో నీరజ్ మిత్ర (జిమ్ సర్భ్) ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా నిలవాలని కలలు కంటుంటాడు. ఆ కల కోసం ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సాగర్ ప్రాజెక్ట్‌ను వినియోగించుకోవాలనుకుంటాడు. రూ.లక్ష కోట్ల డీల్ కుదుర్చుకుంటాడు. ఆ మొత్తం డబ్బులో రూ.50 వేల కోట్లు బ్లాక్‌లో.. మిగిలిన డబ్బు వైట్‌లో ఇవ్వాలని నీరజ్‌కు సిద్ధప్ప షరతు విధిస్తాడు. ఈ పనిని సమర్థంగా చేయడం కోసం జైల్లో ఉన్న మాజీ సీబీఐ అధికారి దీపక్ తేజ్ (నాగార్జు)ను బయటకు తీసుకొస్తాడు. ఈ పని కోసం దీపక్ బిచ్చగాళ్లను ఎంచుకుంటాడు. ఈ పని పూర్తి కాగానే ఆ నలుగురు బిచ్చగాళ్లను చంపేయాలని నీరజ్ ప్లాన్ చేయగా.. వారిలో ఒకడైన దేవా (ధనుష్) తప్పించుకుంటాడు. మరి వీళ్ల చేతికి దేవా దొరికాడా? తన ఖాతాలో ఉన్న వేల కోట్ల డబ్బును దేవా ఏం చేశాడన్నది మిగిలిన కథ. శేఖర్ కమ్ముల మూవీ కావడంతో ఆసక్తి పెరిగింది. అయితేఅనుకున్నంతగా ఇది సక్సెస్ సాధించలేదన్నది వేరు విషయం.

# పెళ్లంటే జీవితకాలపు బాధ్యత

### నటి శృతిహాసన్ ఆసక్తికర విషయాలు వెల్లడి



తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకునే నటి శ్రుతి హాసన్ పెళ్లి విషయంలోనూ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యతని అన్నారు. మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలే నన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్‌ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది.మా నాన్న, రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీకి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. 'కూలీ' సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి. అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్, రజనీకాంత్.. వీరందరినీ ఒకరితో ఒకరిని పోల్చలేం అని శ్రుతి వివరించారు.

## తమన్ స్టూడియోలో ప్రభాస్ సందడి

### రాజాసాబ్ సాంగ్స్ కంపోజింగ్‌పై ఆసక్తి




రెబల్ స్టార్ ప్రభాస్, మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ తమన్ మ్యూజిక్ సిట్టింగ్స్ లో దిగిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే తమన్ అందించిన సాంగ్స్ ప్రభాస్ కు నచ్చలేదని అందుకే స్వయంగా డార్లింగ్ దిగాడని కెమెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్. వాస్తవానికి రాజాసాబ్ సినిమాకు తమన్ ఎప్పుడో సాంగ్స్ కంపోజ్ చేసి ఇచ్చేసాడు. అందులో కొన్ని సాంగ్స్ ను షూట్ కూడా చేసారు. ఆ తర్వాత స్క్రిప్ట్ లో వచ్చిన కొన్ని మార్పుల కారణంగా ముందు కంపోజ్ చేసిన సాంగ్స్ అన్నిటిని పక్కన పెట్టేసారు. ఇప్పుడు మరలా తమన్ తో సాంగ్స్ ను కంపోజ్ చేపిస్తున్నారు. తమన్ అందుకోసం వర్క్ స్టార్ట్ చేసాడు. ఈ నేపథ్యంలోనే తమన్ స్టూడియోకు ప్రభాస్ వెళ్లి సరదాగా కాసేపు ఉండి వచ్చాడు. అంతే తప్ప వర్క్ నచ్చక కాదు. తమన్ సాంగ్స్ ఫినిష్ చేసాక సాంగ్స్ షూట్ చేసేందుకు షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. తమన్ వర్క్ పట్ల మారుతీ చాలా అండ్ టీ-మ్ హ్యాపీ గా ఉన్నారు. జెట్ స్పీడ్ లో జరుగుతున్న రాజాసాబ్ ఈ ఏడాది డిసెంబర్ 5న థియేటర్స్ లో అడుగుపెట్టనున్నాడు.

## రామాయణంలో హనుమంతుడిగా సన్నీడియోల్

### తొలిభాగంలో కేవలం 15 నిమిషాలు మాత్రమే

బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారి రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. ఇటీవల ఇందులోని పాత్రలను పరిచయం చేస్తూ వీడియోను విడుదల చేయగా దానికి మంచి ఆదరణ లభించింది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో హనుమంతుడి పాత్రలో బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ కనిపించనున్నట్లు- టీమ్ అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రెండు పార్టులుగా రానున్న ఈ సినిమా మొదటిభాగంలో ఆయన పాత్ర నిడివి చాలా తక్కువగా ఉండనున్నట్లు- సమాచారం. 15 నిమిషాలు మాత్రమే కనిపిస్తారట. రెండో భాగంలో ఆయన పాత్రే కీలకం కానున్నట్లు తెలుస్తోంది. పార్ట్ 2లో ఎక్కువసేపు కనిపించనున్నారట. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ ఈ వార్త మాత్రం సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. జటాయువు పాత్రకు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్ వాయిస్ ఓవర్ ఇవ్వనున్నట్లు- సమాచారం. శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమా మొదటిభాగం వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకురానుంది. రెండో భాగం 2027లో విడుదల కానుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741